శ్రీ మునిమాణిక్యం నరసింహారావుగారి రచనలు

1.	కాంతం కైఫీయతు	1	0	0
2.	కాంతం కాపురం	1	0	0
3.	కాంతం	1	0	0
4.	నేను మా కాంతం	1	0	0
5.	మునిమాణిక్యం నాటికలు	1	0	0
6.	మునిమాణిక్యం కథలు	1	0	0
7.	హాహా హృదయము	1	0	0
8.	[illegible]	1	0	0
9.	[illegible]	1	0	0
10.	[illegible]	1	0	0
11.	[illegible] నాటికలు	1	0	0
12.	[illegible]	1	0	0
13.	[illegible]	1	0	0
14.	[illegible]	1	0	0
15.	[illegible] వ్యాసాలు	1	0	0
16.	హాస్యకథలు	1	0	0
17.	తల్లిప్రేమ	1	0	0
18.	కథావీరులు	1	0	0
19.	దీక్షితులు	1	0	0
20.	[illegible] శ్రీ	1	0	0
21.	వినోద వ్యాసములు	1	0	0
22.	నా స్నేహితులు	1	0	0

కావలయువారు:—

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి

జాతీయ నాయకులు

(ప్రథమ భాగము)

కీ. శే. కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు

అదృష్టవంతుడు

డాక్టర్. పట్టాభి

మేధావి

సెట్రమిల్లి జగన్నశాస్త్రి

విప్లవనాయకుడు

అయ్యదేవర కాళేశ్వరరావు


సంస్కర్త.

రచయిత :

కోటమర్తి చినరఘుపతి

(ప్రతాపసింహ, [illegible], చిత్తోడపతనము, [illegible]

[illegible], కోటమర్తి [illegible])



ప్రకాశకులు:

పసుపులేటి బాపిరాజు,

శ్రీ సత్యనారాయణ పబ్లిషింగ్ హౌస్,

రాజమండ్రి.

1946

రెండవ ముద్రణ

1000 ప్రతులు

మూల్యము :: [illegible]లు.

ముద్రాపకులు:
శ్రీరామ ప్రెస్,
రాజమండ్రి.

Q H. E. G. 34 K. O. 6—6—46.

కృతిసమర్పణము



గుణశీలుడై

దేశభక్తుడై

త్యాగశీలుడై

మహనీయుడైన

శ్రీ సాంబమూర్తికి

హృదయపూర్వకముగ

నొసంగబడినది.


ఉపోద్ఘాతము



శతాబ్దముల వెనుకబడియున్న ఆంధ్రరాష్ట్రమును క్షేమమార్గముల నభివృద్ధిలోనికి దెచ్చుటకై యత్నించుచు పని చేసిన ఆంధ్రజాతీయనాయకుల జీవితచరిత్రములు వ్రాసి తన్మూలమున గ్రంథములసేవ చేయుటే నాముఖ్యోద్దేశము. ఈగ్రంథమాలయందు, రాష్ట్రములోను దేశములోను ప్రబలిన పలు సంస్థల చరిత్రములు, ఆ మహాసంస్థలకు సంబంధించిన నేతల గూర్చిన ప్రశంసలు, వివిధసంస్థల విజృంభణాదికములు, తత్పర్యవసానములు తెలియజేయుట యందలి ముఖ్యోద్దేశములు. ఈనా గ్రంథరచనమునకు పెక్కండ్రు మిత్రు లనేకవిధముల సాయమొసగ్గిన 1. నిడదవోలు వేంకటరావు, 2. గుమ్మిడిదల సుబ్బారావు, 3. అయ్యదేవర కాళేశ్వరరావు, 4. మల్లిపూడి పళ్ళంరాజు, 5. శంభుప్రసాద్, 6. మల్లాది లక్ష్మీనరసింహశాస్త్రిగార్లకు నాప్రత్యేకనమస్కారములు.

ఇట్లు,

కోటమర్తి చినరఘుపతి.



రచయిత:

కోటమర్తి చినరఘుపతి

శ్రీరామ!

జాతీయనాయకులు

తొలిపలుకు

హిందూదేశమునందలి వివిధరాష్ట్రములలో నాంధ్రరాష్ట్ర మొకటి. ఈరాష్ట్రము ప్రత్యేకప్రభుత్వపరిపాలనా విధానము లేక అరవ మళయాళ కన్నడరాష్ట్రములతో భాగస్వామియై చెన్నపురిరాజధానిగా పరిపాలింపబడుచుండె. అందుచే నాంధ్రులకు ప్రత్యేకరాష్ట్రము ప్రత్యేకవ్యక్తిత్వము లేదు. భాషాప్రయుక్తరాష్ట్రముగ విభజింపబడుటకు పెద్దలు చేయుకృషి. [illegible] మొన్న [illegible] నాంధ్రరాష్ట్రము [illegible] కాని [illegible]యత్నమునకు [illegible] యెల్ల [illegible].

నేటియాంధ్రలోకము.

మనదురదృష్టము [illegible] ప్రారంభించినది. ఆంధ్రులలో నైకమత్యము తగు నాయకుని లోపమునకు వెల్లడి యైనది. ఆంధ్రులకు కలిగిన స్వల్పముతో సంతుష్టినందుట దుర్నివారమైన లక్షణమే. ఎక్కువబలముగలవారైన నెక్కువజీతమున

...ైన యాంధ్రులకు స్వరాజ్యమును నీయదు. జనసామాన్యమునకు స్వరాజ్యము మహాత్మునివంటి మహాత్ములవల్లనైనగాని వాణిజ్యములవల్లనైనగాని యాంధ్రులకు స్వరాజ్యమును నీయదు. ఆంధ్రులలో ప్రజాసామాన్యక్షేమము దెబ్బతినినది. రాష్ట్రమంతయు గాయకులమయమే. కాని హిందూమతమును అనుసరించు వాడుమాత్ర మాంధ్రులలో లేడు. రాష్ట్రాభిమానము పూర్తిగ లేదని చెప్పవచ్చును. పరమతప్రాబల్యమున కాంధ్రరాష్ట్రము చక్కని పంటభూమి. స్వమతప్రాబల్యమునకు వట్టిచవిటిపఱ్ఱ. పరప్రభుపరిపాలనమున కాంధ్రరాష్ట్రము చక్కనిపట్టుగొమ్మ. స్వపరిపాలనమునకు వట్టిముళ్లగొమ్మ. పరవ్యాపారప్రాణుల కాంధ్రరాష్ట్రము బంగరుభూమి. ఆంధ్రవ్యాపారస్థుల కది వట్టి బంజరుభూమి. ఆంధ్రమునకు, ఆంధ్రప్రజలకు ఆంధ్రరాష్ట్రమునకు, ఆంధ్రజాతికి స్వశబ్దముకన్న పరశబ్దమే పరమవిశ్వాసపాత్రమైనది. ఆంధ్రుడనిన నాంధ్రున కభిమానము లేదు. ఆంధ్రభాషయనిన నాంధ్రున కభిమానము లేదు. ఆంధ్రరాష్ట్రమనిన నాంధ్రున కుత్సాహము లేదు. ఆంధ్రవ్యాపారస్థలములయం దాంధ్రులకు నమ్మికలేదు. ఆంధ్రులు పూర్వము విదేశముల కేగి వ్యాపారాదు లొనర్చి విశేషధనాదుల సమకూర్చుచుండెడివారట. ఈనాఁడో గ్రామముదాటి యడుగైన బెట్టరు. అందుచే నాంధ్రవాణిజ్య మడుగంటినది. వ్యాపారాదులు సన్నగిల్లినవి. ఆంధ్రు లేవిధకర్మాగారముల బెట్ట నుత్సహింపరు. పెట్టినను ప్రజలు హర్షింపరు. శీఘ్రపతన మాకర్మాగార

మందలి మొదటిపునాది యిటుకపైననే వ్రాయబడియున్నది. కలిగినదానితో నల్పసంతుష్టుడై యాంధ్రుడు జీవించుకొనుటకు నిశ్చయించుకొనిననాటినుండియు నాంధ్రు డధఃపతితు డగుచున్నాడు. వేయేల? ఆంధ్రశబ్ద మనర్థదాయకశబ్దమని చెప్పు సంఖ్యాశాస్త్రజ్ఞులుకూడ బయలుదేరిరి. రాష్ట్రమునకై లేదు పట్టుదల; భాషకై లేదు పట్టుదల. పదమునకై నలసినంత పట్టుదల బయలుదేరినది. ఇదియైన నొకటి రెండు చోటుల నుండియే బయలుదేరినది. ఆంధ్రులు మెట్టవేదాంతులు. స్వీయపరకీయభేదశూన్యులు. సర్వమునకు నిర్లిప్తత. సమస్తమునకును భగవంతునిదే భారమందురు. స్వప్రయోజనదూరులు. స్వలాభాపేక్షారహితులు. ఆంధ్రులు దూరదృష్టవంతులు. దురదృష్టవంతులు. కొన్నిశతాబ్దములనుండి నిద్రించుచున్న నిద్రనుండి వారింకను మేల్కొనలేదు. ఇంతలో మేల్కొనుసూచనలు లేవు. ఈభూగోళమందు బూర్వ మాంధ్రుడు దాటని సముద్రము, చూడని పరదేశము, కాపురముండి తనవ్యాపారమును నిర్వహించుకొనని యన్యరాష్ట్రమును లేదు. అట్టియాంధ్రునిమహోత్కృష్టత యడుగంటినది. అట్టియాంధ్రుని విదేశపర్యటనసన్నాహము నామమాత్రావశిష్టమైనది. అట్టియాంధ్రుని పరదేశవ్యాపారము పతన మొందినది. ఆంధ్రునిలోని యాంధ్రత్వమే నశించినది. ఇక నాంధ్రునకు మిగిలినది యంధత్వమే. ఇట్టివారే యీనాటియాంధ్రులు. నిక్కము కటువుగ జెప్పినందులకు పెద్దలు మన్నింతురుగాక!

నేఁటి కాల లోకము లందు మహనీయాస్పదను చరిత్రలు కలిగియుండెను. ఆంధ్రులలో నభినివేశము లేదని యాక్రోశించు వారిలో నే నొకఁడను. ఆంధ్రులకు సర్వతోముఖముగ నభివృద్ధి కావలెనని కోరువారిలో నే నొకఁడను. ఆంధ్రరాష్ట్రాభిమానము సంపూర్ణముగ నాకును నావారికి కలిగియుండియు నాంధ్రరాష్ట్రాభివృద్ధికై యాంధ్రులలో నుత్కృష్టులైనవారిని గూర్చి యాంధ్రులకు జ్ఞానము కలుగఁజేయు సదాశయుఁడనై దేశహితైకకార్యములకు బ్రోత్సాహించుటకే యీ గ్రంథమును వ్రాసితిని. ఏకత్వము లేని యాంధ్రులలో నధికులై సంతతమాత్రమున దేశమునకు ఘనత రానేరదు. ఆంధ్రులంద రేకజాతిగా నుత్కృష్టులు కావలె. ఆంధ్రులలో త్యాగము, ఉత్సాహము, అభినివేశము, బహువ్యాపారనిర్మాణదక్షత, విదేశవ్యాపారార్థ మన్యదేశాక్రమణ, వివిధవిధోద్యోగనిర్వహణదక్షత, బహుశాస్త్రపరిశోధనాభినివేశము గలిగి దేశము నభివృద్ధిలోనికి దీసికొనిరావలయును. ఇదే ఆంధ్రు లందరి కర్తవ్యము.

కాలమెంత మారినను? ఎంతనిబిడాంధకారబంధురమైన యమవసనిశీయందైనను దేవుఁడు కొంచెముపాటు, యొక్కింత ప్రకాశజ్యోతి, కనబడకుండునా? కంటకావృతమై దుర్గమ్యమైన త్రోవ నొక్కింత సమతలము దొరకకపోవునా? పక్షికూడ తేమగు మోపుటకు? మూఁడుకోటుల యాంధ్రులలో

నొక్కఁడైన యదృష్టవంతు డుద్భవింపకపోవునా? ప్రపంచమం దెంతచిన్నరాష్ట్రమైన నెంతచిన్నసంఘమైన నున్నచో నం దొకప్పుడొకనాయకు డుద్భవించియే తీరును. ఆనాయకు డాదేశమునకు మహోపకృతు లొనర్చి దేశసేవాధురంధరు డని పేరుపొందును. తనదేశమునకు తనప్రజలకు దాను జేయ వలసినసేవ జేసి ధన్యజీవుడై పూతచరితుడై తనప్రజలకు సక స్మరణీయుడై విరాజిల్లును. అతడే యనంతకాలాకాశమందు ధ్రువతారయై ప్రకాశించును. ఆంధ్రులయదృష్టమ్మునకు కొక డొక అవస్థాపించిరి. [illegible].

దేశోద్ధారక - విశ్వదాత - కళాప్రపూర్ణ

కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారు - అదృష్టవంతుడు

మానవప్రకృతి యశేషశక్తికి రూపాంతరములు రెండు. మొదటిది దైవబలము; రెండవది మానవప్రవృత్తి. ఈయుభయవిధములను దెలిసికొనుటకు విశదీకరింప యత్నింతును.

దైవబలసంపన్నుడే యదృష్టవంతుడు. సామాన్య మానవప్రకృతికి గోచరింపని యొకదివ్యశక్తి యావ్యక్తియందు మూర్తీభవించి యుండుటచే నాతడు శత్రుయత్నంబులనైన నవలీల దాటి విజయమందుచుండును. దైవబలము ముందు దారి తీయుచుండ నీయదృష్టవంతు డావెనుకజాడల జూచుకొనుచు నేగుచుండును. అందుచే నీయదృష్టవంతుడు చేసిన కృషి ఫలించును. తలచినతలంపు లాభించును. అట్టి దైవబలసంపన్నున కపజయమనునదియుండదు. అనాలోచనీయ మనునదిజరుగదు. ఆతనియూహ కతీతమైనది చేతకు గష్టసాధ్యమగునదియు లేదు. ఆతనిహృదయములో దైవబలము, తలంపులో దైవబలము, చేతలలో దైవబలము దీపించుచుండును. అట్టి వానిజీవితమే సర్వ



కీ॥ శే॥ కాశీనాధుని నాగేశ్వరరావుపంతులు

సుఖదాయకమైయుండును. అట్టివానికి రతనములనే పరసువేది బ్రదుకు. అట్టివానికి ఖ్యాతి, నిక్షణ ప్రసాదములయందే శ్రీ నాట్య మొనరించి వర్ధిల్లు. జయముచే నీతడు వర్ధిల్లును. అదృష్టవంతుడు. మానవాతీతమైన యేదో దైవబలమే మానవుని యదృష్టవంతుని జేయును. ఆయదృష్టమే దైవబలము. ఆయదృష్టవంతుడే దైవబలసంపన్నుడు. అట్టి వానిజీవితమే ధన్యము. సుఖాంతకావ్యము వోలె నది పఠనీయము. ఆ పుణ్యపురుషకృషియే చిరస్థాయియై నిలిచిపోవును. ఆకృషియే విశ్వకర్మనిర్మితదివ్యభవనమై దిగంతములకు దనదైగనిగ్యముల ప్రసారించుచుండును. ఆకృషియందే దైవసంకల్ప మున్నది. దైవబలమున్నది. దైవమే తోడు నీడయై యండనిలిచి యాకృషిని దిగ్విజయముగ కొనసాగించును. అట్టి దైవబలసంపన్నుడే మన నాగేశ్వరరావు పంతులుగారు.

వీరి జన్మము

మన నాగేశ్వరరావుపంతులుగారు ప్రభవనామ సంవత్సర చైత్ర బహుళ ఏకాదశి యనగా 1-5-1867 సం॥న మున కృష్ణాజిల్లాలోని యెలకుఱ్ఱు గ్రామములో జన్మించెను. ఈ యెలకుఱ్ఱు వీరి స్వగ్రామము. తండ్రి బుచ్చయ్య అయ్యవార్లంగారు. తల్లి శ్యామలాంబ. ఈదంపతుల చిరతపఃఫలమే పంతులుగారు. చిరస్మరణీయు లీదంపతులు. పంతులుగారికి నొకతోబుట్టువు, నొకసోదరుడును గూడ సంతతులకు గలిగెను. పంతులుగారు బాల్యమున స్వగ్రామమున సనాతనభక్తులు గారు.

హాస్యతూలికాశిల్పముల నభినయించినవారుగారు. భర్మహర్మ్యముల శైశవమున్నెంటిలో జన్మించినవారు గారు. బీదలగతి, సామాన్యులలీల, సాధారణులపోలిక జనించినవారే. సామాన్యస్వభావులైన వీరి తలిదండ్రులు పంతులుగారిని కంటిలోనిపాపవలె పెంచుకొనుచుండిరి. పంతులుగారు బాల్యావస్థలోనుండి బుద్ధికుశలత కనబరచుచు వీరికి సంస్కృతాంగ్లవిద్యలలో నేది నేర్పవలెనని సమస్యయేర్పడెను. తాత గారు సంస్కృతవిద్యయనియు తల్లిగారు ఆంగ్లవిద్యయనియు వాదించుకొనిరి. కాని తుదకు తల్లిగారిమాట కంటె అంగీకరించిరి. అందులకై వీరు [illegible] నేర్చిరి.

వీరిబాల్యము — విద్యాదికము

పంతులుగారిబాల్యము బందరులో గడచినది. వీరిని బాల్యమునందు నాగలింగమని యెల్లరు పిలుచుచుండెడివారు. వీరును భాగవతుల సుబ్రహ్మణ్యముగారును వాడ్రేవు రామసుబ్రహ్మణ్యముగారును బాల్యస్నేహితులట. వీరు ఫస్టుఫారములోనే సంస్కృతాభ్యాసమునకు ప్రారంభించిరి. రఘువంశము, హితోపదేశము, మేఘసందేశము మొదలగు సంస్కృత పాఠ్యగ్రంథముల నెల్ల జదివిరి. 1883 సం॥వత్సరములో మిడిల్ స్కూలుపరీక్షయందు ఉత్తీర్ణులైరి. 1885 సం॥వత్సరములో మెట్రిక్యులేషన్ పరీక్షయందు ఉత్తీర్ణులైరి. వీరీవిద్య నభ్యసించునపుడు బందరులో వేణుగోపాలస్వామివారి యాలయమునకు దగ్గరగా

నున్న కామరాజుగడ్డ వారియింటిలో సకుటుంబముగ కాపుర ముండెడివారు. బందరులో విద్య పూర్తియగువఱకు వీ రచ్చటనే కాపుర ముండిరి. పిదప చెన్నపురి క్రిస్టియను కాలేజిలో బి. యే. చదివిరి. స్పోర్ట్సులో మునుగుటలు తప్పనిసరియగుటచే బి. యే. పరీక్షలో తప్పిపోయినారు.

ఈ వయసునందే గాబోలు పంతులుగారు నాటకము లందు వేషధారులైరి. ఒకటి రెండు నాటకసంఘములగూడ స్థాపించిరి. ఇందులకు కారణ మొక్కటి కానవచ్చుచున్నది. ఆ కాలములో పూనానుండి ఒక నాటకసంఘ మాంధ్రదేశము నకు వచ్చినది. వారు మంచి ప్రదర్శనముల నిచ్చుచుండెడివారు. ప్రజలు వేలాదిగ ప్రదర్శనముల జూడ నేగెడివారు. అనాటి వఱకు ప్రజలు స్త్రీభాగవతములు జూచుటయేగాని యిట్టి దుస్తులతో, సెట్టులతో, మంచిగానముతో నున్నరంగస్థలముల జూచి యెఱుంగరు. ఈప్రదర్శనముల జూచిన ప్రజానీకమున కుత్సాహము జనించినది. ఈ పూనాకంపెనీవారు వెళ్ళిన గ్రామము లన్నింటిలోగూడ నాటకసంఘము లేర్పడినవి. కాకి నాడలో సింగితపు అబ్బాయి అను వెంకట్రావుగారి కంపెనీ, రాజమహేంద్రవరములో హిందూనాటక సమాజము, గుం టూరులో బలిజేపల్లి లక్ష్మీకాంతం హరిప్రసాదరావుగార్లు కలిసి స్థాపించిన నాటకసమాజము బందరులో హిందూథియే టరు ప్రకాశంగారితో యిమ్మానేని హనుమంతరావుగారు స్థాపించిననాట్యమండలి మొదలగు వివిధప్రదర్శనసంస్థ లేర్పడ్డ

సాక్షిగా బయలుదేరినవి. ఇవి బయలుదేరినకాలము కొంచెము వెనుకముందుగ నుండవచ్చునుగాని కారణ మందఱ కిది తెలిసినట్టిదే. ఉపన్యాసనాటకప్రదర్శనములే యాంధ్రనాటకసంఘములకు నూతనచైతన్య మొసంగినవి. ఆకాలమున [illegible] వచ్చిన [illegible] పంతులుగారు [illegible]. ఆకాలములో నాటకపాత్రధారణము సంఘనియమవిరుద్ధమై యుండెడిది. కాని నూతనోత్సాహము నాపగలవా రెవ్వరు? ఇది యొక మహాతరంగమువలె నాంధ్రదేశమంతయు నాక్రమించినది. ఆకాలముననే చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు, బలిజేపల్లి లక్ష్మీకాంతంగారు, వడ్డాది సుబ్బారాయుడుగారు, కందుకూరి వీరేశలింగముగారు మొదలగు నాటకకర్తలును శ్రీనాగేశ్వరరావుపంతులుగారు, శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు మొదలగు పాత్రధారులును ప్రభవించిరి. [illegible] పంతులుగారివలెనే ఇమ్మానేని హనుమంతరావునాయుడుగారి నాటకసమాజమునకు ప్రకాశంపంతులుగారు ప్రోత్సాహకులై పాత్రధారులైరి. నాగేశ్వరరావుపంతులుగారే యొకటి రెండు ప్రదర్శనములలో నటించిరిగాని వారికి నాటకాభిమానము చివరవఱకును బోలేదు. మహదైశ్వర్యసంపన్నులై యున్నతఱి విశేషముగ వెచ్చించి దుర్గాకళామందిరమును నిర్మించిరి. బందరులో వీరు విద్యపూర్తి చేసికొని మిగిలిన యున్నతవిద్యలకై మద్రాసునకు వెడలిరి.

వీరు మద్రాసులో నున్న కాలములో రెంటాల వెంకట సుబ్బారావుగారి యింటిలోనే బస. వెంకటసుబ్బారావుగారు వీరికి సన్నిహితులు. ఆంధ్రులలో నొకమహావ్యక్తి. గొప్ప ప్రతిభాశాలి. వారిమేనకోడలినే పంతులుగారికిచ్చి 1890 సం॥న మద్రాసులోనే వివాహము గావించిరి. ఆమెపేరు రామాయమ్మగారు. శ్రీసుబ్బారావుగారిసాంగత్యమే పంతులుగారి యభివృద్ధికి మూలకారణము. పంతులుగారి కీవ్యాపారిక లౌకికజ్ఞానములు సుబ్బారావుగారి సన్నిహితత్వముచేతనే యలవడినవి. సుబ్బారావుగారి వ్యాపారదృష్టి వీరికన్ను దెఱచినది. మైలపూరులోని సుబ్బారావుగారి విక్టోరియాడిపో పంతులుగారి జీవితమునకు విజ్ఞానమునకు భాగ్యోదయమునకు వసతిగృహమై పాఠశాలయై టంకసాలయై విరాజిల్లినది.

రెంటాల వెంకట సుబ్బారావుగారు

పంతులుగారినిగూర్చి వ్రాయునపుడు వారి కాప్తప్రాయుడైన సుబ్బారావుగారిసంగతి వ్రాయుట యనవసరము గాదు. సుబ్బారావుగారు పంతులుగారి భార్యకు మేనమామ. అద్భుతమేధావి. బి. యే. బి. యల్. పరీక్షయం దుత్తీర్ణులయి మద్రాసు హైకోర్టులో జిరకాలముండెను. విశేషధన మార్జించెను. ఈసుబ్బారావుగారొక్క న్యాయవాదు లేగాదు. వ్యవహారదక్షులలో నగ్రగణ్యులు: మానవమానసిక తత్త్వవేత్త. గొప్పచదువరి. వివిధగ్రంథనిర్మాత. శృంగార రసపూరితమైన

సురాభాండేశ్వరము సుబ్బారావుగారు రచించినదే. వితంతు [illegible] వ్రాసిన కమలాలేఖలుకూడ వీరు రచించిన [illegible]. ఈ గ్రంథ[illegible] లమ్ముడుపోయినవి. ఆంధ్రదేశమునందేగాక యాంగ్లమునందుగూడ వీరు ప్రజ్ఞానురీ[illegible]లే. [illegible] షేక్స్పియర్ [illegible] వారి [illegible], [illegible] వీరికి [illegible]. అందుచే వీరా గ్రంథములకు భాష్యముల వ్రాసి ప్రకటించిరి. ఈ గ్రంథము లింగ్లాండునందు ముద్రింపబడినవి. ఒక్కొక్కగ్రంథము వెల నూరుకాసులు. అనగా [illegible] రు 5000 ఖరీదు. ఇంగ్లాండునందున్న షేక్స్పియర్ [illegible] ప్రకటింపబడు షేక్స్పియర్ నాటకముల భాష్యములు వానిమూల్యములతో [illegible] లేకుండ, [illegible] గాని వారి గ్రంథాలయములో [illegible]నట. అందుచే సుబ్బారావుగా[illegible] నూరు పెద్ద కాసులు [illegible] వారికి [illegible] ప్రతుల [illegible] మంచి[illegible] గ్రంథములద్వారమునను [illegible] కొనెనట. మద్రాసు గవర్న[illegible] గ్రంథముల నూరురూపాయల చొప్పున ఖరీదు నిచ్చికొనెనట. దీనినిబట్టి సుబ్బారావుగారి మేధాశక్తియు వ్యవహారదక్షతయు దెలియనగును.

వీరి సారస్వతవిషయక ప్రజ్ఞావిషాదులకంటె వీరి వ్యవహారదక్షతనుగూర్చి లోకములో వ్యాప్తి జెందిన కథలుకొన్ని వబలియున్నవి. ఈకథలయందలి సత్యాసత్యములు దైవమున

కెఱుక. అదృష్టదీపిక యను నొక చిన్నగ్రంథమున నానంవ త్సరపంచాంగము గ్రహగతులు శకునములు ప్రశ్నలు ప్రశ్న ఫలితములు మొదలగు నాకర్షణీయములగు విషయముల వ్రాసి విక్టోరియాడిపో మైలాపూరు మద్రాసునుండి ప్రకటించుచు విశేషధనము నార్జించిరట. ప్రజానీకమున కందుబాటులో నుండుఖరీదుపెట్టి మద్రాసునందలి యుత్సవాదులలో తరవాణి యమ్మించెడివారనియు నింగ్లాండున కప్పడములు, ఊరుగా యలు, చారు మొదలగునవి ఎగుమతి చేసి యమ్మించెడివా రనియు ప్రతీతి. గిల్టువస్తువుల వ్యాపారప్రారంభమునకు విఘ్నే శ్వరపూజ సుబ్బారావుగారే చేసిరట. "ధనమును ప్రోగుచేసి కొను విధమును దెల్పెదను. అది తెలిసికొన గోరువారు నా కొక యణాబిళ్ళ పంపవలె" నని ప్రకటింప వేలాదిగ వారి కణాబిళ్ళలుంచిన జాబులు వెళ్ళినవనియు దుద కొకనాటి పత్రి కలో "ధనము ప్రోగుచేసికొనువిధ మిదియే. నా కీప్రకటనము వలన నిన్నివేలరూపాయలు వచ్చినవి" అని ప్రకటించిరట. ఇట్టికథ లనేకములు గలవు. వీనియందలి సత్యనిర్ధారణము నా పనిగాదు.

పంతులుగారి వ్యాపారాభివృద్ధి.

పంతులుగారు సాధారణ కుటుంబములోనివారు. వీరికి చరాస్తి విశేషముగాలేదు. స్థిరాస్తి మొదట ముప్పదియకరఠ ములభూమి, యొకయిల్లుమాత్రమే యుండెడివి. వీ రీయాస్తిని బురస్కరించుకొనియే వ్యాపారమునకు గడంగిరి. పంతులుగారి

వ్యాపారాభివృద్ధికి మూలమైన యమృతాంజనమును గూర్చిన కథ యొకటి గలదు. ఇది కథయని నమ్ముటయే ధర్మముగాని సత్యమని నమ్ముట ధర్మసమ్మతము గాదు. నే నీనడుమ బంతులుగారినిగూర్చి రచించిన గ్రంథ మొండు జదివితిని. అం దిట్లున్నది. "తనభావ్యున్నతి కవసరమగుపునాదిని వేయుసమయమున గొన్ని ...టుకలను వేంకట సుబ్బారావుగారి పద్ధతినుండి గైకొనినను నాగేశ్వరరావు సంపూర్ణ భవననిర్మాణమును స్వీయయత్నములచేతనే చేయించెనని సూక్ష్మదృష్టివలన మనము గ్రహింపగలము. Victoria Depot (విక్టోరియా డిపో) నుండి కొండొకభాగమును గైకొని William & Co (విలియం అండ్ కో.,) మూలబంధమునసీతడు ప్రవేశపెట్టియుండును. ఇదియే క్రమక్రమముగ. ఔ-గి Amrutanjanam Depot (అమృతాంజనం డిపో) ఆయెనని తెలుపవచ్చును" అని "ఆంధ్ర మహాపురుషులు" అను గ్రంథమునందు లిఖింపబడెను.

ఇది వట్టి అనుచితపువ్రాత, కలమున కెట్టువచ్చినట్లు నడిపించిన వ్రాత ధర్మాధర్మవిచక్షణము లేనివ్రాత. పంతులుగారెన్నడు నట్టికానిపని యొనర్చెడివారు కారు. అట్టిదానికి దైవము హర్షింపడు. సత్యపథగాముని జీవితములోని మహాత్తర జీవితమే పంతులుగారిది. అధర్మపరుని యభివృద్ధి గగనకుసుమము. అసత్యవాదికీర్తి తుదకు మషీమూర్ణపటలి. నైతికవిజయములేని నరునకు భౌతికవిజయ మప్రధానమై దుఃఖభాజనమై యుండరాదను. అధర్మపరుని యంతము దుఃఖాంతమే. కాదను

వారు దైవము లేడనువారే. సుఖాంతజీవితము సత్యవాదిదే. సత్యధర్మస్వరూపమే దైవము. స్వామిద్రోహమే సత్యశోషరకము.

బొంబాయి

పంతులుగారికి బొంబాయి వెళ్ళినపిదప నచ్చట నొక వ్యాపారస్థునితో స్నేహము కుదిరినది. ఆతనిపేరు గణపతి. పంతులుగారికి కుడిచేయివలె నుండెడివాడు. ఆగణపతిగారి సాహాయ్యముతో విలియంకంపెనీ స్థాపించినారు. మొదటి రెండు సంవత్సరములలో సాలునకు రు 1500 లాభము వచ్చెడిది. దానినే పంతులుగారభివృద్ధి చేసినారు. అది క్రమక్రమముగా పెరిగి సాలునకు రు 1, 50, 000 నుండి రెండు లక్షలవఱకు లాభమును గడించిపెట్టెడిది. వీరు బొంబాయిలో నున్నకాలములో వర్తకులలో మంచిపేరును సంపాదించుకొనినారు. అమృతాంజనముతో బాటాయుర్వేదౌషధముల జేసి వానిని విక్రయించెడివారు. ఎన్నియౌషధముల నొనర్చి విక్రయించినను అమృతాంజనమునకున్న విలువ, అమ్మకము మఱియొకమందునకు దేనికిని లేదు. అమృతాంజనమే వీరికీర్తికి వ్యాపారమునకు మూలాధారము. వ్యాపారరహస్యవిదులైన పంతులుగారమృతాంజనమునే నమ్ముకొని దానికై విశేషముగ వెచ్చించిరి. హిందూదేశమందలి యన్నిపత్రికలలో రైల్వేస్టేషనులలో సైనుబోర్డులలో అమృతాంజనప్రకటనమే. ఆంధ్రరాష్ట్రము లోని వివిధమాస వార దైనిక పత్రికలలో అమృతాంజన

ప్రకటనమే. వివిధగ్రామములలోని యిండ్లగోడలపై యమృ తాంజన ప్రకటనమే. నాటకశాలలలో రిచ్చసావిడులలో రైల్వే స్టేషనులలో నమృతాంజనమే. ప్రదర్శనశాలలోని మొదటి బహుమానము అమృతాంజనమునకే. ప్రతితీర్థములోను అమృ తాంజనదుకాణమున నొకనూతనవిధమైన ప్రకటనము తప్పదు. ఇందులకై పత్రికానిర్వాహణము తప్పినది కాదు. అమృతాంజ నముకొరకై యాంధ్రపత్రికను నిలుపుకొనవలసి వచ్చెడిది. ఈ యాంధ్రపత్రిక తెల్లయేనుగు. అమృతాంజనమునుండి వచ్చిన లాభముతో నాంధ్రపత్రికాపోషణము. ఆంధ్రపత్రికవలన బం తులుగారికి వచ్చినలాభమునున్న. దృష్టమై చేతికిజిక్కినలాభము అమృతాంజనమువలన, అదృష్టమై చేతికిచిక్కని కీర్తిగౌరవ ములలాభ మాంధ్రపత్రికవలన.

పంతులుగారు విద్యార్థిదశపూర్తియైనపిమ్మట వివాహము గావించుకొని యన్యరాష్ట్రముల కేగి యభివృద్ధిమార్గముల నన్వే షింప నెంచుకొని బంగాళారాష్ట్రములోని కలకత్తాపట్టణమున కేగెను. కలకత్తాలో నాయుర్వేదౌషధములు తయారుచేయు బామకాపౌరయు బంతులుగారును మిత్రులైనారు. దొరగారి స్నేహమువలన గొలదిగ గడించినను ఆరోగ్యము బాగుగ లేక పోవుటచే దిరిగి బొంబాయి వెడలి యచ్చట రెండేండ్లుండి బొంబాయిపట్టణమున కేగి యచ్చట విలియం అండుకో స్థాపించి పనిచేయుచుండెడివారు. అప్పుడే పంతులుగా రమృతాంజన మును కనుపట్టిరి. ఆవిధముగ బంతులుగారు సంపాదించిన

యమృతాంజన వ్యాపారమున పిసిఫి ధనాకర్షణమార్గముల నరయుచు విశేషలబ్ధిని బొందిరి. ఈ యమృతాంజన విక్రియ శాల 1894 లో స్థాపింపబడినది.

ఇట్టి లాభదాయకమగు నమృతాంజన ప్రకటనవ్యాపారమున కొకపత్రిక యావశ్యకమని గుర్తించి యాలోపమును బూరించుటకై యొక ముద్రణాలయమును గొనివచ్చి "ఆంధ్రపత్రిక" యను పేరుతో నొక వారపత్రికను స్థాపించి ప్రకటించుచు నన్యాలముమార్గము సమితధనము నార్జించుటకు బ్రారంభించెను. ఆంధ్రభాషయందు దానాడు నాపత్రికలుమాత్రమే ప్రకటింపబడుచుండెను. ఈపత్రికలకంటె నాంధ్రపత్రికయే యుత్తమోత్తమమైనదను ప్రఖ్యాతి నార్జించుకొనినది. ఈ పత్రిక 1908 సంవత్సరమున నెలకొల్పబడినది. దినదిన ప్రవర్ధమానమై కొలదిమాసములలో గొన్ని వేల చందాదారుల బ్రోగు చేసికొనినది. దేశభక్తిని, రాజభక్తిని, భాషాభిమానమును, స్వాయంసహాయమును, ఉదారసంకల్పమును, పవిత్రభావమును పాఠకుల కుపదేశించుటకై యాపత్రిక (ఆంధ్ర) శక్తివంచన లేక పాటుబడుచున్నది. అని పంతులుగారు వ్రాసియున్నారు. వీ రీయాంధ్రపత్రికను నెలకొల్పుటలో గలయుద్దేశ మిది. అట్టి మహదాశయములు గలిగిన యీపత్రిక తన్ను నమ్మిన పంతులుగారికి బంగారుపూల బూజసేసినది. అమృతాంజనము గూడ నట్లే దినదినప్రవర్ధమానమై తన్ను నమ్మినపంతులుగారికి గొంగుబంగారమై యొప్పినది. వారిచేతికి బరసువేది నం

దిచ్చినది. ఆంధ్రపత్రికామూలమున నమృతాంజనము, నమృతాంజనము మూలమున నాంధ్రపత్రికయు నన్యోన్యాశ్రయము నొంది పంతులుగారికి కనకకీర్తి ప్రకాశించినది.

ఆంధ్ర దినపత్రిక.

పొందిసంవత్సరములు బొంబాయినుండి ప్రకటింపబడిన యీపత్రికను మదరాసునకు మార్చవలెనని పంతులుగారు తలంచి చెన్నపట్టణమున తంబుచెట్టివీధిలోని గృహమునకు మార్చిరి. ఇట్లు మార్చుటలోగల ముఖ్యోద్దేశ మాంధ్రవారపత్రికను దినపత్రికను జేయవలెనను తలంపు. ఈతలంపుతోనే వీరు దినపత్రికను నడుప నన్నాహములు గావించి ప్రకటింపనారంభించిరి. మూడుకోట్ల యాంధ్రుల కిది యేకైకదినపత్రిక. వీ రాభవనమునం దాంధ్రపత్రిక ప్రెస్సును నుంచి దాభవనము క్రిందివిశాలశాలను హాస్టలుగా నుంచిరి. ఇందులో నుండియే పంతులుగారు విద్య నభ్యసించిరి. అందులకే యీభవనమును ముందు బాడుగకు తీసి పిమ్మట కొనివేసిరి. పంతులుగారు మదరాసులో నేభవనమునందు దమవిద్యాభ్యాసదశను గడపిరో యాభవనమునే రు. 46000 కు కొని తరువాత 30 వేలరూప్యముల వెచ్చించి మరమ్మతును గావించి యందులోనే యాంధ్రదినపత్రికాకార్యాలయమును నెలకొల్పిరి. ఈదినపత్రిక స్థాపించిన చాలకాలమువఱకును ఆపత్రికను క్వాడ్ రోయల్ క్వాడ్ డెమ్మి మిషనులమీద నచ్చుకొట్టుచుండెడివారు. కాని

పంతులుగారు తమపత్రికా ముద్రణమునుగూర్చి యెప్పుడు శ్రద్ధతీసికొని Rotary రోటరీప్రెస్సును తెప్పించుకొనవలెనని యభిప్రాయముగలిగి దానికై విశేషధనమును వెచ్చించిరి. ఆ మెషీను వచ్చినపిమ్మట దానిని అమర్చుటకై ప్రయత్నింపగా పాతస్థానము సరిపోలేదు. అందుచే భవనములోని రెండవయంతస్థునువిప్పి మిద్దెను బిగించి పిదప తదనుకూలముగా ఆ రెండవయంతస్థును కట్టుకొనిరి. ఇంటిపనుల వ్యవహారములో తీగ తీసిన డొంక కదలుననుసామెత యదార్థమైనది. ఈరెండవ యంతస్థుకొఱకై తిరిగి మేడభాగములో చాలవఱకు విప్ప వలసివచ్చినది. అందుచే మిద్దెకన్న యింటిమరమ్మత్తుఖర్చు యెక్కువగా కావలసివచ్చినది. ఈవ్యయమంతయు భరించి నూతనపద్ధతిని గృహనిర్మాణమొనర్చి యందాంధ్రపత్రికను తిరిగి సుప్రతిష్ఠించిరి. ఇందులకు సమారమీ లక్షరూప్యములు వ్యయమై యుండవచ్చునని. ఈకొంత దీక్షచే నాంధ్ర పత్రికకు మంచిదశ ప్రాప్తించినదని చెప్పవచ్చును. కాని ఈ దినపత్రిక యెట్టిపరిస్థితులలో మద్రాసునకు గొనిరాబడినదో తెలిసికొందము.

ప్రపంచమునం దన్నిజాతులవారొకరినొకరు ద్వేషించుకొను సమయ మది. వ్యాపారార్థము ద్వేషాగ్నికీలల కింధనములై యెన్నిదేశములో భస్మము కానున్నసమయ మది. ఆగ్రహావేశపరవశుడగు పరమశివుని తృతీయనేత్రాంచలము నుండి దుర్నివార ఘోర భీభత్స ప్రళయాగ్ని జ్వాలామాలి

కలు ప్రజ్వలించెడి దారుణసమయ మది. వననగహ్వరమందలి కరాళకంఠీరవ మానవ మస్తిష్కభోజనాపేక్షచే దెలచిన మృత్యుదేవత ప్రళయతాండవమునకు రంగస్థలములైన యా దేశములవి. సర్వమారణయంత్రసహాయ్యమున దున్ని విచ్ఛేదిత శల్యాశకలముల నాటి వీరసైనిక నికర రక్తధారాప్రవాహముల వాని నాప్లావింపజేసి నూతన వీరాధివీరనికాయసృష్టికై సర్వ యత్నకృతులైన నాటిభూనేత లప్రతిమాన సాహస దారుణ కృత్యము లొనరింపనున్న సమయ మది. ఈ మహాప్రళయాగ్ని జ్వాలల కాహుతులుకానున్న వివిధయోధాగ్రేసరులకై వియో గార్తలై - కన్నీరు మున్నీరుగా జేసి విలపించెడి ప్రియాంగనల - మాతృమూర్తుల - దీనాలాపములు దశదిశలకు వ్యాపించు సమయ మది. కాక ఘూక గృధ్ర జంబుక వృకాది మాంసా శనులకుమాత్రము పండుగదినములవి. ప్రథమప్రపంచయుద్ధ సమయ మది. 1914 సంవత్సర మది.

ఈదారుణయుద్ధజ్వాలలు హిందూదేశమునకు - నాంధ్ర దేశమునకుగూడ వ్యాపించినవి. యుద్ధభూమియే కానున్నను ఆంధ్రరాష్ట్రమునుండి వేలాదియువకులు సైనికులుగ సైనికో ద్యోగులుగ జేరిన దినములలో ప్రజాసామాన్యమున కేనాటి యుద్ధవార్త లానాడు తెలిసికొనవలసిన యవసరము వచ్చినది. ఈతృష్ణను తీర్పగలిగిన దొక్క దినపత్రికయే. అందుచే ఆంధ్ర వారపత్రిక 1914 సం॥రములో దినపత్రికయై విరాజిల్లినది. వృద్ధి గాంచినది.

గ్రామ గ్రామాంతర, రాష్ట్ర రాష్ట్రేతర, స్వదేశ విదేశ, రాజకీయ వైజ్ఞానిక, సాంఘిక, విద్యాది వివిధవిశేష నూతనవార్తావాహినులతో నాంధ్రపత్రిక చక్కగా బ్రకటింపబడుచు వచ్చెను. రాష్ట్రమండలి వివిధమండలములలోని గ్రామ గ్రామములలో, మూలమూలలనున్న చిన్నచిన్న పల్లెలలోగూడ నాంధ్రపత్రిక యాదరమందుచు వచ్చినది. తద్వారమున వయోజనవిద్య యభివృద్ధి గాంచినది. జనసామాన్యమునకు పత్రికాపఠనమం దాసక్తిని పెంపొందించినది. తద్వారమున రాజకీయపరిజ్ఞానమును నభివృద్ధి పఱచినది. విదేశసాంప్రదాయములు, సాంఘికాచారములు, విస్పష్టముగ జెప్పినది. స్వదేశమండలి ప్రజాపరిపాలన, కౌన్సిలు, ఎన్నికలు మొదలగు ప్రజాపరిపాలనసంస్థలలోని రహస్యములను బయటపెట్టినది. బ్రిటిషు ప్రభుత్వపరిపాలనా విధానములోని గుణదోషములను పరీక్షించి నిష్పాక్షికముగ సత్యమును బహిరంగపఱచుచు వచ్చినది. ఎన్నికలసందర్భములలో నభ్యర్థులలోని మంచిచెడ్డలగూర్చియు, శక్తిసామర్థ్యములగూర్చియు, విస్పష్టముగ దెలిపి ప్రజలకర్తవ్యమును బోధింపుచు వచ్చినది. ఇక సారస్వతవిషయములో నాధునిక రచయితలకు పట్టుగొమ్మయై ధనలాభమును జూపించినది. ఆంధ్రదేశమండలి, పండితులకు, కవులకు, విద్యాధికులకు, విమర్శకులకు ప్రోత్సాహ మొసంగుచు, వారిని గౌరవించుచు వారికీర్త్యున్నతులకు కారణభూత మగుచు వచ్చినది. అట్టి ఆంధ్రపత్రికాద్వారమున పంతులుగారొనర్చిన దేశ

సేవ వర్ణనాతీతము. గాంధీమహాత్ముడు బయలుదేరి తన సత్యాగ్రహోద్యమమును ప్రకటించినప్పుడును, తన సహాయ్యనిరాకరణోద్యమమును వెలువఱచినప్పుడును, తన బహిష్కారణోద్యమమును వ్యాపింపఁజేసినప్పుడును మహాత్మునికి బాసటయై నిల్చి వారియాదేశములను ప్రజలకు సుస్పష్టముగ వివరించి దేశీయ రాష్ట్రీయుల దేశాభిమానపూరితులుగ నొనర్చుటలో నాంధ్రదినపత్రిక పడినకష్టము — చూపిన త్యాగము — చేసిన పరిశ్రమ — ఆంధ్రదేశ మున్నంతకాల మాంధ్రులు మఱువవలసినదిగాదు. ఆపత్రికలోనే రెండుపత్రములు ఇంగ్లీషుభాషలోకూడ ముద్రించి ప్రత్యేక ఆంగ్లపత్రికలేనిలోపమునుపూరించిరి మొదట కొన్నిసంవత్సరములు. [illegible].

భారతి - పవిత్రమాసపత్రిక.

[illegible] దేశసేవ [illegible], సారస్వతసేవ [illegible] నన్నిటిదే. సర్వోత్కృష్టమైనది [illegible] దేశసేవకుని. సారస్వత సేవకుని ఖ్యాతికి లేదు. అమృతమయములైన సారస్వతములు [illegible] నంతవరకుండును. అజరామరములై [illegible] వెలుగొందు దేశ, సారస్వతసేవకుల ఖ్యాతికి కాలముగూడ నిర్ణయింపలేదు. వ్యాసమహర్షి యేనాటివాడో. వాల్మీకిమహర్షి యేయుగపురుషుడు. శ్రీరామ మాంధాతాది మహీపతు లేకాలమువారు. వీరలకు మరణ మున్నదా? సారస్వతసేవకునకు, దేశసేవకునకు మర

ణము లేదే. మరణము రాదే. మార్కండేయునివలె చిరజీవులు, హనుమంతునివలె నిత్యబలసంపన్నులు. ఆచంద్రతారార్కముగ వర్ధిల్లు సారస్వతసేవకులకంటె ధన్యజీవులు వేరెవ్వరు? త్రిభువనము లున్నంతకాలము ప్రవర్ధిల్లు దేశసేవకులకంటె పుణ్యశీలు రెవ్వరు? సారస్వతసేవయే దేశసేవ.

పంతులుగారు జిజ్ఞాసువులు. సారస్వతసేవ ప్రధానముగ జేసికొని సర్వవిషయముల తెలిసికొన ప్రయత్నించెడివారు. గ్రంథములు బహూకరించియు, పండితుల నారాధించియు, విజ్ఞానుల బూజించియు జీవితము గడుపనెంచినవారు పంతులుగారు. అట్టికోరిక నెఱవేరుటకై వారొకసచిత్రమాసపత్రికను భారతి యనుపేరున ప్రకటింప బోచ్చిరి. అం దమూల్యములగు వ్యాసరాజములు కవిత్వములు ప్రచురింపబడుచుండెను. చిత్రకళాభిమానులు చిత్రములు కూడ ప్రకటింపబడుచుండెను.

భారతీపత్రికాస్థాపనమునకు ముందే ఆంధ్రదేశమునందొక చక్కనైన ఆంధ్రమాసపత్రిక శారద యనుపేరుతో శ్రీ కొత్తా శ్రీరామశాస్త్రిగారిచే ప్రకటింపబడుచు వచ్చినది. ఆపత్రిక ప్రజాసమాదమును బడసినది.

ఆపత్రిక బ్రదికిన స్వల్పకాలములో చేసిన సేవ యపారము. శారదపత్రిక చక్కనైన పద్ధతులలో నడపబడుచు పత్రికల కమూల్యములగు విషయముల నొసంగుచు వచ్చినది. అట్టి శారద మంచియభివృద్ధిలో నున్నకాలములో భారతి 1924

సం॥రమున నెలకొల్పబడినది. కార్యమందున దక్షత, దక్షతకు తగిన ధనము, ధనమునకు వలసిన యుత్సాహము, ఉత్సాహమునకు వలసిన యోగ్యత, ఓర్పునకు సరిపడు శాంతి పంతులుగారిలో సంపూర్ణముగ ఘనీభవించి యుండుటచే భారతిని అభివృద్ధిపఱచుటకు ప్రారంభించిరి. చదువరుల నాకర్షించు చిత్రములు, చిత్రములకు తగిన రంగులు, రంగులకు వలయు ధనము, వెచ్చించుచు వచ్చిరి. మంచి గ్లేజుకాగితముపై ఉత్తమ పండితుల వ్యాసములు. మంచి ఆర్టుపేపరుపై బహువిధ చిత్రములు. చక్కని బైండింగు, భారతిని యుత్తమశ్రేణి సచిత్రయాంధ్ర మాసపత్రికగ తయారొనరించినవి. ఈవిధముగ విశేష వ్యయమును అంగీకరించి పట్టుదలతో పనిచేయుట భారతి యభివృద్ధికి మూలకారణము. భారతి యభివృద్ధియే శారదపాలనమునకు కారణమైనదని లోకము తలంచినది.

పంతులుగారు భాషాసేవనిమిత్తమై భారతిని యుపయోగించిరి. భాషాసేవయే వారి యాశయము. పరమావధి యనికూడ తలంపవచ్చును. పంతులుగారు భారతిని నెలకొల్పుటలో ధనాభివృద్ధియే మనంబునుండ, శారదయంతయు వారి కష్టముగాని శ్రీరామశాస్త్రిగారితో ప్రత్యేకించి భాషాభివృద్ధినిగూర్చిన ధనాభిప్రాయములుగాని లేవు. పంతులుగారికి కలిగినన్ని సౌకర్యములు వ్యయపఱచవలసినంత ధనమున్నట్లుగా శ్రీరామశాస్త్రిగారికి లేకపోవుటయే శారద పతనమునకు కారణముగాని వేరేమి గాదని చెప్పవచ్చును.

వీ రి రా జ కీ య ము లు

స్వతంత్ర దేశమందలి రాజకీయాందోళనములు వేరు. పరరాజ్య పరిపాలనాభారమును వహించు రాజ్యములలో రాజకీయాందోళనములు వేరు. “ఈయాందోళనము నిప్పుతో చెలగాటము. తాచును తలక్రింద నుంచుట. మృత్యుదంష్ట్రల నూడబెరుక యత్నించుట. సుఖముననున్న ప్రాణమును దుఃఖమున బెట్టుకొనుట.” యని పెద్దలందురు. కాని యీనాటి రాజకీయవేత్త లీబిరుదావళి కంగీకరింపరు. దేశసేవ పరమాత్మసేవ వంటిదని తెల్పుదురు. ధర్మప్రతిష్ఠాపనకై ప్రాణార్పణములు సేయుట తగనిపనిగాదని గీత లుపదేశించుచున్న వందురు. ఎవరేవాదము లాడినను సత్య మొక్కటి యున్నది. ఈరాజకీయాందోళనము మహాసాగరమథనము. కంటకావృతమార్గమున గాఢాంధకార బంధురమైన కాళరాత్రిని కాలినడక ప్రయాణములు. ప్రాణముల కనుబంధ్య తంత్రాల చిందులాటలు. ఇట్టి దుఃఖైకజీవితమును గడుప సాహసించినవారికే రాజకీయాందోళనములు.

ఇట్టికష్టములకు జలనొగ్గ దలచియే పంతులుగారు రాజకీయములలో నడుగుపెట్టిరి. వృత్తితో ధనముతో వయస్సుతో నిమిత్తములేకుండ నగ్నితాకినవానినెల్ల దగ్ధమొనర్చుతీరును. అట్లే వృత్తితో ధనముతో వయస్సుతో నిమిత్తములేకుండ బంధులుగా రీరాజకీయములపాలనగు సకలబాధలనొందిరి. షష్టిపూర్తియుత్సవముతో గారాగారప్రవేశ మహోత్సవమా?

ధనరాసులపై బండుకొన గలిగినవారికి దమ్మిడీకి గతిలేదా? ఇష్టమృష్టాన్నభోజన సంతృప్తులు కాజాలినవారికి దేవతాపులుసుతో నన్నమా? వంటలావర కాళ్లలనిడి పనిచేయించుకొన గలిగినవారు కూనీనేరమున కుదిలబడి చావు తప్పించుకొని కడమకాల మంతయు కారాగారములో గడుపుకొను కార్యాస్ప వార్డరుగాని యదుపాజ్ఞలకులోబడి యుండవలెనా? కాలము కాలమాహాత్మ్యము. చక్రవర్తులకే తప్పని యిక్కట్లు సామాన్యులకు దప్పునా?

1934 లో బంతులుగారు కాంగ్రెసు పార్లమెంటరీవారి యాజ్ఞానుసారముగ ఢిల్లీలోని సెంట్రల్ లెజిస్లేటివ్ ఎస్సెంబ్లీకి అభ్యర్థిగా నిలిచి 25000 ఓట్ల తేడాతో విజయమొంది కొలది వత్సరము లందుండియు ననారోగ్య స్థితిచే దనుపదవినుండి విరమించుకొని వచ్చివేసిరి. ఇట్టి రాజకీయసంస్థలు సుఖదాయకములే. కాని కాంగ్రెసు అట్టిదిగాదు. ప్రభుత్వమునకును సంపూర్ణముగ వ్యతిరేకవర్గములోనిది కాంగ్రెసు. అందుచే కాంగ్రెసు రాజకీయవేత్తల స్థితిగతులు వేరు.

గాంధీగారి సత్యాగ్రహోద్యమ మనిన బంతులుగారి కభిమానము మెండు. కాంగ్రెసునందు వీరు రాష్ట్రమునకు సంబంధించిన పదవుల నన్నిటిని స్వీకరించిరి. కాంగ్రెస్ ఆజ్ఞల శిరసావహించుటచే బంతులుగారు ప్రభుత్వవర్గములోనివారికి శత్రుకోటిలోనివారైరి.

ఉప్పుసత్యాగ్రహకాలమున వీరుచేసిన సేవ యపారము. వీరు తమ వయస్సును, ఆరోగ్యమును నరకుసేయక లవణసత్యా

గ్రహోద్యమునందు మత్సాహపూర్ణులై సుఖదుఃఖముల కెదురు సూడక పోరాడిరి. ప్రభుత్వ మది సహింపలేదు. పంతులు గారిని బంధించిరి. కేసును విచారింపబడినది. ఆఱుమాసము లు [illegible] కారాగారవాసమునకై రాయవెల్లూరు [illegible] అన్నియు నా కేదనమును జరిగినవి. అది 21-4-1930 తేది. తిరిగి 1932 లో కారాగారవాసశిక్ష ననుభవించిరి. పంతులు గారు చెఱలోనున్న దినములు ఖైదీలకు పండుగదినములు. వీరి గడపుకాలమంతయు వెల్లూరులోనే గడచెను. అక్కడనే వీరి సాహచర్యము నాకు లభించినది. పంతులుగారి యూదారాతిశయములు దశదిశలకు ప్రాకినవి.

అన్నార్తునికియన్న మనవసరము. ఆకలిగొన్నవారికే యుపయోగకరము. చెఱలో నిడుమలబడువారికే సాహాయ్య మవసరము. ఇంతటి యాథార్థ్యమును బంతులుగారు గుర్తించినారు. అవసరమున్నవారికి వారు లేదనలేదు. ఎవ్వరికేవిధమగు నవసరము వచ్చినను పంతులుగారు ముందునకువచ్చి యెంతసాహాయ్యమైన వెచ్చించి తాను సద్వినియోగము జేసికొనినని సంతోషించెడివారు. ఇచ్చువారికే దైవకృపను దెచ్చుకొనువారు.

పంతులుగారాఱుమాసములు రాయవెల్లూరు జెయిలునందు దప మాచరించి వెలుపలకువచ్చి ద్విగుణీకృతోత్సాహులై ప్రకాశించిరి.

వీరి సంఘ సేవ

సంఘమునందే బలముగలదు. సంఘమునందే దైవము గలదు. సంఘసేవయే దైవసేవ. దైవముగూడ జనసేవకుడు

కంటె సంఘసేవకుని గౌరవించునని చదువరు లెఱిగియున్నారు. సంఘసేవను మించిన సేవలేదు.

పంతులుగారిసంఘసేవ పార మెఱుగదు. వీరికాలములో వీరధ్యక్షత వహింపని సభలు, తెఱవని గ్రంథాలయములు, ప్రోత్సహింపని కళాపరిషత్తులు, దానము నొసగని జాతీయవిద్యా సంస్థలు నాంధ్రదేశమున లేవనియే చెప్పవచ్చును. వీరి నాశ్రయించిన సంఘమువా రెంతటి కుగ్రామవాసులైనను బ్రయాణ కష్టములకు సంశయింపక వెడలి సభను దిగ్విజయముగా గొన సాగించుచుండెడివారు. ఆంధ్రదేశమందలి పెక్కుగ్రంథాలయ ములకు వీరిపేరే పెట్టిరి. బందరు జాతీయకళాశాలకు భూరివిరా ళములిచ్చి కళాశాలను పోషించుటయేగాక యిప్పటికిని పని చేయుచున్న ప్రమోదకుమార ముఖర్జీగారికి నెలకు నూఱు రూపాయిలు జీతముచొప్పున నొక్కసంవత్సరము వేతనమిచ్చి యున్నారని వామకోటీశ్వరరావుగారు తెల్పియున్నారు. పెక్కు గ్రంథాలయములకు వీ రాంధ్రపత్రిక నుచితముగ నొసగుచుం డెడివారు. ఎవ్వరే గ్రంథమాల పెట్టినను వీరు మహారాజపో షకులే. ఎవ్వరే గ్రంథాలయము పెట్టినను తొలిదానమువీరిదే. రసభటసంఘమునకును, క్రొత్తపట్టణములోని యాంధ్ర రాజకీయ శిక్షాశిబిరమునకును మఱియెన్నియో యువజనసంఘములకును భూరివిరాళముల నొసంగిరి. మార్దంగికాచార్య అశ్వధాటి రామమూర్తికి షష్టిపూర్తియుత్సవమును వీరేజరిపిరి. వీరిసా హాయ్యము పొందనిసంస్థ యాంధ్రదేశమందు లేదని చెప్పుట

సాహసము కానేరదు. 1936 సం॥రమున రాజమహేంద్రవర హిందూనాటకసమాజమువారు నాప్రథమస్వతంత్ర కావ్యమగు ప్రతాపసింహను ప్రదర్శింప సమకట్టిరి. అప్పుడు పంతులుగారి యుద్యోగస్థులైన నాప్రథమప్రదర్శనము ప్రదర్శింపజేయుట యుక్తమని తోచినది. నాటకసంఘాధికారి పంతులుగారి కీవిష యమంతయు చెప్పిరి. పంతులుగారు అంగీకరించిరి. ప్రదర్శనము నకు వలయుయత్నములు సంపూర్ణములైనవి.

నాడు విజయదశమి. ప్రతాపసింహ ప్రథమ ప్రదర్శన మానాడే – సర్వమూయత్తమై పంతులుగారికొరకై యెదురు చూచుచుండగ నాఘడియలుగూడ వెడలిపోయినది – పంతులు గారు రాలేదు. పంతులుగారు రాకుండ నుండువారుగారు. కారణ మేమైయుండునో యని వితర్కించుకొనుచుండగ – ప్రదర్శనము ప్రారంభింపక తప్పనదిగాదు. కొంతసేపు కాలహర ణము గావించినను పంతులుగారు వచ్చుటకు నగుయను సౌకర్య ములులేవు – కారుపై యెకాయెకిగ వచ్చుటకైన గోదావరిని దాటవలసియున్నది. అది దుర్లభమునైగా ప్రదర్శనాపేక్షులై వచ్చిన ప్రేక్షకవర్గమం దాందోళనము పెరిగినది. ఇది యెల్ల విలోకించి ప్రదర్శనమును ప్రారంభించిరి. మరి పదినిమిషము లకు పంతులుగారు రంగస్థలములోనికివచ్చిరి. వారిని చూచిన వారు ఆశ్చర్యచకితులైరి. బెజవాడలో వీరికి రైలు మించిపో వుటయు, తిన్నగా తమకారుపైననే కొవ్వూరువఱకు వచ్చి, అక్కడ ప్రత్యేకముగ నావ కుదుర్చుకొని యీరాత్రి గోదా

[illegible] ప్రభుత్వ [illegible] [illegible] వచ్చెను. [illegible] [illegible] [illegible] [illegible] పోయెను.

ప్రజావాత్సల్యము.

వాత్సల్యము మానవుని కుత్తమలక్షణములలో నొక్కటి. పంతులుగారి కది యుక్తవయస్సునందే యబ్బియుండెను. ఈయన స్వగ్రామమైన ఎలకుర్రులో [illegible] కొల్పి దానికి శ్యామలాంబావిద్యాలయమని పేరు పెట్టిరి. నేటి రాజకీయవేత్తయగు మిక్కిలి ఖ్యాతివహించిన శ్యామసుందర చక్రవర్తి [illegible] ధనసహాయమొసంగి [illegible] స్వాగత చేసిరి. 1914 సం॥ లో రాజకీయ [illegible] వలెనని కొందరు యువకులను అనగా యిద్దరు ఆంధ్రులు ఒక గుజరాతీయుడు - ఒక మహారాష్ట్రుడు - ఇద్దరు వంగదేశీయులను పట్టుకొని యీ ఆసనను బొంబాయి తీసుకొనివచ్చి బాధలు పెట్టుచుండగా పోలీసుకమీషనరు ఆఫీసునకు వెడలి ఖైదీలను జూచుట కనుజ్ఞను బుచ్చుకొని వారికి వలసినధనమును గావలసిన యితరసాహాయ్యమును బూర్తిగా నొసంగిరి. ఏ విద్యార్థియైన జదువుకొనుటకు డబ్బు కావలెనని పంతులుగారిని అర్థించినా వానికి లేదనకుండ పంతులుగా రొసంగెడివారు.

కృష్ణాజిల్లాలోని కృత్తివెన్ను గ్రామములోని దేవాలయము శిథిలమై జీర్ణావస్థలోనుండగా పంతులుగారు విశేషధనమును వెచ్చించి ఆ దేవాలయమును పునరుద్ధరించిరి. పాఠశాలా భవననిర్మాణములకు దేవాలయప్రతిష్ఠలకు జీర్ణదేవాలయోద్ధరణములకు వసతిగృహ నిర్మాణములకు వివాహాదిశుభకార్యములకు పంతులుగారెంతసొమ్ము నొసంగిరో తెలియదు. వ్యాపకములవంక పంతులు గడించిన ధనమపారము. కవిపార్శ్వభాగముల కొరకు ముద్రాక్షరశాలనే యొసంగివైచిరి.

వీరు చేతితో వ్రాయు మొదలైన ధనము వీరి కచ్చేరీ కాతాలలో నిక్కచ్చిగ ఖర్చు వ్రాయబడినది. చిత్రగుప్తునిచిట్టాలో వీరి ఖాతాకది జమకట్టబడినది. విదేశపత్రికాల లక్షణ మిచ్చినొసగవా. ఇక్కడి బ్యాంకులోనిచ్చి ఇంగ్లాండు అమెరికా బ్యాంకులలోనుండి తెప్పించుకొనుట విదేశ మాత్రలకులను సహాయము గొనుట. ఈ వ్యాపారమున్నత్రయము భాగముగా తెలిసిన పల తనయులుగా కానిచ్చిన సొమ్ములకూడా వచ్చినవి. ఈ విధముగానే వీరిని విశ్వదాతయని మునుపు కీర్తించు చేసినది.

వీరు దాతలగుటకు పెక్కు కారణములుగలవు. మా మాటమున కొడిచ్చుట, విసుగుదలపై వదిలించుకొనుటకై యిచ్చుట, కోపమువచ్చి యిచ్చుట మొదలగు పెక్కు లక్షణములతో గూడిన కారణములు గలిగి దాతగా చేయబడుదురు. ఇట్టి వీరికి దాతృత్వము లవాటైపోయినది. పెక్కుండ్రు దాతృత్వము చిత్రకళగ నుపయోగింతురు. పంతులుగారు

దాతృత్వమును చిత్రించవలె సత్కృతుగాగాక నిత్యజీవితము లోనిదే పరమార్థమన్నట్లుపయోగించిరి.

ఆంధ్రోద్యమము.

పంతులుగారాంధ్రోద్యమమువిషయములో మంచి శ్రద్ధకలిగి పనిచేయుచు వచ్చిరి. వీరు పనిచేయుటయే గాదు. వీరాంధ్రోద్యమమునకు ప్రారంభకులనికూడ జెప్పవచ్చును. వీరిప్రథమసంవత్సరాదిసంచికలో "ఆంధ్రులు 2 కోట్లకుపైగా గలరు. వీరన్నిరాష్ట్రములందును వ్యాపించియున్నారు. వీరల నందఱ నేకీభావులుగ జేయుట కాంధ్రభాషకు శక్తిసామర్థ్యములు గలవు. ఆంధ్రులు మిగిలిన హైందవులవలె వర్ధిల్లుచున్నారనుట నిర్వివాదాంశము. కాని వంగ మహారాష్ట్ర ఘూర్జర ద్రావిడాది దేశీయులచే దమజనబాహుళ్యమునకు దగినటు లభివృద్ధి చెందుచున్నట్లు తోపదు. ద్రావిడులును మహారాష్ట్రులును ఘూర్జరులును నాంధ్రులకంటె సంఖ్యాబాహుళ్యమున దక్కువగనున్నను శక్తిసామర్థ్యములం దాంధ్రులను మించియున్నారు. దీనికి ముఖ్యకారణము వారివిద్యాభివృద్ధి. తెలుగు దేశమునందు దక్షిణదేశమునకంటె గళాశాలలును, పాఠశాలలును దక్కువగ నున్నవి. చెన్నపురియందు దేశీయులచే బ్రచురింపబడుచున్న ఆంగ్లేయ దైనిక వార్తాపత్రికలు మూడును నాంధ్రేతరులచే బ్రచురింపబడుచున్నవి" అని వ్రాసియున్నారు. దీనినిబట్టి యాంధ్రరాష్ట్రావశ్యకతనుగూర్చి వీరు తెలిసికొని యాయుద్యమమునకు దారితీసినవారిలో ముఖ్యులని చెప్ప

వచ్చెను. వీరిసదాశయముల గుర్తించియే వీరి నాంధ్రులు 1919 సంవత్సరమున గుంటూరులోని ప్రత్యేకాంధ్రమహాసభ కధ్యక్షులుగా నెన్నుకొనిరి. 1934 సంవత్సరమున [illegible] జరి గిన మహాంధ్రమహాసభయందు వీరికి దేశోద్ధారకబిరుదము నిచ్చిరి. 8 సెప్టెంబరు 1929 సం॥రమున వీరి నాంధ్రులందఱు కలిసి సన్మానించిరి.

పంతులుగారు హిందూస్థాన్ బ్యాంకి స్థాపకులలో నొకరు. దానికి డైరెక్టరుగాగూడ నుండి పనిచేసిరి. అబ్యాంకికి మూలాధారమే పంతులుగారని కొందరు పెద్దలు చెప్పుదురు.

వీరి గ్రంథప్రకటనము.

వీరు బహువిధగ్రంథముల జదివిరి. పెక్కింటికి పీఠికలు వ్రాసిరి. వీరిగ్రంథములలో నాంధ్రవిజ్ఞానసర్వస్వ ముత్తమమైనది. [illegible] గ్రంథములు ప్రకటించిరి. [illegible] గ్రంథము. [illegible] సంస్కృత [illegible] ప్రతులు [illegible] 20,000 [illegible] గ్రంథములు [illegible] ప్రకటించిరి. పాల్కురికి సోమనాథుని [illegible] పండితారాధ్యచరిత్రమును, బసవపురాణమును వీరు చక్కగ పరిశీలించి ముద్రించి ప్రకటించియుండిరి. ప్రతిసంవత్సరమున సుమారు 200 పేజీల గ్రంథము నొకదాని [illegible] బహువిధచిత్రములతో ప్రకటించుచున్నారు. [illegible] [illegible] [illegible] పంతులుగారి

దేశభక్తియేగాక దైవభక్తికూడ బరిపూర్ణముగ గలదు. వీరికి భగవద్గీతలు నిత్యపఠనీయగ్రంథము. అర్జునునకు ధర్మసందేహ ముద్భవించినపుడు శ్రీకృష్ణుడు చెప్పిన వాక్యములే భగవద్గీతలు. సారవంతములు. ఉపనిషదర్థభూయిష్ఠములు. సాధారణుల కవి యగ్రాహ్యములు. అందుచే నాగీతలకు ప్రత్యేక వ్యాఖ్యానములు బయలుదేరినవి. ఈవ్యాఖ్యానకర్తలలో ముఖ్యులు శ్రీశంకర భగవత్పాదులవారు. వీ రద్వైతపరముగ గీతాభాష్యమును రచించిరి. పిదప శ్రీరామానుజాచార్యులవారు విశిష్టాద్వైతపరముగ భాష్యమును రచించిరి. వీరిపిదప మధ్వాచార్యులుగారు ద్వైతపరముగ భాష్యమును రచించిరి. కడపట శ్రీబాలగంగాధరతిలక్ మహాశయుడు లోకమాన్య గీతాభాష్యమును రచించెను. పంతులుగారుకూడ వేఱొక భాష్యమును వ్రాసి ప్రకటించిరి. మహాసముద్రము పాల్గొ చిత్తజలము నొసంగిన శ్రీ భగవత్ప్రసాదమైన గీతాభాష్యకర్త బుద్ధిగా కృష్ణుని గ్రహించిన గలిగినగాని దానిసారమునే తెలిసికొనుచుందురు. ఈగ్రంథరచనములున్ను పంతులుగారి దైవభక్తి దేశభక్త్యాదుల ద్యోతకము లగుచున్నవి.

బె జ వా డ.

చాలకాలముక్రిందట పంతులుగారు బెజవాడయందు నివాస మేర్పరచుకొన దలచిరి. ఒక్క నివాసమేగాదు. ఆంధ్ర పత్రికను మద్రాసునుండి మార్చవలెననికూడ వారు తలంచుకొనిరి. ఇందులకు గారణము ఆంధ్రరాష్ట్రమునకు బెజవాడ ముఖ్యపట్టణమగునని వారికి నమ్మిక యుండెను. పంతులుగా

యాంధ్రరాష్ట్రోద్యమమునకు జేయుచున్న కృషికి ఫలితముగా బెజవాడ రాజధాని యగునని తెలిపెను. మద్రాసులోనున్న సౌకర్యములన్నియు బెజవాడ యందున్న గాని పత్రికను ముద్రింపించుటకు అవకాశము లేదు. ఆనాడే బంధువులును వార్తా సంఘమువారిని ప్రశ్నింపగా వారు బెజవాడలో నొక ప్రత్యేక కార్యాలయమును బెట్టి పంతులుగారికి వార్తల నందజేయుట కంగీకరించిరి. ఆకారణమున పంతులుగారు బెజవాడలో భవననిర్మాణమునకు ప్రారంభించిరి. వారి కొక వసతిగృహము, పత్రికాలయమున కొక ప్రత్యేక భవనము కట్టిరి. దీనికి వేలాదిగ ఖర్చైనది. తరువాత వార్తాసంఘమువారు ప్రత్యేక కార్యాలయమును బెట్టి వార్తలనందజేయుట కవకాశముండదని తెల్పుటచే పంతులుగారా యుద్యమమును విరమించుకొనిరి. వసతిగృహమున వారే కాపుర ముండుటకును, నొకభవనమును దుర్గ కళామందిరమునకు బాడుగకును నిశ్చయించుకొని యుపయోగించిరి. ఆవసతిగృహమునందే తమ కూతునకు ౨౬-౫-1928 సంవత్సరము తేదీని మహోత్సవముగ నెనుబదివేలు వెచ్చించి వివాహము గావించిరి.

శ్రీ బాగు.

శ్రీ బాగుభవనము మద్రాసులో మైలపూరునందు లజ్ చర్చిరోడ్డులో పంతులుగారి వసతిగృహము. ఈభవనము కొన్ని యెకరముల స్థలములో గట్టబడిన విశాలమగు రమ్యమైన దివ్యభవనము. ఈభవన మాంధ్రరాష్ట్రోద్యమమునకు మిక్కిలి మైత్రి

తమ మూలస్థానమై యలరారిన దగుట చరిత్రాత్మకత కలిగిన యలరారినది. ఈ భవనములో నాంధ్రరాష్ట్ర సమావేశములు పెక్కులు పరిష్కరింపబడినవి. సర్కారాంధ్రులకును, రాయలసీమాంధ్రులకును అభిప్రాయభేదము లేర్పడగా సంధి కుదిరెను. ఇందులకు సాక్ష్యము సర్కారాంధ్రులు ... రాయలసీమాంధ్రులు ... వారు. రాయలసీమవారు సర్కారాంధ్రుల్ని సందేహముతో ప్రజ్ఞయా జూచుచున్నారు. ఆంధ్రమహాసభలోని వివాదములు సమసిపోయి నవి. ఇట్టి వివాదము రాష్ట్రసిద్ధికి ప్రతిబంధకమని సర్కారాం ధ్రులు గ్రహించిరి. సఖ్యమునకు విజ్ఞప్తి నొనర్చి సాధించిరి. అదియే శ్రీబాగుపాక్టు ప్రఖ్యాతము.

వీరి యాస్తులు

అమృతాంజనము, ఆంధ్రపత్రిక తంబుచెట్టి వీథిలోని యాంధ్రపత్రికాలయమును, బెజవాడలో నున్న దుర్గాకళామందిరమును, మద్రాసులోని శ్రీబాగుభవనమును, కృష్ణా వెన్ను గరిశెపూడి మొదలగు గ్రామములలో విశేషముగా వ్యవసాయభూమి కలదు. కూనూరులో విశాలమగు మేడ యొకటి గలదు.

ముగింపు

శ్రీ నాగేశ్వరరావుపంతులుగా రాంధ్రులలో నొక యదృష్టవంతుడు. దయాంతఃకరణుడు. పంతులుగారి నెఱుగని వా రాంధ్రులలో లేరు. ఆంధ్రదినపత్రిక వలననో, అమృతాం

జనములవలననో ప్రతియాంధ్రుఁడు దాసూర్తిని కలిసికొనియే యుం డును. వారియొక్క ఔదార్యము. ఎన్నో విధములుగ ... ప్రతి యాంధ్రునకు స్మరణీయ ... ఉండును.

పత్రికలయందు ... నేను ... వ్రాసిన ... నిష్పక్షపాతముగ ... వారిని సంప్రదించుచుం డినవాఁడను. నాకు నాయెడగల వాత్సల్యము ... నాకు సాహిత్య విషయములయందు అభిరుచి యుండుట వారికి తెలియును. నా వ్యాసములు శుభావళి యందు ప్రకటించుకొనుట కవకాశ మొసంగిరి. వారి యనుగ్రహమువలన భారతిలో నా కనేకసంవత్స రములనుండి సాహిత్య వ్యాసములు ప్రకటింపఁబడినవి. పండితులు గాని వివేకులుగాని "మీ వ్యాసములు నేను ... చదువు చున్నాను. మిక్కిలి సంతోషించుచున్నాను. మీ వ్యాసములు గ్రంథరూపమున వెలువరింపుఁడు." అని తెల్పినారు.

ఆంధ్రదేశోద్ధారకకృత్యములు అనేకములు వీరు చేసియుం డుటచే వీరికి దేశోద్ధారకబిరుదమును 1922 సం॥రమున నాంధ్ర మహాసభ యొసగినది. సిరిపితరణమునకు గాంధిమహాత్ముఁడు విశ్వదాతయను బిరుదము నిచ్చెను. ఆంధ్రవిశ్వ విద్యాలయము వారు వీరిపాండితికి కళాప్రపూర్ణబిరుదమును 2-12-1937 సం॥రమున నొసంగిరి. వీరినామాంకితముగ మాంబళమున నొకవీధి నిర్మింపబడినది. జయపురాధీశ్వరులు వీరిచిత్రమును బహిరంగపఱచిరి.

1897 సం॥ నుండియు పంతులుగారు రాజయక్ష్మ వలన బాధపడిరి. వృద్ధాప్యములకు సహజముగా వచ్చు నీ వ్యాధి వలన గడచిన పిదప బలహీనులగుట వలన సుఖము లేదు. ది 11-4-1938 సం॥రం బహుధాన్య నామ సంవత్సర చైత్రశుద్ధ ద్వాదశీ సోమవారము మధ్యాహ్నము 2½ గంట లకు పంతులుగారు లింగైక్యమును పొందిరి. నాడు నేను మదరాసులో నుండుట తటస్థించినది. 12-4-1938 నాడు వారి భౌతిక దేహమును జూచుటకై మిత్రులు బంధుగులు మొదలగువారు వారిని కడసారి గాంచిరి. నేనుకూడ పోయి తిని. వారిని జూచి వచ్చుటయేగాక వారి భౌతిక శరీరమును మోయువారిలలో నే నొకడనై యుంటిని. శ్మశానవాటికకు పోవు యుగువలె కచ్చుటనే యుండ పశ్చాత్ శ్రీ నాగేశ్వరరావుగారు బయలుదేరి ఒకరు జేసికొంటిరి. పరమేశ్వరుడు వారి యాత్మకు శాంతి నొసంగుగాక.

ఆంధ్రుని సంతాపము.

ఈదుర్వార్త చెవిని బడినది సరిగా మధ్యాహ్నము గంటలకు వార్త వినినపుడేగాదు, అక్కడికిపోయి చూచినపుడుకూడ బంతులుగారి మరణమును శంకింప వలసివచ్చినది.

డెబ్బదియేండ్ల వయసుమునలియైనను, రెండేండ్లనుండియు ననారోగ్యపీడితుడైనను, వారిముఖము వసివాడలేదు. చెప్ప లేని భావుకత్వమును, పరమాశయములను జీర్ణించుకొనిన దివ్య కళ తాండవించుచున్నది.

ఏమియున్నది? అంతయు నైనది. ఆంధ్రభాను డస్తమించినాడు. ఆంధ్రసాహిత్యక్షేత్రమునకు కఱవు పట్టినది.

ఎంత బిగబట్టుకొనినను తల్లియు తండ్రియు చనిపోయిననాడుకూడ నేడుపురాని నాకు ఎందులకో యప్రయత్నముగ నశ్రుకణములు రాలిపడినవి.

పెద్దలు, పిన్నలు, స్త్రీలు, పురుషులు, మంత్రులు, జవానులు, అందఱును వచ్చిరి.

కంట నీరు పెట్టనివాడు కాన రాలేదు.

అంధులు అఱవలునుగూడ—

ఈ పిడుగువంటివార్త తెలియగనే యాంధ్రదేశమే కాదు యావద్భారతదేశముగూడ దల్లడిల్లిపోయినది.

అవతారపురుషుడగు పంతులుగారి యస్తమయముతో లోకమహాజ్యోతి చల్లారినది.

ఒక కల్పవృక్షము కూలిపోయినది.

ఒక మధురకోమలస్వర్ణసుమము రాలిపోయినది.

ఒక దాక్షిణ్యప్రకాశనక్షత్ర మంతర్ధాన మొందినది.

ఆంధ్రసాహిత్యాకాశము అంధకారావృతమైనది.

పద్యము.

శా. శ్రీకల్యాణిని బుట్టి స్వత్తరచనాశృంగారియై శృంగగ
ణ్యాలింజానము పున్వలో బ్రణవనాదంబౌ వృషస్వాము
యుణ్ । గాశీనాథుని వంగడంబునను వంక ల్లేని జాబిల్లి నా
నేశాఖ్యాంబు నుహాస్సులో గొనెడుగా కెంతేఘృణావీణయై.

—విశ్వనాథ.

ఒక మాట

విద్య నిగూఢగుప్తమగు విత్తము. ఇట్టివిద్యను బొందిన మానవుడు సర్వత్ర పూజ్యుడు. మహైశ్వర్యసంపన్నుని మనస్తాపము, చోరభయము, ధనాభిమానము నిజమైన విద్యాసంపన్నున కుండవు. మేధావికి ధనముకన్న విద్యయే ప్రధానము.

మేధావి వ్యక్తిత్వము వేఱు. ధనికుని వ్యక్తిత్వము వేఱు. మేధావివ్యక్తి ఆధ్యాత్మికసంబంధమగు వ్యక్తిమహాత్మ్యము [illegible] శోభించుచుండును. ధనసంపద [illegible] వ్యక్తి [illegible] [illegible]

మేధావి [illegible] పొందవచ్చును. ధనా[illegible] వచ్చును. అంతమాత్రమున [illegible] మేధావి. [illegible]...



డాక్టరు: పట్టాభి

౩

డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య

మేధావి.

డాక్టరు పట్టాభి గుండుగొలను వాస్తవ్యుడు. ఈగుండుగొలను పశ్చిమగోదావరిజిల్లాలో యేలూరుతాలూకాలోని ఒక పల్లెటూరిగ్రామము. ఈతడీగ్రామమునందు బాల్యములో నుండెడివాడు. ఈతనితండ్రిగారు గ్రామకరణము. మంచిపలుకుబడి గలిగి యుండెడివాడట. చిన్నతనమునందు కొలదిసంవత్సరములుమాత్రమే ప్రాథమికవిద్యనతడు గుండుగొలనులో చదువుకొనెను. పిదప యేలూరులోను బందరులోను విద్య నభ్యసించెను. పట్టపరీక్షలు మద్రాసులో జదివి యుత్తీర్ణుడయ్యెను. వైద్యవిద్యయందుగూడ నచ్చటనే యుత్తీర్ణుడై బందరు జేరుకొని యచ్చట స్వతంత్రవృత్తి నెలకొల్పుకొని యుండెను. ఈత[illegible] [illegible] [illegible] నగుచు.

ఈతని బాల్యము.

డాక్టరు పట్టాభి మొదట విశేషభాగ్యవంతుడు గాడు. గుండుగొలనునందే కరణీకములో కాలక్షేపము చేయుచు స్వల్పజీతముతో సంతుష్టినంది కుటుంబపోషణము చేసికొనుచు గౌరవప్రవృత్తులతో జీవితమును గడపుకొనుచున్న యొకసామాన్యగృహస్థుని యింటబుట్టిన పట్టాభి సమయోచితకష్టముల ననుభవించుచు శ్రమ నొందుటకు సంకోచింపక శ్రద్ధతో చదువు

కొని వృద్ధిలోనికి వచ్చియున్నాడు. బాల్యమందు కష్టనిష్ఠురము లనుభవించినవారు వయసు వచ్చినపిదప భాగ్యవంతులై పేరు ప్రఖ్యాతుల గడించుకొనుట లోకసామాన్యవిషయము. నరస రేబూహలో చదువుకొనుచున్నప్పుడు విశేషమైన వస్త్రాలు లేక పోవుటచే కష్టపడి యుదుకుకొనుచు కాలక్షేపము చేసితినని పట్టాభి మిత్రులతో చెప్పినట్లు మిత్రుడు నిడదవోలు వెంకట్రావు పట్టాభినిగూర్చి వ్రాసియున్నాడు. పట్టాభి శ్రమనొందుచున్నను నాతని సునిశితబుద్ధిమాత్రము మొక్కవోలేదు. కష్టపరంపరలచే సాన పెట్టబడి ప్రకాశించిన బుద్ధి మంచి వాడి గలిగి ప్రకాశించును. బాల్యదశలో మహైశ్వర్యవంతులై గుఱ్ఱపుబండ్లలోను మోటారులలోను పాఠశాలలకు బోయి విద్య నభ్యసించిన వారు మహామేధావులుమాత్రము గాజాలక భోగలాలసులై జీవితముల పాడొనర్చుకొనుచుందురు. పట్టాభి మొదటినుండి [illegible] చేసినవాడు. [illegible] లో చేసినవాడు కాకపోవుటచే [illegible] చదువు [illegible] మొదటితరగతిలో [illegible] తన్మూలమున వచ్చిన ధనముతో పైతరగతులలో ప్రవేశించి చదువుకొనుచు నభివృద్ధి లోనికి వచ్చియున్నాడు.

ఏలూరునందలి పరీక్షలలో నుత్తీర్ణుడై [illegible] చదువుకొనుట కవకాశము లేకపోవుటచే బందరున కేగి యచ్చట నోబుల్ కాలేజిలో పైతరగతులయందు ప్రవేశించి రఘుపతి వెంకటరత్నముగారి యొద్ద చదువుటకు మొదలిడెను.

ఆవిద్యార్థ్యాకాంక్షలను నాయకుడుగారు పట్టాభియందు ప్రత్యే
కాభిమానము జూపి పూరింపజేసినా రట. నాయకుడుగారు
పంచె కట్టుకొని [illegible] సంచి యుపన్యాసకుడు. విద్యార్థుల
యందు ఎక్కువగ శ్రద్ధయుంచి పాఠములు సరిగాను విద్య
గఱపుచుండెడివారట. ఇది సాయంకాలములో నొక ప్రత్యేకలక్ష
ణము. ఇట్టి ప్రత్యేకలక్షణములు గల నాయకుడుగారు విద్యార్థుల
నభిమానముతో జూచుచున్నప్పుడు మేధావియై శ్రద్ధాళువై
చదువుకొనుచు వచ్చిన పట్టాభిపై ప్రత్యేకాభిమాన ముంచుట
వింత గాదు. ఇట్టిది లేకుండిన వింతగ నుండును. 1896–97
సంవత్సరములలో ఎఫ్. ఏ. పరీక్షయందు ప్రథమశ్రేణిలో
నుత్తీర్ణుడై సెంగరాజు సుబ్బారావుగారి స్కాలర్షిప్పువల్ల
మద్రాసు క్రిస్టియను కాలేజిలో బి. ఏ. చదువుటకై వెళ్ళెను.

ఈతడు చిన్ననాటనుండియు నుపన్యసించుటకే మంచి వాక్ప్రౌ
ఢిమ గలిగి యుండెడివాడు. తర్కవితర్కములలో నందెవేసిన
చేయి. హిందీ, ఉర్దూభాషలు ఆంధ్రాంగ్లభాషలు నతనిహస్తా
గ్రమందు తాండవ మాడుచుండును. ఈ నాల్గుభాషలలో
నొకమాదిరిగా నుపన్యసింపగల శక్తివంతుడు. పట్టాభి తెలు
గున నుపన్యసించునపుడు పదములకై తడవుకొనుట సమయ
స్ఫూర్తి లేకుండుట మొదలగు లోపములు లేవు. ఎట్టివా రెదు
రుగ నిల్చినను వారిని తనమాటలపటిమచే శక్తిసామర్థ్యము
లచే నోడించును. సమయస్ఫూర్తి తొణుకులాడుచుండును.
హాస్యోక్తులు, జాతీయములు తమంత తాము వచ్చి యతనికడ

మున్నచోట దొరలుచుండుటచే నెవటివానిని చిన్నచేసి జీర్ణోస్త్ర యనిపింపగలమహాసామర్థ్యముగలవాడు మనపట్టాభి. ఇట్లనూరి తేరిన యుపన్యాసకుని లక్షణములు పట్టాభిలో చిన్నతనమునుండియు ద్యోతక మగుచుండెను. పట్టాభి పట్టి మహావేశపూరితుడగు నుపన్యాసకుడు కాడు. వానిలో నావేశము తక్కువ. ఆర్థిక శాస్త్రవేత్త కావేశ ముండదు. అన్నివిషయములు సావకాశముగ చక్కగ విమర్శనపూర్వకముగ ముందు వెనుకలకు బేరీజులు వేసికొనుచు చెప్పవలసినవానిని వదలిపెట్టకుండ నుపన్యసించుట నవసరమైనది. చెప్పకుండ నిట్టియుత్సాహముతో నావేశముతో నొడలు మరచి పిచ్చిలాడునట్టుగా గొంతుచించి కాళ్లు ఱుంకపాములు చేసివిధముగ నుపన్యసించువన్నటే యుపన్యాసకుని యుపన్యాసము రక్తికట్టును. సభ్యులానందింతురు. ఉపన్యాసములవలని ప్రయోజనము కావలెనన్న. ఇట్టి యుపన్యాసములే వినవలయునను కుతూహలము ప్రజలకు గలుగుచుండును. అట్టి యారితేరిన రూపాయకు పదియారణాలు విలువగల యుపన్యాసకుడు మనపట్టాభి. ఇట్టి యుపన్యాసకుడుగ పట్టాభి విద్యార్థిదశనుండియు వన్నెకెక్కినాడు.

పైవిద్యాభ్యాసము

పట్టాభి క్రిస్టియన్ కాలేజీలో బి. ఏ. యం. మద్రాసుది యం. బి. సి. యం. పదవి యందు విజయమునొందెను. తరువాత చదివినది వైద్యము. అభిమానవిద్యలు చరిత్రము, రాజనీతి, అర్థశాస్త్రములు. వైద్యవిద్యయందు [illegible]

దేశచరిత్రయం [illegible] [illegible] కలిగియుండుట సంభవించుచున్నది. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గారి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] Rise of the christian Power in India [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గ్రంథముగా వారించి ప్రకటించి [illegible] [illegible] [illegible]. [illegible] శాఖలో [illegible] [illegible] [illegible] [illegible] తుల్లె మహాత్ములై [illegible] [illegible] కారాగారముల [illegible] [illegible] [illegible] [illegible] వల గాంధిగారు. జాతీయోద్యమము [illegible] మొదటినిలుపునకు [illegible] [illegible]. [illegible] వారిలో కంటె విద్యాధికులు [illegible] [illegible] జాతీయనాయకులలో కనబడును. ఇట్టి వైద్యులసంఖ్యలోని వారే పట్టాభి.

వి వా హ ము

కాకినాడ కాపురస్తులును, మంచి న్యాయవాదులును, గౌరవనీయులగు కుటుంబమునకు చెందినవారును నగు గంజాం

మున్నచోట పోరాటములు చేయుటచే నట్టి వానిని చిత్రముచేసి చతోస్త్ర
మనిపించగల యుపన్యాసములుగలవాడు మన పట్టాభి. ఇట్లుగా మాట
లాడిన యుపన్యాసకుని బోధనలు పట్టాభిలో చిన్ననాటనుండియు
నీయము ద్రోహికి మనసులు ... పట్టాభి పట్టి ...
డిగు యుపన్యాసకుడు కాడు. నాటిలో ... తరువాత.
ఆర్థిక శాస్త్ర కార్యక్రమ ... ... సా
కాశముగ చక్కగా విద్యాప్రాప్తముగ ... ...
బేరీజు వేసి ... చెప్పగలిగినవానికి వదలివేయకుండ నుప
న్యసించుచు ... చెప్పకుండ శక్తి యుత్సాహముతో
నానేకములైన ... ... గా ...
భాష్య ... సన్యాసింపవచ్చునే యుప
న్యాసకుని యుపన్యాసము ... సభ్యులానందింతురు.
ఉపన్యాసమువలన ప్రయోజనము కాన్పించును. ఇట్టి యుప
న్యాసములే ... కుతూహలము ప్రజలకు గలుగు
చుండును. ఇట్టి ... రూపాయకు పదియాణాలు
విలువగల యుపన్యాసకుడు మన పట్టాభి. ఇట్టి యుపన్యాసకుడుగ
పట్టాభి విద్యార్థిదశనుండియు వన్నె కెక్కినాడు.

వీని విద్యాభ్యాసము

పట్టాభి క్రిస్టియన్ కాలేజీలో బి. ఏ. యం దుత్తీర్ణుడై యురి. బి. యస్. పరీక్షకు చదివి యందు విజయమునొందెను. ఈతడు చదివినది వైద్యము. అభిమానవిద్యలు మాత్రము దేశ చరిత్ర, ఆర్థిక శాస్త్రములు. వైద్యవిద్యయందు దారి తేరినవారు

దేశచరిత్రయం దసమాన పాండిత్యప్రకర్ష కలిగియుండుట చూచుచున్నాము. బి. డి. బాసు అను వంగదేశీయుడు, ఆం [illegible] వైద్యపరీక్షలలో నుత్తీర్ణుడై [illegible] [illegible] గూర్చి కలిగిన [illegible] నిజదేశమునకు తిరిగి వచ్చి వ్రాసిన Rise of the christian Pover in India అను హిందూదేశ చరిత్రమును నొకమహో త్కృష్టగ్రంథముగా నొసరించి ప్రకటించి దేశజనుల మన్ననలకు పాత్రుడైనాడు. ఆగ్రంథమును చదివినవారు 'బాసు' వైద్యు డని తలపరు. ఆత డింగ్లాండున కీగ్రంథమును రచించుటకే పోయియుండునని తలంచెడివారుకూడ గలరు. 'బాసు' యీ చరిత్రగ్రంథమును రచించినట్లు డాక్టరు పట్టాభి కొలది సంవత్సరముల నాటి కాంగ్రెసు చరిత్రను రచించి ప్రకటించెను. వైద్యశాఖలో పరిశ్రమచేయువారు పెక్కండ్రు దేశాభిమానపూరంతులై మహాత్యాగులై రాజకీయములలో ముందంజవేయుచు కారాగారముల కేగుటకు సంసిద్ధులైయుండుట దేశమునం దెల్లెడల గాంచగలము. జాతీయోద్యమము విజృంభించినప్పుడు మొదటిపిలుపునకు సమాధానమిచ్చువారు వైద్యులు. న్యాయవాదులకంటె విద్యార్థులకంటె వైద్యులసంఖ్య యెక్కుడుగ జాతీయనాయకులలో కనబడును. ఇట్టివైద్యులసంఖ్యలోనివాడే పట్టాభి.

వి వా హ ము

కాకినాడ కాపురస్తులును, మంచి న్యాయవాదులును, గౌరవనీయమగు కుటుంబమునకు చెందినవారును నగు [illegible]

వెంకటరత్నము పంతులుగారికి పుత్రికాసంతానమేగాని పుత్ర సంతానము లేదు. ఈ వెంకటరత్నము పంతులుగారు సుప్ర సిద్ధులగుచే [illegible] [illegible]. [illegible] కాకినాడలో [illegible] పెద్ద [illegible] ప్రకటించుచు [illegible] [illegible] గడించినవారు.

ఈ వెంకటరత్నము పంతులుగారు మంచి పలుకుబడి కలవారగుటచేతను న్యాయవాదవృత్తియందు బాగుగా రాణించినవారగుటచేతను, తమపుత్రికలను విద్యావంతులును ధనవంతులును నగువారికి నీయ సంకల్పించుకొని విశేషప్రయత్నముల జేసిరి. కాని వారికంత కాలము [illegible] కనబడలేదు. అనవసరముగ పెరుగుట [illegible] కాదని నిశ్చయించుకొని చెన్నపట్టణమునకు వెడలి వివిధకళాశాలలలోని విద్యార్థుల నరసి యరసి తుదకు క్రిస్టియను కాలేజీలో [illegible] బి. ఏ. చదువుచున్న పట్టాభిసీతారామయ్య మంచిచెడ్డలన్నియు నెఱిగి కొనిరి. ధనము లేకుండుట యొక లోపము కాదనియు విద్య కలయు గుణముండిన జాలునని యు నిశ్చయించుకొని వెంటనే పట్టాభికి తన కూతును నొసగి వివాహము చేయుటకు నిశ్చయించుకొని యీవార్త పట్టాభిగారి బంధుగుల కెఱుక పఱువ వారును నంగీకరించిరట. అప్పుడు కాకినాడలో గొప్పవైభవముతో వివాహము జరిగినది. పట్టాభి జీవితమున కిదియొక ముఖ్య [illegible] వచ్చినది. ఈ వివాహము మూలమున [illegible] [illegible]

వైద్యము.

పట్టాభి వైద్యవిద్యలో నుత్తీర్ణుడై బందరువచ్చి యచ్చట వైద్యమును వృత్తిగా జేసికొని జీవించుట కారంభించెను. వైద్యమునందు వాస్తవికము నిబ్బరముండుటచే సమర్థుడైన వైద్యుడని ప్రజలు వీరియం దాదరము జూపుచుండెడివారు. త్వరలోనే ధనము విరివిగ వచ్చుట ప్రారంభమైనది. అనుభవమును బట్టి మంచిమంచి కేసులనుబట్టి చికిత్సచేసి రోగులకు స్వస్థత చేకూర్చుచుండెడివారు. రోగనిదానములో పట్టాభి ప్రముఖుడని బందరులోని మిత్రులు చెప్పుచుందురు. వైద్యము వృత్తిగా పెట్టుకొనినను ధనార్జనకే జీవితపరమావధిగా పెట్టుకొనక, ఔదార్యమును జూపుచు కరుణార్ద్రహృదయుడని పేరునుపార్జించుకొనినారు. వైద్యులకు ముఖ్యముగ కావలసిన లక్షణముల [illegible] మంచి [illegible] [illegible] నీతిలో [illegible] చెప్పుచుండెడివారు. [illegible] పట్టాభి కూరలు [illegible] వంటశాలకు వచ్చుచుండువాడు. ముట్నూరి కృష్ణారావు, పట్టాభి, నాగేశ్వరరావుపంతులు, తిరుమలరావు మొదలగు ప్రముఖు లెందరో చేరుచుండెడివారు. వీరు పాఠశాలలో జేరి పట్టాభిని కృష్ణారావు విశేషము [illegible] వారు [illegible]యములను శ్రద్ధతో [illegible]చుండెడి

వారు. శ్రీ మహాత్ములవారి నిత్యోపన్యాసములు పనిటకు వచ్చిన సత్యాగ్రహులకు నిది యొక పాఠశాలయని సంతోషించెదరు. ఇట్టి సందర్భమున మహాత్ముని యొక్క ఉపదేశనే నిమిత్తముగ గొనుటకు దేనివోటు దొరకుట సత్యాగ్రహులు దీలకు గుర్తులో వుండారె కొనుచుండెడిది. ఈ యవకాశమును పోగొట్టుకొనక యుపయోగపఱచుకొన దలచినవారి కిదియొక విద్యాలయముగ నుండెను. ఆసమయమున రాయవెల్లూరు జైలులోనున్న రాజకీయఖైదీలు వీరిసాన్నిధ్యము లభించుటచే సద్వృత్తవంతులైరి.

జాతీయోద్యమములు

1906, 1907 సంవత్సరములలో వచ్చిన బంగాళాదేశ విభజనము మూలముగా బయలుదేరిన "వందేమాతరం" అలజడి దేశమంతటను వ్యాపించినది. ఈయుద్యమము ఆంధ్ర దేశమునందును వ్యాపించినది. ముఖ్యముగా రాజమండ్రి, కాకినాడ, మచిలీపట్నం, బెజవాడ, బందరు మొదలగు గ్రామములలో నీయుద్యమము బలమగు కొంత్యర్థమైనది. ప్రజలలో నొకవిధమగు నూతనచైతన్యమునుత్పాదించినది. దీనిపర్యవసానమున తాత్కాలికలాభ మేమియు లేకున్నను ప్రజలదృష్టిని దేశీయవస్తునిర్మాణమునకును జాతీయవిద్యావిని నేర్పఱచుటకును పురికొల్పినది. ఆకాలమునందే స్వదేశీమహోద్యమంబు విదేశవస్తు బహిష్కరణముకూడ ప్రారంభమైనవి. జాతీయవిద్యాలయములు [illegible] బయలుదేరినవి.

అట్లు బయలుదేరినవానిలో రాజమహేంద్రవరము నందును బందరునందును ప్రవర్ధమానమైనవి. ఈ రెంటింటిలోను బందరు జాతీయకళాశాల యభివృద్ధిలో నున్నది. అందులకు కారణము బందరు జాతీయకళాశాలకు కోపల్లె హనుమంతరావుపంతులు, డాక్టరుపట్టాభి, ముట్నూరి కృష్ణరావు, వల్లూరిసూర్యనారాయణ గార్లు, కలిసి యీయుద్యమమును లేవనెత్తి యీసంస్థజయప్రదముగ కొనసాగుటకు విశేషధనమును సమకూర్చి యానమకూర్చిన ధనమును జాగ్రత్తగ వినియోగపఱచుచు కళాశాలను సర్వవిధముల నభివృద్ధిలోనికి దీసికొని వచ్చుటయే. అందులో పట్టాభి కొన్నినాళ్ళు పాఠములు చెప్పుటకూడ తటస్థించినదని పెద్దలు చెప్పుదురు.

ఈ జాతీయోద్యమము మొదట విజృంభించినదిగాని యిది స్థిరమైనదిగా నిలిచి పోలేదు. వంగదేశమును విడదీసిన కొలదిసంవత్సరములకే యావిభజనమును రద్దుచేసి మరల నొకటిగ నొనర్చిరి. అందుచే నీబంగాళాసమస్య బంగాళముననే యంతరించినది. ఈయుద్యమమున పనిచేసిన యాంధ్రరాష్ట్రముమాత్ర మెదుగుపొడుగులు లేక యాకృతినే నిలిచిపోయినది. కాని దీనివలన దేశాభిమానులు కొందఱు ప్రతిమండలమునను లెక్కకు తేలిరి. అట్లు లెక్కతేలుట యటు ప్రభుత్వమునకు నిటు దేశమునకునుగూడ మంచిదైనది. ప్రభుత్వదృష్టిలో నీపని జేసినకొందఱను విరోధివర్గములో జేర్చుకొనుటయు, దేశాభిమానుల దృష్టిలో నాప్తవర్గములో జేర్చుకొనుటయు జరిగినది. ఈక్లిష్టపరిస్థితిలో తేలిన జాతీయాభిమాను లందఱు యావజ్జీవ

మును దేశాభిమానులుగనే నిలిచిపోయిరి. వారి యకలంక దేశభక్తి, నిష్కపట ప్రజాసేవ, నిర్మల స్వరాజ్యాభిమానము, ప్రజ కొఱకు స్వార్థత్యాగము నిలిచిపోవునది. మన స్వాతంత్ర్య చరిత్రలో నిల్చును.

స్థానిక పదవులు

పట్టాభికి స్థానిక పదవులన్న తలనొప్పి. పరదేశ ప్రభుత్వ మధికారములో నున్నంతకాలము మన మేస్థానములలో నుండినను, నిక్కమైన ప్రజాసేవ చేయజాలమని యాతని యభిప్రాయము. అందుచేతనే పట్టాభి గ్రామ, పురపాలక, జిల్లా సభలలోగాని కేంద్రశాసనసభలలోగాని ప్రవేశించలేదు. అట్లు ప్రవేశింపవలయుననిన ధనము లేక, తాహతు లేక, అవకాశము లేక అర్హత లేక మానలేదు. వానిపైనున్న హేయభావముచే నాతడా దరికిపోలేదు. అట్టి కోరిక యేనాడును లేదు. ఆ వాంఛ యాతనికి కలనైన కలుగలేదు. కాని మిత్రుల ప్రోత్సాహమున నాతడు బందరులో మున్సిపలు కౌన్సిలులో సభ్యుడుగ పనిచేసెను. ఆ సభలలో విశ్వాసముండి వెడలినవారి నాతడు వలదని వారింపలేదు. కాని యాతడు ప్రయత్న మెన్నడును జేయలేదు. ఆ పదవుల స్వీకరించి పనిచేయుచున్నవారికి కోరినప్పుడు సంకోచింపకుండ వారికి వలయు సాహాయ్యము నాతడు చేయుచు వచ్చెను. ప్రజాపక్షమున పనిచేయువారి కాతడిచ్చిన సాహాయ్య [illegible] రాజ్యాంగవిధానమును వదులుచున్న ప్రధాన

మంత్రికి వలె [illegible] [illegible]లు [illegible] [illegible]ను. ఆలోచనలు [illegible], [illegible] మొదటనే [illegible] చూపుచూ [illegible] [illegible] [illegible] ఉండెను. ఇంతేకాక [illegible] [illegible] చున్నారు [illegible] [illegible]లను. [illegible] ప్రతి [illegible] కములగు విషయములందే మొదలగుచుండువాడు గాని ప్రభుత్వమును స్వీకరించుట [illegible]యుండలేదు. ప్రజాసంస్థలలో గూడ నాతడు ఉద్యోగమేమియు నలంకరించినవాడు గాడు. ఎల్లజను సభలలో పాల్గొనుటచే నాతనిపని. కార్యములు సక్రమముగ జరుగుటయే నాతని ముఖ్యోద్దేశము. కాని యన్యాపదేశముపై నెక్కు [illegible] గ్రహించుట కాతడు ఇష్టపడడు. [illegible] వానివలన లాభముండదని నాతడు [illegible] వేసినట్లు చెప్పుచుండును. [illegible] శాసనసభ్యులకు చేసిన పనులనుగూర్చి మిత్రుడు [illegible] వెంకటరావు 23-7-44 ఆంధ్రపత్రికలో నీక్రిందివిధముగ వ్రాసియున్నాడు.

“రాష్ట్రీయవ్యవహార సంబంధములగు చట్టములు శాసనసభలో ప్రవేశపెట్టబడినప్పుడు వానిసంబంధమగు చర్చ యీ సభలలో సాగుచున్నప్పుడు వానికి సంబంధించిన విషయములన్నిటిని పూర్వాపరసందర్భములను క్రోడీకరించి వివరములతో [illegible]లతో సహా సమకూర్చుచూ ప్రజాప్రతినిధులగు శాసనసభ్యుల కందజేయు టాతనికి చాలకాలమునుండి పరిపా[illegible]నది. అప్పు డప్పు డప్పట్లో చెన్నపురి చట్టనిర్మా[illegible]

నుండిన గంజాం వెంకటరత్నం పంతులు, కృత్తివెంటి పేర్రాజు పంతులు, మోచెర్ల రామచంద్రరావు, శ్రీరాజా రొచ్చెర్లకోట వెంకట కృష్ణారావు బహద్దరు మొదలైన పెద్దలు తమవారసు లను బలపఱచుకొనుటకు కావలసిన సాధనసామగ్రిని పట్టి వచ్చినే పొందుచు అనేకముఖ్యవిషయములను తెలుపకుం డారంతే వారు.”

హోంరూలులీగు.

1917 సంవత్సరప్రారంభమందు వచ్చిన యానిబిసెంటు గారి హోంరూలులీగు విరిగి దేశమునంతను కలవరపఱచినది. ఈలీగుపనికూడ స్థిరమైనది కాకపోయినది. ఇదికూడ నొక తరంగమువలె వచ్చి కొన్నినెలలు దేశము నలజడిపెట్టి యంత రించినది. ఈయాందోళనమున పెద్దలైనవారు కొందఱే కలుగ జేసికొనుటచేతను ప్రజాసామాన్యములోనికి యీసంస్థ వ్యాపిం పక పోవుటచేతను త్వరలో నశించి పోయినది. ఈసంస్థలో గూడ మనపట్టాభి యభిరుచిని జూపించి పనిజేసినాడు. ఈతడు జేసినపనికి బెసెంటు సంతసించినది. కాని యెట్టివారు పనిచేసి నను ప్రయోజనముమాత్రము లేకపోయినది. ఈసంస్థ యెంత త్వరలో వ్యాప్తిలోనికి వచ్చినదో యంత త్వరలో నశించిపోయి నది. కాని యిట్టి చిన్నచిన్నసంస్థలు బయలుదేరి యొక్కలాభ ముమాత్రము కలుగజేసినవి. అదియేదన? అప్పటికి రానున్న కాంగ్రెసు మహాసంస్థకు సేవకులను నిర్మాణము చేసిపెట్టినవి. హోంరూలులీగు జాతీయోద్యమములలోని రెండవతరం

గము. ఈ 1917 వ సంవత్సరములో నాంధ్రరాష్ట్రోద్యమము తీవ్రరూపము దాల్చినది. పెక్కుసభలు జరుపబడినవి. రాష్ట్రమునందీసమస్య ప్రధానస్థానము నాక్రమించినది. ఈయుద్యమమును పురస్కరించుకొని పట్టాభి గొప్పసేవ చేసియున్నాడు. ఈయాంధ్రరాష్ట్రసమస్యలో కలుగజేసికొని పనిచేయుట కిదే ప్రారంభము. అప్పటినుండియు పలువినాయకత్వమున, కొంత వఱకు పనిసాగినది.

జన్మభూమి

పట్టాభి యొక్క యుపన్యాసకుడో యట్టి వ్రాతకాడు. అతని నిర్దుష్టమైన భాష పత్రికారచనమున కనుకూలమైనభాష. పెక్కుంద్రు విద్వాంసులచే నామోదింపబడినది. పట్టాభివ్రాతలన్నియు పత్రికాముఖమున వెలువడుచుండెడివి. ఈపత్రిక మచిలీ బందరునుండియే ప్రకటింపబడెడి యాంగ్లవారపత్రిక. ఇది మంచి చందాదారులసంఖ్య గలిగి వెలువడుచుండెడిది. పట్టాభిమూలమున నీజన్మభూమి దేశములో మంచిప్రచారము చేసినది. ఈజన్మభూమివలన పట్టాభి దేశములో మంచి ప్రచారములోనికి రాగలిగినాడు. బందరునుండి బయలుదేరిన రెండు వారపత్రికలు ప్రజాదరమును బడసి వర్ధిల్లుచుండెను. మొదటిది యాంగ్లపత్రిక. పట్టాభిగారి జన్మభూమి. రెండవది తెనుగు పత్రిక. ముట్నూరి కృష్ణరావుగారి కృష్ణాపత్రిక. బందరునుండి బయలుదేరిన యీరెండుపత్రికలు చేసిన ప్రజాసేవ యపారము. కృష్ణాపత్రిక ప్రజాసామాన్యమునకును జన్మభూమి విద్యాధికుల

నాటి నాయకులును కలిసి యీయుద్యమమునకు తోడుపడు టయేగాక నూతనోత్సాహముతో పెక్కండ్రు విద్యార్థులు విద్యార్థినులు జనసామాన్యముకూడ వచ్చి యీసంస్థను జయ ప్రదముగ నడిపింప గలిగిరి. ఈసమయమునందలి పట్టాభిసేవ యపారము. ఈసంస్థకై యీతడు చేసిన ప్రచారమునకు పరిమితిలేదు. వివిధపట్టణములకుబోయి ప్రబోధము గావించుచు సత్యాగ్రహోద్యమముసందలి లక్ష్యములను, లక్షణములను ప్రజానీకమునకు ప్రచారము గావించుచు, స్వరాజ్యోద్యమమునకు గాంధిగారి యాజ్ఞానుసారము కోటిరూపాయలనిధిని వసూలుచేయుట కీతడు పాటుపడెను. బహిష్కరణోద్యమమును గూర్చియు, అస్పృశ్యతానివారణమునుగూర్చియు, హిందూ మహమ్మదీయ సఖ్యతను గురించియు, ఖిలాఫత్ సమస్యను గూర్చియు, ఖద్దరుధారణమునుగూర్చియు, పెక్కుని యుపన్యాసముల నొసంగి యాంధ్రులను లేపిన రాష్ట్రనాయకులలో నీతడొకడు. ఈప్రచారమును విశేషముగా సాగించినవాడు ....సింహుడుగాను ... ... గావించుటయేగాక గాంధీగారి ముఖ్యస్నేహితులలో నొకడయి క్లిష్టపరిస్థితులలోగూడ గాంధీగారికి చేదోడు వాదోడుగ నుండి యాయన మన్ననకు పాత్రుడగుచుండెడివాడు. గాంధీ, గీతలకు భాష్యకర్తలలో శంకరులంతటివాడు. గాంధీయుద్యమమున కాంధ్రరాష్ట్రములో నీత డూతకోల. గాంధీగారి యభిప్రాయములకు భావములకు దర్పణము. గాంధీగారి నూతన షష్ఠ్యబ్దపూర్త్యుత్సవమున కీతడు కోవెల,

గాంధీగారి యుద్యమాభిప్రాయమును నీతడు తు. చ. తప్పకుండ గ్రహింపగలిగి యాచరించుచుండువాడు. ప్రప్రథమమున నీయుద్యమమునం దీతని కెట్టి యభిప్రాయ మున్నదో యీనాడుకూడ నట్టియభిప్రాయమే కలదు. ఈత డభిప్రాయములు మార్చుకొనని రాజకీయవేత్త. శాసనసభాప్రవేశాదులందు మొదట నమ్మకము లేనట్లె యీనాడును నమ్మకము లేదు. ఆశాసనసభాప్రవేశమువలన దేశోపయోగకృత్యములు చేయ లేమనియు, ప్రభుత్వ మందుల కష్ట తగులుచుండుననియు, గవర్నర్లు, గవర్నరుజనరలు వానిని తమకుగల ప్రత్యేకమైన "వీటో" పవరువల్ల నష్టతగిలి భగ్నముచేయుదురనియు వానినమ్మకము. ఈనమ్మక మట్లే వట్టినమ్మకమువలె మిగిలిపోలేదు. 1937 సం॥రమున నెన్నికలు జరిగినపు డీత డేస్థానమునకును నిలువకుండెను. ప్రయోజన మున్నదనుకొని ప్రవేశించినవారును ప్రయోజనములేదని ప్రవేశింపనివారును తుద కొక్కటే చేయగలిగిరి. దానిని 1940_41 సం॥ రమున వచ్చినవ్యక్తి సత్యాగ్రహము ఋజువుచేసినది. ప్రొఫెసర్లు, నోఫేంజర్లుకూడ చెఱకేగి శిక్ష యనుభవించుటయే చివరకు మిగిలిన ప్రయోజన మది యొక్కటియే.

మనపట్టాభి వ్యవహర్త యగుటచే కాంగ్రెసు ఉద్యమములో రూపాయలకు నణాలకు సంబంధించిన వ్యవహారమును తానే స్వయముగ నడపును. పట్టాభి విశేషపరిశ్రమచేసి యొక ఖద్దరునిలయము నఖిలభారత చరఖాసంఘమువారి కాంధ్రశా

ళిగ నిర్మాణముచేసి పనిచేయుట కారంభించెను. ఈ పరిశ్రమ యనిన వీనికి చాల నభిమానము.

ఆంధ్రులలో నింతటి తెలివైనవారు, ఇంతటి వ్యవసాయ లేదని చెప్పవలెను. ఈతని కున్నంత మేధాశక్తి ధీపటిమ వేఱొకళ్ళకి లేవు. వీనికి సహాకారోద్యమమునం దభినివేశము మెండు. ఆయుద్యమవిధానమునుగూర్చి యీతడు విశేషపరిశ్రమ చేసియున్నాడు. వర్తకములోని పశాకీతనమును తగ్గింపవలెనన్న సహాకారోద్యమముకంటె వేఱొకమార్గము లేదని వీని యభిప్రాయము. వ్యాపారసంస్థలవిషయములో పట్టాభికి కల ప్రత్యేకశ్రద్ధ వేఱొక్కరికిలేదు. సక్రమమైన పద్ధతులపై, న్యాయములైన లాభములతో, వ్యవహారము చేయవలెనన్న నొక్కసహాకారోద్యమమే. అట్టి యుద్యమవ్యాప్తికై పట్టాభి కృషి చేసియున్నాడు.

1928 సం॥ రంలో నీతడు కిలిస్ట్రిక్టి కాంగ్రెసునకు అధ్యక్షుడయ్యెను. ఈతడు కరాచీ వెళ్ళినప్పు డచ్చటిపౌరు లీతని కఖండసమ్మాన మొసంగిరి. ఈతడు కాంగ్రెసులో పనిచేయుట ప్రారంభించినప్పటినుండియు నితనికి ప్రజలసంస్థలలో పనిచేయుటయన్నవిశేషశ్రద్ధ యుండెడిది. అందుచే సంస్థానప్రజల హక్కులకై పోరాడెను. ఆసంస్థకీతడు చాలకాల మధ్యక్షుడుగ నుండెను. వీనియాజమాన్యమున పెక్కుతీర్మానములు గావింపబడినవి. ఈసంస్థానప్రజల నొక్కదృష్టిలోనికి తీసికొనివచ్చుటకు పట్టాభి మంచికృషి చేసియున్నాడు.

పట్టాభిగారి పత్రికాముఖములలో సంచితపాండిత్యము గలదని మొదటనే వ్రాసియున్నాము. ఆతఁడు మహోపన్యాసకుఁడుగాక మంచి రచయితకూడా యని వ్రాసియుంటిమి. Constitutions of the world అను రెండుభాగముల గ్రంథమును వ్రాసి ప్రకటించెను. The economic Conquest of India or the British Empire Ltd., Socialism and Gandhism అను రెండుగ్రంథముల వ్రాసి ప్రకటించెను. ముఖ్యమైన జాతీయమహాసభాచరిత్రమును వ్రాసి గాంధీగారి మన్ననలకు పాత్రుఁడైనాఁడు.

ఆంధ్రరాష్ట్రోద్యమము

వీరికి ఆంధ్రోద్యమమునం దభిమానము మెండని వ్రాసియుంటిని. ఈయుద్యమమునం దతఁడు 1917 సం॥ నుండియు పనిజేయుచుండెను. ఆంధ్రమహాసభలయందేమి యుపన్యాసములఁ జేయుచు ప్రజలకు రాష్ట్రావశ్యకతను బోధపఱచెను. మొట్టమొదట ఈయుద్యమము విషయములో (Armed Chair Poeir Poeiliciam) వలె ననగ సలహాదారునిగ పనిచేయుచు వచ్చినాడు. క్రమక్రమముగ నభినివేశము గలిగి పనిచేయ బ్రారంభించినాడు. ఈసంస్థలనుగూర్చి కొంత ప్రచారముకూడ చేసినాడు. పలుతావులనుండి యుపన్యాసాదికములచేతను, పత్రికలకు వ్యాసములమూలమునను మంచి ప్రబోధము గావించెను. హిందూదేశము భాషాప్రయుక్త రాష్ట్రములుగ మారవలెనని ప్రచారము గావించినవారిలో ముఖ్యు

మొదటివాడు పట్టాభి. ఇది కాంగ్రెస్సు సంస్థద్వారమున నాచరణలోనికి తెప్పించెను.

"రాష్ట్రనిర్మాణవిషయంలో భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణం అంగీకరింపబడవలసియున్నది. ప్రస్తుతం బ్రిటిషు ఇండియా పదకొండు రాష్ట్రాలుగా విభజింపబడింది. భాషా ప్రయుక్తంగా అవి విభజింపబడాలని కోరడంలో మేము ఆపదకొండుసంఖ్యను పన్నెండుగా పెంచుతున్నాము. భాషా ప్రయుక్తంగా రాష్ట్రాలు పునర్నిర్మాణాన్ని పొందుతే ఇప్పు డువున్న మదాసు బొంబాయి సెంట్రల్ ప్రావిన్సెస్ రాష్ట్రాలు పోతాయి. వానిస్థానంలో ఆంధ్ర, కర్ణాటక, తమిళ, కేరళ, మహారాష్ట్ర, గుజరాతురాష్ట్రాలు ఏర్పడతాయి. ◆ ◆ ◆ ◆ విజాతీయప్రభువులు ఇట్టి కలగాపులగపురాష్ట్రములు (చారిత్రక పురుషుడు విజయాన్ని కూర్చుకుంటూ వచ్చినతీరులో అవి యేర్పడ్డ రాష్ట్రములు) నిర్మాణములోని అవకతవకను సుల భంగా అర్థం చేసుకోలేరు. ఆంధ్రులు ఒకకోటీ యెనభై వేలు మదరాసురాష్ట్రంలోను, డెబ్భయి అయిదులక్షలు నైజాం సం స్థానంలోను విడివడి వున్నారు. ఒకభాష మాటాడే ప్రజల్ని ఒకే పరిపాలనావిధానంక్రిందకు తీసుకురావాలని మాకోరిక. ◆ ◆ ◆ ◆ ఆంధ్రరాష్ట్ర శీఘ్రనిర్మాణానికిగాను ఏర్పడబోయే ఆంధ్రరాష్ట్రానికిని మిగిలివుండే మదరాసురాజధానికిన్నీ మద రాసే జాయింటు రాజధానీనగరంగా వుండాలని సూచింప బడింది. ఇక్కడ బొంబాయి, ఢిల్లీకూడా ◆ ◆ ◆ ఉమ్మడిరిగా

భారతదేశం రాష్ట్రభాషాప్రయుక్తకంగా పునర్నిర్మాణాన్ని పొందాలి. పొందితేకాని భారతజాతీయత అభ్యుదయకమైన అభివృద్ధిని పొందలేదు'' అని పట్టాభి వ్రాసియున్నాడు. మరియు వీరు ''శాసనసభలలో రాష్ట్రభాషనే ఉపయోగించాలి. విద్యా విధానాన్ని రాష్ట్రభాషలో జరపాలి. కోర్టులలో రాష్ట్రభాషలో వ్యవహారాలు జరపాలి. కాబట్టి తక్షణమే భాషాప్రయుక్త రాష్ట్రవిభజన చేసితీరాలి'' అని చెప్పియున్నాడు. కాంగ్రెస్సు నం దీసూత్రము నంగీకరింపజేసి యున్నాడు.

ఆంధ్రులకు అరవలకు మద్రాసే రాజధాని.

తమిళ ఆంధ్రరాష్ట్రాలు రెంటింటికికూడా మదరాసు రాజధానిగా వుండడంలోని ఔచిత్యాన్ని, అవసరాన్ని, అనుకూల్యాన్ని, లాభాన్ని, ఉపయోగాన్ని వివరించుచు మదరాసు మహానగరాన్ని చీల్చి ఆంధ్ర తమిళ సోదరులకు క్షేమకరమైనది సరిహద్దని చెప్పినాడు. ఇట్టి విభాగానికి చారిత్రిక సాదృశ్యాలు కూడా చూపియున్నాడు. హంగేరీ రాజధానియైన బుడాపెస్టు బుడాఅనిపెస్టు అని పిలువబడే రెండునగరాలు సంపుటి. హౌరా కలకత్తాలు తిన్నవెల్లి పాలంకోటలు నదుల కవతల యివతల వున్నట్లే ఆంధ్ర తమిళ మద్రాసు మ్యునిసిపాలిటీలు కూము నదికి అవతల యివతల వుండవచ్చునని సూచించెను. ఇది వీరి ముఖ్యాభిప్రాయము. రాయలసీమవారికిని కోస్తాఆంధ్రులకు రాజీ కుదుర్చుటకై యీతడు శ్రీబాగుపాక్టును నిర్మించి యుభయులకు సామరస్యము కూర్చెను.

శ్రీబాగు పాక్టు

ఈపాక్టు 14-11-1937 సంవత్సరములో శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారి యింట్లో సర్కారాంధ్రులకును, రాయలసీమవాసాంధ్రులకును జరిగిన సంధిపత్రం. ఇందలి షరతులు:—

1. విశ్వవిద్యాలయము:—ఆంధ్రులలో వైజ్ఞానిక, సాంఘికైకమత్యములను పెంపొందించుటకును, వైజ్ఞానిక కేంద్రములను, ఆంధ్రదేశమున కంతకును ఉపయోగపడునట్లు చేయుటకును ఆంధ్రవిశ్వవిద్యాలయము వాల్తేరులో నొక కేంద్రమును అనంతపురములో నొక కేంద్రమును అభివృద్ధి పరుపవలెను. ఇతరకళాశాలలను, తత్సంబంధమగు విషయపరిజ్ఞానమున కనుకూలమగుచోట్ల నెలకొల్పవలెను.

2. నీటిపారుదల:—రాయలసీమ, నెల్లూరు జిల్లాలలో వ్యవసాయమును ఆర్థికసౌకర్యములును, కోస్తాజిల్లాలతో సరిసమానముగ శీఘ్రముగ నభివృద్ధి పొందుటకును, తుంగభద్ర, కృష్ణ, పెన్నానదుల నీటిపారుదల స్కీములవిషయములో పది సంవత్సరములవఱకుగాని, అవసరమునుబట్టి అంతకంటె యెక్కువకాలముగాని విశేషప్రాముఖ్యమిచ్చి పని చేయవలెను.

నీటిపంపకము విషయములో తగాదాలు కలిగినప్పుడు రాయలసీమ నెల్లూరుజిల్లాల అవసరములకు ప్రాముఖ్య మీయవలెను. ఈవిధానము నేటినుండియే ప్రభుత్వము అమలులోనికి తేవలెను.

3. శాసనసభ్యులు:— శాసనసభలలోని జనరల్ స్థానముల విభజనము జిల్లాలన్నియు సమానము లనుసూత్రముపై నాధారపడి యుండవలెను.

వేర్వేరు ప్రాంతములకు ప్రాముఖ్యము కలుగుటకై విశ్వవిద్యాలయము, రాష్ట్రముఖ్యపట్టణము, ప్రధానన్యాయస్థానము వేర్వేరు కేంద్రములందు నెలకొల్పబడవలెను. కాని అన్నియు నొకే కేంద్రమునం దుండరాదు.

కావున విశ్వవిద్యాలయము యథాస్థానములో నుండుట కంగీకరింపబడియు మిగిలిన ప్రధానన్యాయస్థానము, రాజధానికి వలయు మిగిలిన కార్యాలయములు, కోస్తాజిల్లాలలోను రాయలసీమలోను నుండుటకే నిర్ణయింపబడినవి. కాని యే యే కార్యస్థానము లెచ్చ టెచ్చట నుండవలె ననువిషయములో రాయలసీమవారే నిర్ణయించి యెన్నుకొనుటను అంగీకరించడ మైనది.

ఇందుకు అంగీకారము సూచించుచు నాంధ్రనాయకులనేకులును వ్రాలు చేసికొనుట కవకాశము కలిగెను. (సంతకములు) కె. కోటిరెడ్డి, కడ్లూరి చంద్రమౌళి, L. సుబ్బరామరెడ్డి, భోగరాజు పట్టాభి సీతారామయ్య, కొండా వెంకటప్పయ్య, పప్పూరి రామాచార్యులు, ఆర్. వెంకటప్పయ్యనాయుడు, హెచ్. సీతారామరెడ్డి.

ఈపాక్టు రాయలసీమవారి సంతుష్టికై సృష్టింపబడినట్లు. రాయలసీమ కోస్తాదేశముకన్న నెక్కుడు గుట్టలతో మెట్టలతో నిండియున్నది. వ్యవసాయమునకు పనికివచ్చు భూమి చాల

తక్కువ. ప్రజాసామాన్యమునకు తిండి తక్కువయని చెప్ప వలెను. అక్కడ పంటసంవత్సరములకన్న కరువుసంవత్సరము లెక్కువ. అందుచే వ్యవసాయము జీవనాధారముగ జేసికొని బ్రదుకు ప్రజాసామాన్యమునకు రెండుపూటలు భోజనముసేసి సుఖించు నదృష్టము లేదు. అక్కడినదుల కానకట్టలు లేవు. వరదలు వచ్చునప్పుడు భూమి మునిగిపోవుటయు, మిగిలినరోజు లలో నీటిచుక్కయైన లేకుండ నెండిపోవుటయు తటస్థించును. ఇట్టి నిస్సారమైన దేశమగుటచే ప్రజలబాధ లెక్కుడుగ నున్న మాట వాస్తవమే. కాని రాయలసీమ కిట్టినైసర్గికలోపము లుండుట, కోస్తాదేశములు పాడిపంటలు గలిగియుండుట ఆయా సీమలనుబట్టి కలిగినవేగాని యెవరును బాధ్యులు కారుగదా! ఇట్టిసందర్భములో కోస్తాయాంధ్రులన రాయలసీమవారికి యొక విధమగు అసంతృప్తి లోన బ్రబలినది. ఇది అందరకునుగాదు కొంతమందికిమాత్రమే. అందులకే శ్రీబాగులోని షరతు లున్నవి.

ఆంధ్రులకు మాది యని చెప్పుకొనుట కక్కమైన సంస్థ ఒక్క ఆంధ్రవిశ్వవిద్యాలయమేగదా. అది యెచ్చట నుండవలె నను ప్రశ్నను రాగా రాయలసీమయాంధ్రులు, కోస్తావారు కలసి యాంధ్రరాష్ట్రమునకు మారుమూలగ నున్న వాల్తేరు నకు విసిరివేయుట కంగీకరించినారు. ఆనాటి యధికసంఖ్యాకుల యభిప్రాయానుసారముగ విశ్వవిద్యాలయము వాల్తేరునకే పోయినది. ఇక దాని శాఖలను రాయలసీమలోకూడ ప్రతిష్ఠింపించ

వలెనని రాయలసీమవారి పట్టుదల. ఇదిన్యాయమైన కోరికయే. వ్యవసాయమునుగూర్చికూడ రాయలసీమవారి కోరిక ధర్మమైనదే. ''సర్వే జనా స్సుఖినో భవంతు'' అను మహదాశయముపై నాధారపడిన హిందువులకు రాయలసీమలో కఱవు వచ్చి జనము మాడిపోవుచుండగా కోస్తా ఆంధ్రులది చూచి సహించి యూరకొనుట ధర్మముకాదు. కావున అట్టియుపకారము ను రాయలసీమవారికి కలుగజేయుట సమంజసమే. ఈ సూత్ర మనుసరించియే లక్షరూపాయీల కరువునిధి వసూలు చేసి వారి కిచ్చితిమి.

ఈ శ్రీబాగుపాక్టులోని మూడవసూత్రమైన శాసనసభలనుగూర్చి ఈపాక్టులో నుదహరించిన విషయము ధర్మసమ్మతమైనదిగాదు. కోస్తామండలములలో జనాభా యెక్కువగనున్న సంగతి లోకవిదితమే. రాయలసీమలోని బళ్లారి, కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు వగైరా జిల్లాలలో జనాభా తక్కువ యనుసంగతికూడ లోకవిదితమే. ప్రస్తుతపు శాసనసభలోని స్థానములు జనసంఖ్యనుబట్టి వచ్చినవి. కాని మొత్తము స్థానములను జిల్లాలమొత్తమునకు విభజించి పంచిపెట్టలేదు. అట్లు పంచిపెట్టినచో శాసనసభలలో సరియైన ప్రాతినిధ్యముండ నేరదనుసంగతికూడ లోకవిదితమే. అట్టియెడ మూలసూత్రములను ధిక్కరించి శాసనసభలలోని జనరల్ స్థానముల విభజనము జిల్లాలన్నియు సమానము లనుసూత్రముపై నాధారపడవలె నని చెప్పుట ప్రజాప్రాతినిధ్యసూత్రమునకు భిన్నముగా ప్రవ

ర్తించుట యగునుగాని వేరుగాదు. అందుచే శాసనసభాస్థానములు జనాభానుబట్టి విభజింపవలసినదేగాని జిల్లాలకు సమాన ప్రాతినిధ్యమను సూత్రమును నంగీకరింపరాదు. అట్లు చేసితిమేని నిజమైన (Democracy) డెమోక్రసీకి విరోధముగా నుండును.

ఇక ముఖ్యపట్టణమునుగూర్చి వ్రాయవలసియున్నది. ఆంధ్రరాష్ట్రమునకు ముఖ్యపట్టణము మద్రాసే. కాని వేరు పట్టణము పనికిరాదు. ఇది యాంధ్రులపట్టణము. ఈపట్టణమందు తెలుగువచ్చిన ప్రజలెక్కువ. అరవము కొంతమందికివచ్చును. అవసరము వచ్చినయెడల పట్టణమును చీల్చిపంచుకొనవలసినదే గాని ముఖ్యపట్టణము మద్రాసునుండి మార్చుటకు తగిన యవసరములేదు. ముఖ్యపట్టణమునకు నలయు వసతులన్నియు మద్రాసునందేకలవు. కోస్తాఆంధ్రులకు మద్రాసెంతసారమో రాయలసీమవారికిగూడ మద్రాసు అంతే...ము. ముఖ్యపట్టణములోని వివిధకార్యాలయములను భిన్నభిన్నముల గాంచి యొకటి వాల్తేరునందునను, ఒక్కటి గుంటూరునందునను, వేరొక్కటి కడప, మరొక్కటి యనంతపురము మొదలగు వివిధమండలములలో నెలకొల్పజూచుట పరిపాలనాసౌఖ్యమునకు, సౌకర్యమునకు నంతరాయముల గల్పింపజూచుట యగును.

రాజధానికి వలయు ముఖ్యకేంద్రకార్యాలయము నొకే స్థానమున వర్ధిల్ల వలసియుండును. ఈకార్యాలయములయందలి పరిపాలన మనోన్యాశ్రయములైన వివిధోద్యోగకార్యాలయ

ముఖ్యమైనా నాశించినది. [illegible] పట్టాభి [illegible]ములకు వలయు [illegible] ఆంధ్ర [illegible] సంపాదింపవలెను. అట్లు ప్రత్యేకాంధ్రరాష్ట్ర[illegible] [illegible] రాయలసీమయందు మున్నప్పుడు, కోస్తాజిల్లాల[illegible]. కాని వీనినైన ఏకపక్షముగ నిర్ణయము చేసికొనుటయేగాక సర్వవిధముల సంఘటనలో నుండిన మూడు ప్రాంతాలను [illegible] నిరాకరించి పేరాక్రమించుకొనుట వదలెగట్టజూచుట అధర్మము, అన్యాయము. ఇది పట్టాభియాలోచనముకాదు. పట్టాభిదృష్టి మద్రాసుపైననే నెలకొల్పబడియున్నదని మున్ముందుగనే సూచించియున్నాను. ఇక యీ [illegible] రాయలసీమ యాంధ్రులందరు కలిసి [illegible]. పట్టాభి, వెంకటప్పయ్యలు, మోమోటమున కీడ్చి సంతకముల గావించిరేమో? ఇది నాడంగీకరింపబడకపోయిన [illegible] కాంగ్రెసు ప్రధానామాత్యుడే యాంధ్రరాష్ట్ర[illegible] కష్టంకులు గల్పించునని వీరు తలంచి యుండవచ్చును. రాయలసీమవారికిని కోస్తాఆంధ్రులకును విభేదకారణముగ నీరాష్ట్రసమస్య నెగురగొట్టివేయవచ్చునను ప్రధానియాలోచనమును వీరు గుర్తించిరి. శాసనసభాసభ్యులీరాష్ట్రనిర్మాణము విషయములో సాయపడుదురనియు, నీశాసనసభ జీవించియున్నకాలములోనే యిట్టితీర్మానము నంగీకరింపజేసి బ్రిటిషుప్రభుత్వమున కామోదమునకై బంపిన నూతన శాసనసభలపై నున్నగౌరవమునైన పురస్కరించుకొని బ్రిటిషు ప్రభుత్వము నిరాకరింపదనియు నాటి నాయకులు తలంచి

రాయలసీమవారి యిష్టానుసారము వారికోరికల నెల్ల నంగీక రించి సంతకములజేసి యిచ్చియుందురు. ఆ అత్యావసరసమ యమునుబట్టి పట్టాభి సంతకముచేసి యుండవచ్చును. ఒక వేళ పట్టాభికి మద్రాసు రాజధానిగా నుండవలెనను నభిప్రాయము శ్రీబాగుపాక్టన కంతకమందు నసగా మరికొన్నిదినములకు కలిగినచో సప్పుడుకూడ నట్టియభిప్రాయము వారికి కలుగ రాదు. మొదట పాక్టుపై సంతకము చేసినచో పాక్టులోని షర తులకు భిన్నముగా వారియభిప్రాయములు మార్చుకొనుచుం డుట ధర్మము కాదుగదా! కావున వారియభిప్రాయములకు భిన్నముగా శ్రీబాగుపాక్టులో సంతకము చేయుట కేవలరాజ కీయముగా తలంపవచ్చును. ఇది రాజకీయము. అవసరమువెం బడిని తలనొగ్గుటే రాచకీయము. నైతికముగ నిది యధర్మ మైనన్ను, రాజకీయముగ నిది ధర్మమే. ఇదే భారతము బోధించు చున్నది. పట్టాభి రాజకీయవేత్త. అందుచే రాష్ట్రసిద్ధియై ముఖ్య పట్టణనిర్మాణమును గూర్చిన ప్రసంగము వచ్చినప్పుడు తిరిగి పునర్విమర్శనమును పెట్టుకొనవచ్చు నన్నయభిప్రాయముతో శ్రీబాగుపాక్టుపై సంతకముల జేసి రేమో? కానున్న రానురాను వీరు మద్రాసు రాజధానిగా నుండుటనుగూర్చి యభిప్రాయ ముల మార్చుకొని రేమో? ముందు వ్రాసిన వీరివ్రాతలకును, తర్వాత చేసిన శ్రీబాగుపాక్టునకును సమన్వయమగుట లేదు. అందుచే వీరి మొదటియభిప్రాయములు రానురాను మారిన వని తలంపవచ్చును. ఈపాక్టులోని అక్షరములు "అందరి అంగీ

కారమువిూదను యీరాజకీయషరతులను రద్దుచేసుకొనుట కధికారము కలదు" అనిగదా యున్నది. ఈసూత్రాధారమున విడివడినపిదప ముఖ్యపట్టణమునుగూర్చి పునరాలోచన గావింపవచ్చునని తలంచి పట్టాభి శ్రీబాగుపాక్టును సమకూర్చి యుండెనేమో.

ఈయభిప్రాయములు నావేకాని ఇందులకు పట్టాభి మొదలగువారు బాధ్యులుగారు. వారివ్రాతలను చర్యలనుబట్టి నాకు తోచినట్లు వ్రాసితిని. ఇందులకు పట్టాభి మొదలగువారు నన్ను మన్నింతురుగాక. ఈ శ్రీబాగుపాక్టులోని షరతులు కొందరకు నచ్చకపోవుటచే నాడే వారల యసమ్మతిని దెలుపుచు వచ్చిరి. మొత్తముమీద శ్రీబాగుపాక్టుసృష్టికి బ్రహ్మ పట్టాభి. ఇది యాతని రాజకీయమందలి మంచియెత్తు.

కాని పట్టాభి తలంచినదంతయు చేయ గలిగినాడు. రాయలసీమవారికి తాను లొంగియో, లేక వారిని చేలోపు చేసికొనియో యావదాంధ్రరాష్ట్రప్రజల నొక్కసూత్రమున బంధించి ప్రభుత్వమునకు తమతీర్మానమును పంప గలిగినాడు. ఇంతవరకే పట్టాభి చేయగలిగినది — చేసినది.

ఇక మిగిలినపని చేయవలసినవాడు ప్రధానిగదా! శాసనసభాతీర్మానమును బ్రిటిషుప్రభుత్వమునకు వెంటనే పంపుటయు పిదప నెవరో గావించిన కుంభకోణము. తత్ఫలితముగా ఆంధ్రరాష్ట్ర మనావశ్యకమని ప్రభుత్వము సూచించుట మొదలగు నాంధ్రరాష్ట్రసమస్యావిషయము లన్నియు విశాఖపట్టణ మహాసభలో ప్రకాశంగారి యుపన్యాసమునుబట్టియు, నాయకుల,

పత్రికల, గ్రోలుసబ్ట్రీయు, తేటతెల్ల మయినవి. ఇక నాయకు న్యనుగూర్చి ఒకచ్చట విమర్శించుట చర్వితచర్వణము.

పట్టాభినిగూర్చి ప్రసంగించుచు అనట్టర్లి నారాయణ రావుగారు చెప్పిన విషయములు ముఖ్యములు. "కళ్ళ్యాగ్రీతా రామయ్యగారు వైద్యులు గనుక వారిలో ప్రవేశం తక్కువ. ప్రతివిషయాన్ని కల్యాణీక్ష చేస్తారు. ముందువెనుక లాలోచించి దిగుతారు. దేనిమీద చేయివేస్తే దాన్ని జయప్రదంగా నిర్వహిస్తారు. ఇంతవరకు కృష్ణామండలములోనే పనిచేస్తూ వచ్చారు. అనేక ప్రయత్నాలను సంస్థలను జయప్రదంగా నిర్వహించుకొని వచ్చారు. ఇప్పుడు రాష్ట్రాని కంతకు నాయకులై సేనాధిపతిస్థానంలో వున్నారు. సేనాధికారి ఆజ్ఞలను సేనలు యెట్లా నిరంకుశంగా ఆశిస్తూ వుంటవో అట్లాగే మన సేనాని ఆజ్ఞలను శిరసా వహించి వారికి చూపవలసిన గౌరవాన్ని చూపిస్తూ, ఏకనాయకత్వం కింద వ్యవహరించినట్లయితే మనకు యింకా మంచిరోజులు వస్తాయి. ఇట్లే ఆనాటియాంధ్రులు వీరిపై సంపూర్ణవిశ్వాసములతో నాయకత్వ మంగీకరించి పని చేసిరి. ఆవిశ్వాస మీనాటికిగూడ నాంధ్రులలో గలదు. ముందెనాటికైనా ఆంధ్రరాష్ట్రనిర్మాణము పట్టాభివల్లనే జరుగవలసి యున్నది. అందుల కాతడే తగిన నాయకుడు. మేధావి.

గు ణ ము లు

ముందువెనుక లాలోచింపని దుందుడుకు స్వభావము కాదు పట్టాభిది. వెఱ్ఱియావేశముతో గొంతు చించుకొను నట

న్యాసము గాదు పట్టాభిది. పిచ్చిభ్రమతో నాకాశహర్మ్యములకు సోపాననిర్మాణము సేయు వ్రాత గాదు పట్టాభిది. ఉన్మాదుని యుక్తప్రతికార్యాచరణసమయమునందు కానరు పట్టాభిలో. చక్కగ సావకాశముగ, శాంతముగ, ముందువెనుకలు బాగుగ పర్యాలోచన చేయు కార్యదక్షత పట్టాభిది. తానావేశము నొందకుండ పరుని కావేశము గొల్పించి ఎదిరిని వాగ్వాదములో ఉద్రేకపెట్టి కొట్టించి విజయముమాత్రము తానే పొందగల శక్తి పట్టాభిది. తప్పులు లేకుండ, తొందర పడకుండ, అర్థాన్వితముగ, సంయుక్తికముగ, సుబోధజనకముగ వ్రాయు లేఖకత్వము పట్టాభిది. వ్యవహర్తకు కావలసిన మనోనిబ్బరము, ఆత్మవిశ్వాసము, ఖజానాదాపున కుండవలసిన సూక్ష్మదృష్టి, జాగరత, అభినివేశము పట్టాభిది. చాణక్య, యుగంధర, తిమ్మరసులవలె రాజకీయవేత్తయే కాని తిమ్మరుసు ఆంధ్రభూపతి కాడు. యుగంధరుడు మహారాజు కాడు. చాణక్యుడు చక్రవర్తి గాడు.

పట్టాభి తన్ను తా నెఱుంగించుకొనలేకపోయినాడు. గాంధీజీ పట్టాభి మేధావియని గుర్తించినాడు. లోకము గుర్తించినది. ఆంధ్రు లంగీకరించినారు. పట్టాభిలోని మేధస్సు పట్టాభికే తెలియలేదు. నివురు గప్పిన నిప్పది. ఇట్లే యాతని నాయకత్వముకూడ. పట్టాభి నాయకుడగుట కాశ లేదు. తా నవగలనను ధైర్యము లేదు. కాని యాతని కార్యదీక్ష, యాతని దూరదృష్టి, మనోనిబ్బరము, అసామాన్యములని యాంధ్రులు గుర్తించి యాంధ్రరాష్ట్రసమస్యాపరిష్కారమున కాతనినాయ

కత్వాసునే కోరుకొనిరి. పిదప నాతఁ డభయహస్త మిచ్చియు న్నాఁడు. అక్లో అఖిలభారతదేశీయ మహాసభాధ్యక్షపదవి కై తా నాసించ లేదు. ఆపదవి నందుటకై కొంత కుటిలనీతి యవస రము. ఆకుటిలనీతి పట్టాభి కిష్టము లేదు. అది చూపినగాని యధ్యక్షపదవులు రానేరవు. అందుచే పట్టాభి యాపదవికై యాశింప లేదు.

ఇదివఱలో గాస్థాన మలంకరించిన గాంధీ, జహావరు పండితుఁడు మొదలగు రాజకీయవేత్త లంద రీకుటిలనీతినే ప్రవ ర్తించిరా యనుప్రశ్నము రావచ్చును, కాని దాని కొక్కటే సమాధానము. ఆమహామహులు హిందూదేశమండలి ధ్రువ తారలు. ప్రపంచనాయకు లను పేర్వడసి యంతర్జాతీయకీర్తిని గడించుకొనిన వారు. మహామనస్కులు. పట్టాభి దేశీయనాయ కుఁడు. దేశీయనాయకు లాపదవుల నాశించునప్పుడు కుటిలనీతి కొంత యవసర ముండవచ్చును. ఆస్వల్పమునకైన నంగీకరిం పనివాఁడే పట్టాభి.

పట్టాభి యెంత అదృష్టవంతుఁడో అంత దురదృష్టవం తుఁడు. దురదృష్టవంతుఁడు ఆంధ్రుఁడై జన్మించుటవలన.

అదృష్టవంతుఁడు కాంగ్రెస్సువాఁడయ్యు సన్యాసి కాక పోవుటవలన.

పట్టాభి ఆంధ్రులలో మేధావి. ఆంధ్రవిశ్వవిద్యాలయాధి కారమున కర్హుఁడు. ఆయదృష్ట మేనాఁడు పట్టునో?

ఆంధ్రు లికనైన వానిని గుర్తించి తగినస్థానము నొసం గుదురుగాక!

ఒక్క మనవి.

ఆంధ్రరాష్ట్రమునకు మద్రాసు రాజధానిగా నుండుటను గూర్చి పట్టాభిగారి యభిప్రాయమును తెలిసికొనవలసియుండి వారికి జాబువ్రాయగా వారీక్రిందజాబును 23-8-45 తేదీని నాకు వ్రాసిపంపిరి. దానిని యథారూపమున ప్రకటించినాను. ఈక్రింది యభిప్రాయమునుబట్టి ముందుగ నేవ్రాసిన యభిప్రాయమును నవరించుకొనుచున్నాను. ఇందులకు చదువరులు, డాక్టరు పట్టాభిగారుకూడా నన్ను మన్నింప ప్రార్థన.

ఇట్లు,
గ్రంథకర్త.

From
Dr. B. Pattabhi Sitaramayya,
Masulipatam. 22—8—45.

మిత్రమా,

మీఉత్తర మీరోజునే అందినది. శ్రీబాగ్ ఒడంబడికలో చెన్నపట్నం ఆంధ్రరాష్ట్రమునకు ముఖ్యపట్నంగా ఉండవలెననే షరతులేదు. హైకోర్టున్నూ ముఖ్యపట్నమున్నూ ఈ రెంటిలో ఏదోఒకటి రాయలసీమయందున్నూ, రెండవది కోస్తా

జిల్లాలయందునూ ఉండవలెనన్న వీటినిగురించి నిర్ణయించుకొను మొదటిహక్కు రాయలసీమవారికి ఉండవలెనని యున్నది.

చెన్నపట్నం రాజధానిగా నుండవలెననునది శ్రీవేమవరపు రామదాసుపంతులుగారు విశాఖపట్నంలో రెండవమారు ఆంధ్రమహాసభ జరిగినప్పుడు చెప్పియున్నారు. పిమ్మట ఈవిషయమై కాంగ్రెసు గవర్నమెంటులో శ్రీప్రకాశంగారు, శ్రీసాంబమూర్తిగారు పట్టుబట్టారు. 1938 సం॥లో మద్రాసులో సర్. S. Radhakrishna గారి అధ్యక్షతక్రింద జరిగిన మహాసభలో ఇది అంగీకరింపబడినది. మద్రాసుగవర్నరుగారు Cabunit మీటింగులో దీనిని హర్షించినారు. దీనిని షరతుగా పెట్టి ఆంధ్రరాష్ట్రము నడుగుట అనుచితము. బౌండరీసుకమీషన్ వారు నిర్ణయించవలసిన విషయమిది. మొదట మద్రాసు పట్నం ఆంధ్రరాష్ట్ర సరిహద్దులలోనికి వచ్చునని నిశ్చయించనిదే ఈవిషయం తేలజాలదు. కాని రెండురాష్ట్రములకుఒక్కటే రాజధానినగరం ఉంచవచ్చునా లేదా అను విషయమై చర్చించుటలో నేను కొన్ని సాదృశ్యములిచ్చినమాట నిజమే. అలా ఒక్కటే రాజధానినగరంఉంటే నాకు సంతోషమే. మనకు చాలాఖర్చు కలిసివస్తుంది. క్రొత్తభవనములకు ధనము వ్యయపర్చ నవసరములేదు. అయితే ఖరారు నామాలోనే ఆవార్తను పొందుపరచి ఫలానిచోట రాజధాని ఉండవలెనని చెప్పుట అనవసరము.

(సంతకం) భో॥ పట్టాభి సీతారామయ్య.

వీరు వ్రాసిన గ్రంథములు.

1911—[illegible] Aygiene—[illegible] (Telugu)
1912—National Education.
1913—Indian Nationalism.
1916—Linguistic Provinces in India.
1935—History of the Indian National Congress.
1936—Economic Conquest of India.
1937—Constitutions of the World.
1938—Gandhism & Socialism.
1939—Hindu Home Rediscovered.
1942—Gandhi & Gandhism.

BOOKS IN THE PRESS.

(1) 'Feathers and Stones."
(2) History of the Congress Vol. II.
(3) "I too have spun."
(4) What every young man and woman ought to know.

or

BP's advice to his sons.

3

డాక్టర్ యల్లమిల్లి జగన్నశాస్త్రి విప్లవకారుడు.

ఉద్రేకము తాత్కాలికలక్షణము. ఉద్రేకము జెందిన మానవుని రక్తము వేడెక్కును. అట్లుడుకురక్తమును గలిగిన వాడు కార్యోత్సాహియై చేయుచుండును. కాని యీలక్షణము తాత్కాలిక మగుటచే ఉత్సాహముకూడ తాత్కాలికమై యుండును. ఈయుత్సాహ మున్నంతవఱకే మానవుడు పనిచేసి పిదప కార్యవైముఖ్యమును పొందుచుండును. ఇట్లుండుటమానవ స్వభావము. సామాన్యమానవు లంద రీవిధముననే యుత్సాహ మును, నిరుత్సాహమును బొందుచుందురు. ఆనిరుత్సాహము మాత్రము భీరువుని లక్షణము. అట్టి భీరుత్వము లేనివాడే పోటు మానిసియై వీరు డనిపించుకొనును. కాని ప్రతివీరునకును విజ యము ప్రధానమేగాని అపజయము సంభవించినంతమాత్ర మున నిరుత్సాహి కాడు. నేడు కాకున్న రేపైన శత్రువిజయము దొఱకక పోవునా యని యాశతో ఆశుభసమయమున కెదురు చూచుచుండును. ఈ అపజయమునకు జయమునకు మధ్యనున్న దినములలో మానవునియం దుత్సాహము తగ్గినదని తలంప రాదు. కలిగియున్న యుత్సాహమును వెలిబుచ్చుట కదను కెదురుచూచున్న సమయ మది యగునుగాని వేరేమియు గాదు.



ఎక్కిమిల్లి జగన్నాథశాస్త్రి

యుద్ధకాలము దీర్ఘమైనప్పుడు విరామములుగూడ హెచ్చుగనే యుండును. అందుచే నట్టివిరులపని పరిపూర్ణముగ పరిశోధించిన పిమ్మట యాతనినిగూర్చి యభిప్రాయములు స్థిరీకరించు కొన వచ్చును.

పరాధీనదేశములలో విప్లవోద్యమము పనిచేయునట్లు ధర్మపన్నములు పనిచేయవనియు, హింసయే ప్రధానముగా బెట్టుకొని వచ్చిన శత్రువుని సత్యవాక్యప్రబోధములు సాగనంప వనియు, దేశస్థితి, స్వారాజ్యాభిమానము, జాతీయైక్యత, ఏకకా ర్యోన్ముఖులైన దేశస్థుల పట్టుదల, పని జేసినట్లు, వేడికోలులు, విన్నపములు, మహాజర్లు, కరపత్రములు పరులను పారద్రోల వనియు శ్రీ జగన్నాథశాస్త్రి తఱుచు వేదిక నెక్కి చెప్పుచుండెడి వాడు. కొందఱు ఉపన్యాసము లిచ్చుటలో ఘనులు. కొందఱు రూకొట్టుటలో ఘనులు. శాస్త్రి యుపన్యాసము లిచ్చుటలోనే ఘనుడుకాక చెప్పినవానిని యాచరణలో పెట్టుట కుత్సహిం చెడువాడు. కాని ఒక్కనితో నెంత స్వల్పకార్యమైన కాదుకదా. శాస్త్రికి తోడునీడలు తక్కువైనవి. ఒక్కడైపోయినాడు. అతని యుత్సాహము వేఱొక్కనికి రాలేదు. అతని కార్యదీక్ష మరొ క్కనికి లేదు. అతని సాహస మింకొక్కనికి గానము. నీటిలో బంతిని నొక్కినకొలదియు పైకి లేచునట్లు, మానవునికి కష్ట ములు వచ్చినకొలదియు నుత్సాహమెక్కువై యొప్పుచుండును. అట్టివాడే శాస్త్రి. రాజకీయములలో నీతనికి నిరుత్సాహము లేదు. 'యుద్ధవిరామసమయములోని సైనికులే యీనాటి కాం

గొప్పవీరులు' అని ఆతడు ప్రజాసామాన్యమునకు చెప్పని దిన ముండదు. శత్రువుని నిగ్రహించుటలో రాజనీతియు, రాజకీయపరి జ్ఞానము ప్రధానములనియు, శత్రువు మనమనుకొనినంత తేలి కగ పోవువాడు కాడనియు నాతని ముఖ్యాభిప్రాయములు.

పట్టాభినిగూర్చి వ్రాయుచు వైద్యవిద్య నభ్యసించిన వారిలో పెక్కండ్రు రాజకీయవేత్తలై యలరారు చున్నారని వ్రాసితిని. అట్టి యీశాస్త్రియుగూడ. వైద్యమునం దీతని కెంత ప్రావీణ్యత కలదో, రాజకీయమునందుగూడ నితని కంతపాండి త్యము కలదు. ఈతనికి వైద్యములో నెల కేడెనిమిదినందల రూప్యములవఱకు ఆర్జన ముండెడిది. అట్టి వైద్యమును నాతడు రాజకీయములకొఱకు విరమించుకొనినాడు. ఈనాటికిగూడ వీరి నెరిగినవారు వీరిని రావించి నాడిపరీక్షను చేయించుకొని వారు చెప్పినపద్ధతులమీదనే వైద్యమును చేయించుకొనుచుందురు. పెక్కండ్రీతనిని సిద్ధహస్తుడనియు, నమృతహస్తు డనియు నుడువుచుందురు. మఱికొంద రీతని "హస్తవిశేషముచే రోగులు బ్రతుకుచున్నారు. ఇత డేమీ నిచ్చిన నేమి" యని కొండాడు చుందురు. మొత్తముమీద నతనికి గొప్పపలుకుబడియు, సాహ సౌదార్యములు గలవని యెరిగిన వా రందరు చెప్పుచుందురు. అట్టివాడే శాస్త్రి.

ఇతని బాల్యము.

శాస్త్రి తూర్పుగోదావరిజిల్లాలోని మండపేట గ్రామ ములో శుద్ధవైదీకులలో నచ్చు తెలగాణ్యకుటుంబమునకు జెందిన

వాడు. ఈతడు 1886 సం॥రమున ఫిబ్రవరి 16 వ తేదీని జన్మించెను. వీరితండ్రిగారు రామస్వామిగారు. కౌశికగోత్రము. గోత్ర పురుషుని పట్టుదల, కార్యదీక్ష, సమున్నత వీరిలో కొంతవఱకు ప్రతిఫలించినవి. కాని వానికౌర్యము— దుస్సహానము, వేగిరపాటు వీరిలో మొదటినుండియుగూడ లేవు. వీరితండ్రిగారు రేక సంధాగ్రాహి. మంచికవులనిగూడ ప్రతీతి శాస్త్రియే చిన్నతనమునుండియు కుటుంబభారమును వహించి చదువుల చెప్పించియు, వివాహముల గావించియు నపరిమిత కష్టముల నందుచుండెడివాడు. ఆకుటుంబభరమునకై విరక్తుడు కాలేదు. వీరి వివాహానంతరము విద్య విరమించి కుటుంబవ్యవహారములు చూచుకొనుచుండగ దేశమందు వంగదేశవిభజనపేర రాజకీయాందోళనము ప్రారంభమైనది.

బంగాళా విభజనము.

ఏడుకోట్ల యెనభైలక్షల జనాభాతో ముఖ్యపట్టణ మనదగు కలకత్తాతో, బెంగాలు, బీహారు, ఒరిస్సారాష్ట్రములతో కలిపిన భాగము నొక లెఫ్టినెంటు గవర్నరు అధికారముక్రింద నుంచబడినది. ఈవిభాగమును మొట్టమొదట గావించిన నాటికిని, లార్డుకర్జను వైసురాయిగా వచ్చునాటికిని, చాలభేదము కలదు. జనాభా బాగా అభివృద్ధి యగుట, వర్తక వ్యవహారములు అధికమగుట, రాజకీయ పరిపాలనము క్లిష్టతరముగ నేర్పడుట, విద్యాధికులసంఖ్య యెక్కుడై వెక్కండ్రు రాజకీయములలో పాల్గొనుట మొదలగునవి జరిగినవి.

ఇది యిట్లభివృద్ధి యగుచుండగా ప్రభుత్వపటుత్వము క్షీణించినది. రాష్ట్రమునకు వలసిన అంగబలగము తక్కువై నది. హైందవ ఆంగ్లేయోద్యోగస్థు లెక్కువగ శ్రమింపవలసి వచ్చినది. పరిపాలనావిధానమును సాగించు శాఖలు హెచ్చింపవలసివచ్చినది. రహదారీలు అశ్రద్ధచేయబడినవి. ఈలోపము లెక్కువగ తూర్పు బంగాళారాష్ట్రమునందు గాన వచ్చినవి. ఇందులకు సాయముగ ఆభాగముయొక్క భౌతికలక్షణములు గూడ మిగిలిన భాగముకంటె భిన్నముగ నున్నవి. వంగదేశపు మాండలిక పరిపాలనాసంఘమువా రీవిషయమునుగూర్చి యీ క్రిందికీతిని ప్రకటించియున్నారు. "మన మెరిగియున్నంతవఱకు హిందూదేశములో నీతూర్పు బంగాళారాజ్యములోని రహదారులు నిర్లక్ష్యముగా చూడబడినంత మరియే ప్రాంతముల లోను చూడబడ లేదు. ఈభూభాగమున గంభీరమైన నదులు వానిశాఖోపశాఖలతో వివిధముఖముల విజృంభించి ప్రవహించుచుండుటయేగాక, ఇక్కడ నత్యధికవర్షములు సంతతధారాపాతముగ కురియుచుండుటచే, నీప్రాంతమంతయు తఱచు జలమయమై యుండుటయు నందుచే భూమి ఫలవంతమై పంటలధాన్యము, జనపనార మొదలగు మంచిమంచిపంటలనొసంగుచుండుటయు, యిక్కడిప్రజలు కొందఱు కాలక్షేపమునకై పట్టణములకు జేరుకొన్నను చాలమంది వ్యవసాయాది వృత్తులలోనే యుండిపోయి యనేకగ్రామములలో నివసించుటయు జరుగుచున్నది. ఇక్కడిపల్లెలు సమూహాములుగ లేవు. మెఱక దిబ్బలు కల చోటులలోను, నదులకు వానిశాఖలకు గల యుభయపక్షము లతో నెత్తయిన స్థలములలోను జనపదములు, యిండ్లు నిర్మింప

బడియున్నవి. తఱచుగా యీగృహములు వెదురుబడియవముల లోను, పొదలలోను, ఫలవృక్షముల మరుగునను నిర్మింపబడి నవి. ఇక్కడ కుంభవృష్టిగ కురియు వర్షములచే భూమి జల మయ మగుచుండ మధ్యమధ్య గట్టబడిన దిబ్బలమీది యిండ్లు చిన్నచిన్నద్వీపములవలె గోచరించుచుండును. మరీముఖ్యమగు యేకొద్ది రహదారులో నీటిలో మునిగిపోకుండ నుండునట్లెత్త యిన భూభాగముపై వేయబడినవిగాని, మిగిలినవన్నియు నీటి క్రింద మునిగిపోయియే యుండును. అందుచే తఱచు ప్రయాణ ములు పడవలమీదనే సాగుచుండును. వర్తకస్థానములు నదుల కుభయపార్శ్వములలోను నిర్మింపబడి యుండును."

లార్డుకర్జను వైసురాయిగా నుండిన ఆఖరి రెండుసంవ త్సరములలోను యీవిభజనావశ్యకతనుగూర్చి యెక్కుడు చర్చింపబడినది. ప్రభుత్వము బంగాళారాష్ట్రమును విభజింపవలె ననియు, కలకత్తాలోని రాజకీయనాయకులు విభజనము కూడ దనియు చెప్పసాగిరి. ప్రభుత్వ మీవిభజనమును చేసితీరవలెనని నిశ్చయించుకొనినప్పుడు రాజకీయవేత్త లందరైక్యకంఠముతో "యీవిభజనము వలదు. జాతీయైక్యత నశించును. మాకును మీకునుగల సంబంధములు తెగిపోవును. కాన విభజనము వల్ల కాదని" చెప్పసాగిరి. ఆజాతీయపత్రికలుగూడ యీవిషయ మునుగూర్చిన వ్యాసములు పెక్కులువ్రాసి ప్రకటింపజొచ్చి నవి. మొత్తముమీద ప్రజానీక మీవిభజనము చేయకూడదని పట్టుపట్టగ ప్రభుత్వ మీప్రజానీకమునకు లొంగిపోయి ప్రవ ర్తింపకూడదు. ఈవిభజనమును రాజకీయముగ చేసి తీరవలసిన

యగత్యము వచ్చినది. కావున యీవిభజనము చేసితీరెదనని ఖర్జను 1905 సం॥రములో జూలైమాసమునం దీవిభజనమును గావించెను. ఆసంవత్సరములో అక్టోబరుమాసమున కావిభజనము అమలులోనికి తేబడినది. బెంగాలులోని పశ్చిమభాగము, బీహారు, ఒరిస్సా ఒకభాగముగను, తూర్పుబంగాళము, అస్సాము ఒకభాగముగను విభజింపబడి వాని ప్రాస్వజీవితముల ప్రారంభించుకొనినవి.''

పైనవ్రాసినదంతయు బంగాళావిభజనముకై ప్రభుత్వము చెప్పిన కారణములు. ప్రజాపక్షమున చెప్పువారల కారణములు కూడ ధర్మసమ్మతము లేగాని అన్యాయములని చెప్ప సావకాశము లేదు. కాని ప్రజానీకము వలదన్నను చేయుట కధికారము ప్రభుత్వమునకు గలదు. అందుచే అదిజరిగినది.

ప్రజాపక్షకారణములు:—బంగాళములో అంతర్వ్యాపినియై ప్రవహించుచున్న విప్లవోద్యమము తూర్పుబంగాళము నందుకంటె పశ్చిమబంగాళమునం దెక్కుడుగ నుండుటచే ఆ రెండుభాగములకు సంబంధము లేకుండ చేయుతలంపు ప్రభుత్వము పెట్టుకొని రనియు, వాస్తవమునకు పశ్చిమబంగాళములో విద్యాధికులు, రాజకీయవేత్తలు యెక్కుడుగ నుండుటచే నీవిద్యాధికుల బారినుండి, తూర్పుభాగమును కొంచె మనాగరిక ప్రదేశ మగుటచే దానిని సంరక్షింప వలెనను తలంపుతో ప్రభుత్వము విభజన కేర్పాటు చేయుచున్నదనియు, పశ్చిమభాగములోకంటె తూర్పుభాగములోని ప్రదేశములలో మహమ్మదీయు లెక్కుడుగ నుండుటచే నీయుభయజాతులవా

దేశముఖమున నశింపఁజేసినంత రాజకీయాందోళనము నెమ్మదిగ జేయుదు రనుతలంపుతో నీయుద్యమకారులను విభజించి హింసు ప్రజలపైకి నానాక్రూరశాసనములను ప్రయోగించిరి. పాలకుల ప్రయోజనము ప్రభుత్వము పొందక తెలుసుకొని యావిభజన మును రద్దుపెట్టినదనియు నీవిధానము ప్రభుత్వమునకు క్రొత్త గాక మొదటినుండియు విభజించు పాలించు నను తత్త్వము మీఁదనే ప్రభుత్వము సాగించుచున్నది గావున బంగాళావిభజ నమునకుకూడ నదే కారణమనియు, నూతనరాష్ట్రనిర్మాణ ముచే నూతనరాష్ట్రోద్యోగుల నమితవ్యయములు, జీతబత్తె ములు, తదితరరాష్ట్రపరిపాలనావిధానమున కగువ్యయ మం తయు నొకేభాగము వహింపవలసి వచ్చునుగాన దండుల కగు నమితవ్యయమునకై పన్నులు హెచ్చించినగాని ప్రభుత్వము సాగదు కావున నట్టి యధికభారమును వెనుకబడియున్న నూతనరాష్ట్రప్రజలు భరింపలేరనియు మొదలగు కారణముల నానాటిపత్రికలు, ఆనాటి యుపన్యాసకులు ఘోషిల్లుచుండుట లోకమెఱింగిన విషయమే.

ఇట్టి విభజనము జరిగినంతమాత్రముచే నక్కడి రాజ కీయవేత్తలాశారహితులు కాలేదు. ప్రజాసంస్థను బాగుగా బలపఱచి వారిద్వారమున పెద్దపెట్టున నాందోళనమును గావింప ప్రభుత్వము గావించిన యీదారుణవిభజనమును విరమించు కొందురని ప్రజలు తలంచిరి. అందులకై వారు కని విని యెఱు గని యొక మహోద్యమమును లేవదీసి దానిమూలమున ప్రజల కీవిభజనావిధానమున గలుగు నష్టములగూర్చి చెప్పుటయేగాక

విదేశవస్తు బహిష్కరణోద్యమమును బయలుదేర దీసినారు. ఆనాటిపత్రికలు, కరపత్రములు, నాయకులు, ఉపన్యాసకులు, వారు వీరననేల ప్రజానీకమునకు ప్రబోధమును గావింప శక్తివంతములైన సర్వవిధముల ప్రజలలో నొకప్రచారమును లేవదీసి "ఒకప్పుడు భాగ్యవంతమైన మనరాష్ట్రము ప్రజాభిప్రాయమునకు భిన్నముగా విభజించుట యన్యాయమనియు, నీవిభజనమువల్ల ప్రజలకధికమైన పన్నుబాధతో దరిద్రు లగుదురుగాని భాగ్యవంతులు కాజాలరనియు, ప్రభుత్వదృష్టిని మరల్చుటకు బ్రిటిషువస్తుబహిష్కరణము ప్రధానసూత్ర మనియు, నందుచే ప్రజలు స్వదేశవస్తునిర్మాణావశ్యకతను గుర్తించి యందులకై తోడ్పడ వలసినదనియు" ప్రచారము గావించిరి. మఱికొందరు "రష్యా జపాను వారిని బాధించినట్లే యీనాడు ప్రభుత్వము మనల హింసించి యవమానముల పాల్గావించుచున్న" దనిగూడ చెప్పసాహసించిరి. కొందరు "వంగదేశమున మతము లేదా? దేశాభిమానములేదా? వారితల్లియైన కాళికాదేవి జ్ఞాపకమునందులేదా? సర్వశక్తిస్వరూపిణి కాళికాదేవియే. ఆమెను స్మరించి మీరు శక్తివంతులు గండు. మహారాష్ట్రప్రభువై మన దేశనాయకుడైన శ్రీశివాజీమహారాజునుస్మరించుడు దేశహితైక కార్యముల నొనర్పుడు. విదేశవస్తుబహిష్కరణమును గావించి స్వదేశవస్తునిర్మాణమునకు గడంగుడు" అని మఱికొందరు ప్రచారముల గావించుటకు ప్రారంభించిరి. ఈసమయముననే వంగదేశవిద్వాంసుడైన బంకిం చంద్రఛటర్జీ తనకపాలకుండయను నవలలో 'వందేమాతరం' అనుపాటను రచించి

యుండగా వంగదేశీయు లీగీతమును గుర్తించి యిది జాతీయ గీతముగా జేసి పాడి ప్రచారము గావింపసాగిరి. ఈగీత మాకని చంద్రు డేముహూర్తమున తలపెట్టి వ్రాసినాడో కాని యిది జాతీయగీతమై సేతుశీతాచలపర్యంతము వ్యాపించి దేశభక్తు లకు నిత్యపారాయణమై యొప్పుచున్నది. అట్టి యీగీతమును ఆనాడు గ్రామగ్రామములవెంటబాడి ప్రజల కుత్సాహమును మొలకలెత్తింపజేయుచు విప్లవకారులు మంచిప్రచారమును గావించిరి. ఈదినములలోనే బాలగంగాధరతిలక్ కలకత్తానగ రమునకువెళ్లి యుపన్యాసముల నొసంగిరి. అప్పటి కప్పుడే భరీంద్రుడు బరోడానుండి కలకత్తాకు వచ్చెను. ఆతనిమిత్రు లగు అపినేశభట్టాచార్జీ, స్వామివివేకానందుని సోదరుడగు భూపేంద్రనాథుదత్తాగార్ల సహాయముతో బరీంద్రుడు యుగం ధరపత్రికను స్థాపించి ప్రకటించుట ప్రారంభించెను. ఈపత్రికకు యే డెనిమిదివేల చందాదారులు ప్రోగుపడిరి. ఈబరీంద్రుడు మన అరవిందఘోషుగారి సోదరుడు. వీ రీవిప్లవోద్యమమునకు 11 రివాల్వర్లను, 4 రైఫిల్సును, 1 టుపాకిని రహస్యముగ సం పాదించిరి. ఈతనిసంఘములో 14 లేక 15 గురు యువకులు ప్రాణార్పణమునుజేయ సంసిద్ధులైజేరిరి. వీరందరు కలసి పులిన్ బిహారీదాసు అనువాని నాయకత్వము క్రింద డక్కాలో అను సీలసమితి యని యొకసమితిని యేర్పాటుచేసుకొనిరి. ఈసమితి శాఖలలో నొకటి పశ్చిమబంగాళమునకు ముఖ్యపట్టణమైన కలకత్తాలోను రెండవది తూర్పుబంగాళమునకు ముఖ్యపట్టణ మగు డక్కాలోను నెలకొల్పబడినవి. ఢక్కాసంఘ మొక్క

1906 సం॥రమున సెప్టెంబరునెలలో డక్కా-జిల్లాలోని శేఖర్ నగరములో బందిబోటు ప్రయత్నము.

1907 సెప్టెంబరునెలలో డక్కా-జిల్లాలోని నేతాయిగంజిలో చోరీనేరము. ఒక్కడు పొడువబడినాడు. రు. 80 అపహరింపబడెను.

1907 సం॥రమున సెప్టెంబరునెలలో డక్కా-జిల్లాలోని ఆరుసూలియాలో బందిపోటునేరము.

1907 సం॥రమున ఏప్రియలు 21 లోను, జూను 1912 లోను మైమన్ సింగుజిల్లాలో జమాల్ పూర్ లో దొమ్మీనేరము ఒక్కడు పొడువబడినాడు. పెక్కండ్రు శిక్షింపబడిరి.

1907 సం॥రమున ఆగస్టునెలలో బంకూరాజిల్లాలోని హసాడంగా బందిపోటునేరము.

1907 సం॥రమున అక్టోబరులో ఫ్రెంచిచంద్రనగరములో హసాండగా రైలును తిరుగద్రోయు ప్రయత్నము.

1907 సం॥రమున 6 డిశంబరులో మిధునపురంజిల్లాలోని నారాయణఘుర్ లో రైలును తిరుగద్రోయుప్రయత్నము.

1907 సం॥రమున 23 డిశంబరులో ఫరీదుపురముజిల్లాలో గోఆలండోలో ఆలెక్ దొరను హత్యాయత్నము. ఒక్కడు గాయపడెను.

1908 సం॥రమున ఏప్రియల్ 3 ని హౌరాజిల్లాలో శ్రీహరిణపరలో బందిపోటు నేరము. రు. 400 దోపిడి.

1908 సం॥రమున ఏప్రియల్ 11 ని ఫ్రెంచిచంద్రనగరంలో బాంబుతో హత్యానేరము.

1908 ఏప్రియల్ 30 బీహార్‌లోని ముజఫర్‌పూరులోని హత్యా నేరము. 2 స్త్రీలు చంపబడిరి. 1 పురుషుడు పొడువ బడెను.

1908 సం॥రమున మే 2, 1910 ఫిబ్రవరి 12 న 24 పరగణా జిల్లాలోని అల్లిపురములో కుట్రనేరము. ఈనేరములో శిక్షలు ఒకనికి ఉరిశిక్ష, ముగ్గురికి 7 సం॥లు, 4 కు యావజ్జీవద్వీపాంతరవాసశిక్ష, 3రికి 10 సం॥రములు, 4 కు 7 సం॥రములు, ముగ్గురికి 5 సం॥ములు కఠిన వఱికములు.

1908 సం॥రమున మే 3 ని మిధునపురంజిల్లాలో కుట్రనేరం.

1908 సం॥రమున మే 15 ని కలకత్తాలో గ్రేవీధిలో బాంబు ప్రేలుడు.

1908 సం॥రమున జూను 2 ని ఢక్కాలో బారాబజారులో హత్యతోగూడిన దోపిడినేరము. 25,837 రూపాయలు దోపిడి జరిగినది 4 గురు చంపబడిరి. పెక్కండ్రు గాయ పరుపబడిరి. దోపిడిదొంగ ఒకడు చంపబడెను.

1908 సం॥రము జూను 21 ని, 24 పరగణాలలో కంకినారలోను కొబ్బరికాయలో సమర్చబడిన బాంబుతోనేరములు.

1908 సం॥రమున ఆగష్టు 15 ని, మైమన్‌శింగుజిల్లాలోని బజిత్ పురంలో దోపిడినేరం. రు. 1500 నష్టం.

1908 సం॥రమున ఆగష్టు 21 ని, 24 పరగణాలలో శ్యామనగ రములో కొబ్బరికాయలో సమర్చబడిన బాంబుతో చేసిన నేరములు.

1908 సం॥రమున నవంబరు 12 ని, 24 పరగణాలలో బెల్గారియా కొబ్బరికాయలో సమర్చబడిన బాంబుతో చేసిన నేరములు.

1908 సం॥రమున డిశంబరు 21, పరగణాలలో సోదెపురంలో కొబ్బరికాయలో సమర్చబడిన బాంబుతో చేసిన నేరము.

1908 సంవత్సరమున ఆగస్టు 14 ని, డక్కాలోని సతిర్పణలో పడవదొంగతనము. 3 గురికి 4 మాసములు వఱకము రు. 50 జరిమానా.

1908 సెప్టెంబరు 1 ని, 24 పరగణాలలో అల్లిపురంజెయిలులో నరేన్‌గోసాయిన్ అనువాని హత్య. ఇద్దరు నేరస్థులు వురి. ఒక్కడు $1\frac{1}{2}$ సం॥రములకు, వేరొక్కడు 1 సం॥రం శిక్ష.

1908 సెప్టెంబరు 16 ని, హూగ్లీలో బిగహాత్రిగ్రామంలో దోపిడి రు. 535 లు నష్టం. ఒకనికి 6 సం॥రము 2 రికి 5 సం॥రము వేరొక్కనికి $3\frac{1}{2}$ సం॥రముల శిక్ష.

1908 అక్టోబరు 30 ని, ఫరీద్‌పూర్ జిల్లాలోని నారియాలో టుపాకులతో దోపిడి. పోయినసొమ్ము రు. 670 లు, నష్టం రు. 6,400 లు. ఇరువురు గాయపడిరి.

1908 నవంబరు 7 ని కలకత్తా ఓవర్టన్ హాలులో సర్ ఆండ్రూఫ్రేజరుని హత్యానేరము. నేరస్థునికి 10 సం॥లు శిక్ష.

1908 నవంబరు 9 ని కలకత్తాలో సర్పెంటైన్ లేనులో నందాలాల్ బెనర్జీ అను ఇన్స్పెక్టరుని హత్య.

1908 నవంబరు 14 ని ఢక్కాలో రామ్నాలో సుకుమార చక్రవర్తి హత్య.

1908 నవంబరులో హౌరాలో కేశవడే అనువాని హత్య.

1908 నవంబరులో ఢక్కాలో రామ్నాలో అనాథఘోషు అనువాని హత్య.

1908 నవంబరులో నాడియాజిల్లాలో రైతా గ్రామంలో దోపిడి నేరంలో రు. 1915 లు చోరీ.

1908 డిశంబరు 2ని, హూగ్లీలో మోరేహాల్ గ్రామం లో దోపిడి నేరంలో రు. 130 లు చోరీ. ఒకనికిగాయములు తగిలినవి. ఒకనేరస్తునికి 7 సం॥రములు శిక్ష.

1908 డిశంబరు 21 ని, బకర్‌గంజ్‌జిల్లాలో రైహార్ గాటిలో దోపిడినేరంలో రు. 3000 లు చోరీ. సెడిషన్ కమిటీ 191 వ రిపోర్టులో.

(రౌలట్ రిపోర్టులో 30 to 39 పేజీలలో ఇచ్చినపట్టికలు. *

బంగాళములో విప్లవోద్యమ మింత తీవ్రముగా జరుగుచున్న కాలములో ఆ దేశమునుండి బాబూ బిపిన్ చంద్రపాలు ఆంధ్ర దేశమునకువచ్చి బంగాళావిభజనమునుగూర్చి తీవ్రమగు ప్రచారమును గావించెను. ఆదినములలో పాల్ తిరగని గ్రామము తిరగనిపల్లె లేదు. అన్ని గ్రామములందునను విదేశవస్తుబహిష్కారణమును స్వదేశీవస్తుప్రోత్సాహమును నాతడు చేయుచు వచ్చెను. కాని యీపాలుగారికి ఆంధ్ర దేశము క్రొత్త. మరియు

* దౌర్జన్యయుతమైన విప్లవోద్యోగమువలన దేశజాలకు కలుగు నష్టములను నిరూపించుటకే యిది వ్రాయబడినది.

యీఆంధ్ర దేశమున కిట్టి విప్లవోద్యమముక్రొత్త. పాల్‌గారి సభలకుకూడ వెళ్ళి వినుటయె దుర్ఘటముగ నుండెడిది. ఆనాటికి యెట్టిపాగానుజూచి జడియని యుద్యోగిలేడు. ఎంతటి.గృహస్థ యినను పోలీసుఅన్న హడలెత్తి లోనికిపోయి తలుపులు వేసుకొన వలసినదే. అట్టిభయాకంపితసమయములందు పాలుగారితో ఆంధ్ర దేశసంచారమునకు బయలుదేరి ప్రబోధను గావించిన వాడు ఒక్క జగ్గన్నశాస్త్రియే. ఆనాటినుండియు నితని కా యుద్యమములో నుత్సాహము కలిగి తీవ్రప్రబోధమునకు గడంగుచుండెడివాడు.

ఈబిపిన్ చంద్రపాలుగారు 24_4_1907 తేదీని రాజమండ్రీ వచ్చినప్పుడు శ్రీశాస్త్రిగారును, గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారును వారితో కలిసి పనిచేసిరి. ఆ రాజమండ్రీ కళాశాలవిద్యార్థులను మార్కుహాంటగుదొర వెలుపలకు రానీయకుండ నాపుజేసినప్పుడు శాస్త్రి క్రైస్తునింగు కాలేజీ విద్యార్థులచే సమ్మెకట్టించి యొక్కవిద్యార్థియైన కళాశాలలోనికి పోకుండ నాపుచేసెను. అదే ప్రప్రథమమున రాజకీయరంగములోనికి దిగినది. అప్పటినుండియు శాస్త్రి బహిరంగముగ రాజకీయములలో జోక్యము కలుగజేసికొని పనిచేయుచుండెడివాడు. వీనితో గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారేకాక బోడి నారాయణరావు వనువారుకూడ కలిసి పనిచేయ నారంభించిరి. శాస్త్రి పాలుగారితో నాంధ్ర దేశసంచారమునకు బయలుదేరి [illegible]గ్రామములు పల్లెలు పట్టనములు చూచి ప్రతిస్థలములో [illegible]వ్యాసముల నొసంగి ప్రజలకు స్వదేశాభిమానమును గలిగిం

చుచు వచ్చెను. "According to a report of the meeting in the Vande Mataram news paper of May 27th 1907 Bepin Chendra Pal had been followed by a Madrasi Gentlemen who declared that they ought to go abroad and learn the manufacturing of bombs and other destructive weapons and how to wield them, and return them to their country to sacrifice every Amavasya night 108 whites (not white Cambs but those who who were their enemies) and these the bright propect of the whole nation lay in future."

Pages: 16ž-163 Sedition Committee 1918 Report.

కడమవా రిరువురు బెజవాడలో "స్వరాజ్య" యను నాంధ్రవారపత్రికను స్థాపించి ప్రచురించి ప్రబోధముగాపంచు చుండెడివారు. ది 26 మార్చి 1908 సం॥రమున చిదంబరంపిళ్ళెను రాజకీయాందోళనకై చెఱలో బెట్టినప్పుడు స్వరాజ్య పత్రికలో నీదిగువరీతి నొక వ్యాసము ప్రకటింపబడెను.

"అరే, ఫరంగీ, క్రూరవ్యాఘ్రమా, నిష్కారణముగ నీవు ముగ్గురు హిందువులను ఒక్కసారిగ పొట్టను పెట్టుకొంటివా? నీవు నీనీతిచట్టములనుగూడ నతిక్రమించుచున్నావు. ఓభయభ్రాంతుడా, పొగరుమోతుతనమున కన్నులు గానని వారికి సహజలక్షణమైన యిట్టి వ్యతిరేకాభిప్రాయములను కలిగి నీవు నీరహాస్యములను బయటపెట్టుకొంటివి. హిందూజాతీయాభివృద్ధితో మీవిదేశపరిపాలనావిధాన మంత మొందగలదని నీవే ఋజువుచేసి చెప్పుచున్నావు."

అని వ్రాసి ప్రకటించుటచే ఆపత్రికాముద్రాపకుని, ఆపత్రికాధిపతిని పట్టుకొని విచారించి శిక్షించిరి. ఈశిక్షతో, ఆపత్రిక అంత మొందినది. ఆనాటి శాస్త్రి యుపన్యాసములు వినినవారిలో కొందఱు నేడు జాతీయనాయకులై దేశప్రఖ్యాతి గాంచినవారు గలరు. శాస్త్రి తన మొట్టమొదటి యుపన్యాసము 1907 లో చామర్లకోటలో నిచ్చెను. అక్కడనుండి బయలుదేరి వివిధగ్రామములలో నుపన్యసించి ప్రబోధము గావించుచు వేలకొలది ప్రజలకు రాజకీయములం దుత్సాహమును గలుగజేసెను. ఆనాడీతడు చేసినప్రచారము వంగదేశములోని గద్దువిప్లవకారుని ప్రచారమున కేమాత్రమును దీసిపోదనియు, అక్కడ నందమంది గావించినంత ప్రచారము శాస్త్రి యొక్కడే గావించెననియు వ్రాయుట యతిశయోక్తి కాదు. ఇతడు బందరు మొదలగు గ్రామములలో విప్లవసంఘముల నెలకొల్పెనుగాని యాసంఘము లేవియు సంతృప్తికరముగా బనిచేయలేదు. అంతమాత్రముచే శాస్త్రి నిరుత్సాహి గాలేదు. అట్టియసంతృప్తి గలిగినచోటులం దెల్ల శాస్త్రి ద్విగుణీకృతోత్సాహముతో బనిచేయుచు వచ్చెను.

వంగల వేంకటనారాయణగారు

ఇచ్చట వీరినిగూర్చి కొంచెము వ్రాయవలసియున్నది. వంగల వేంకటనారాయణగారు వైదీకులలోని తెలగాణ్యశాఖకు జెందినవారు. అత్తిలి వాస్తవ్యులు. రసాయనశాస్త్రము వీరి కభిమానవిద్య. ఈశాస్త్రములో వీరు బి. యే. పరీక్షయందుత్తీర్ణులయి మంచి పాండిత్యమును సంపాదించి యుండిరి. వీరి

కున్నంత యభినివేశము ఉత్సాహము మరెవ్వరికిని లేదు. వీరిరువురు సోదరులు. ఇరువురు నట్టివారే. వీరిరువురిలో వేంకటనారాయణగారు పెద్దవాడు. రెండవవాడు శివరాంగారు. లక్నోయూనివర్సిటీలో గొప్పపదవియం దున్నారు. కృష్ణాపత్రికాధిపతులగు ముట్నూరి కృష్ణారావుగారి కుమార్తెను వివాహము చేసికొనియుండిరి. వీరు యూరప్పు అమెరికాదేశముల కేగి మంచివిజ్ఞానమును సముపార్జించుకొని యున్నారు.

వెంకటనారాయణగారు బి. యే. పరీక్షయం దుత్తీర్ణులయి ఒకటి రెండు సంవత్సరము లుపాధ్యాయవృత్తిలో బ్రవేశించి పనిచేసి పిమ్మట జపాను వెళ్ళిరి. అక్కడ పరిజ్ఞానమును సంపూర్ణముగ బలపఱచుకొని బహుళముగ వ్యాపారముసేయుటకు వలయు రసాయన పరిశోధనావశ్యక వస్తునిర్మాణమును నేర్చుకొనిరి. మరియు వీరచ్చట స్వేచ్ఛ ననుభవించుచున్న యాదేశముల సౌభాగ్యమును గన్నులార గనుగొని, వారి స్వతంత్రవాయువుల పీల్చి వారి స్వరాజ్యపరిపాలనా సౌఖర్యముల గుర్తించుకొని స్వదేశమునకు 1905_1906 సంవత్సరములలో తిరిగి వచ్చివేసి రాజమండ్రిలో నివాస మేర్పాటు గావించుకొనిరి. అప్పటినుండియు శాస్త్రికిని వీరికిని అత్యంత మైత్రికలిగినది. శాస్త్రి రాజకీయములలో ప్రవేశించినదిమొదలు వేంకటనారాయణగారు వీరిని యత్యాప్తులుగ దీసికొని వలయు రహస్యముల బోధింపుచు సర్వవిధముల చేదోడు వాదోడుగా నుండి శాస్త్రికి మంచిసహాయ్యమును జేసెను

ఆనాడు రాజమహేంద్రవరములో వేంకటనారాయణ గారి యిల్లు అతీవ్ర రాజకీయాందోళనాపరుల కాశ్రయమైనది. ఎవ్వరే విషయము మాట్లాడుకొనవలసివచ్చినను వేంకటనారాయణగారి యింటికి వచ్చెడివారు. ఎవ్వరేవారంటు తప్పించుకొనవలెనని తలచినను వేంకటనారాయణగారియింటికి వచ్చెడివారు. వేంకటనారాయణగారును వారిసతియు వచ్చినవారి నాదరించి వలయు సౌకర్యముల నొసగుచుండెడివారు. ఆకాలములో వెంకటనారాయణగారు మంచిసలహాదారుగా నుండి పనిచేసి రేకాని వారు సాహసించి ముందున కడుగిడలేదు.

కాని వీరి సతి యట్లుగాదు. ఆనాడు మంచివిప్లవకార్యులతో సమముగా పనిచేయ గలిగినది. ఎట్టిపాగాజూచి జడియు నాకాలములో ఆమె స్త్రీయయ్యు ధైర్యోత్సాహములతో ముందంజవేసి విప్లవమునకు సాయ మొనర్చినది. ఎవరి కేవార్త చేరవలసివచ్చినను ఆమెమూలమున చేరుచుండెడిది. ఎవ్వరికే అత్యంతరహస్యమైన జాబు చేరవలసివచ్చినను ఆమె తీసుకొని వెడలుచుండెడిది. దుస్తులమార్చియు, వివిధవేషముల వేసియు పోలీసులకు చిక్కకుండ విప్లవకారులకు మంచిసహాయ్యమును జేసినది. ఆనాడు ఆయువతి యొక్క త్రియే.

ఒక్కనా డీమె దొరసానివేషముతో గోదావరి స్టేషనులో దిగినది. పోలీసువారు చూచిరి. వెన్నంటిరి. రెండు మూడు సందులు దాటినది. మాయ మయినది. పోలీసువారి కామెం చపారా దొరక లేదు. అప్పు డీమె తిన్నగా మాయింటికే వచ్చినది. ఈదొరసాని వేషములోనున్న యీ మహాసోదరిని

మాతల్లిఁజూచి యాశ్చర్యపడినది. "అమ్మా! ఇది యేమిటి" అని ప్రశ్నించినది. ఆమె ప్రేలితో మాటాడవలదని సౌంజ్ఞ చేసినది. లోనికి వెడలి ఆవిదేశవేషమును తీసివేసి మోమున కింత పసుపు రాచుకొని స్నానముచేసి పట్టుచీర కట్టుకొని పళ్ళెములో రెండుపళ్ళు కొన్నిపువ్వులు పెట్టుకొని చేతితో చెంబు నీళ్లు పట్టుకొని రహస్యమైన జాబులు మొలలో దాచుకొని తిన్నగ కాలినడకను దేవాలయమున కేగి అక్కడనుండి బండి కట్టించుకొని తిన్నగ తనయింటికి పోయినది. భర్త యీమెను జూచి ఎప్పుడు వచ్చితివి. ఈవేష మేమి యని ప్రశ్నింప పోలీసులు వెన్నంటుట తాను తనపుట్టిల్లయిన మాయింటికి వచ్చుటాది సర్వవిషయముల దెల్పి తాను తెచ్చిన రహస్యమైన జాబును నాతని కిచ్చినది.

ఇట్టి ధైర్యస్థైర్యములతో ఆనాటికాలములో పనిచేసిన ఆయువతి యీరచయితతో నేకగర్భజనిత – ఆమె 1914 సం॥న బొంబాయిలో మరణించినది.

1908 సం॥రమున గోదావరి పుష్కరసమయమున శ్రీశాస్త్రియు, వంగల వెంకటనారాయణగారును గలిసి "యాత్రికుల సౌకర్యార్థము అన్నివిషయములు తెలిసికొనవచ్చును". అని యొకబోర్డును గట్టి యక్కడ కచ్చేరిని బెట్టుకొని యాత్రికులకు వలయు సౌకర్యము లన్నియు జూచుచుండిరి.

నాటికలెక్టరుదొరగారి కది కష్టముగా దోచి యా బోర్డును తీయుఁభచివేయు మనెను. అంధులకు వంగల వెంకట్ట

నారాయణగారును, శ్రీశాస్త్రియు అజ్ఞాతగిలి మొదురుసమాధానములుచెప్పుచుపోలీసు సూపరింటెండెంటుతో దెబ్బలాడగా కలెక్టరున కావిషయము తెలిసి శాస్త్రిని వచ్చికలిసికొన వలసినదని యప్పటి తహసీల్దారైన దావులూరి ఉమామహేశ్వరరావుచే కబురంపెను. అందుపై ఉమామహేశ్వరరావు మండపేటవచ్చి శాస్త్రిని కలిసికొని యాతనిని వెంటబెట్టుకొని కాకినాడ కలెక్టరుగారిదగ్గఱకు దీసికొనివెళ్ళెను. కలెక్టరుగారు శాస్త్రిని "అరెష్టు" చేయుటకు ప్రభుత్వమువా రనుజ్ఞ నిచ్చిరనియు, కాని జిల్లాలోని శాంతికి భంగము కలుగకుండుటకై "అరెష్టు" చేయదలచుకొన లేదనియు దెల్పుచు నిట్టిరాజకీయ విప్లవోద్యోగములలో సంబంధము పెట్టుకొనవలదని చెప్పెను.

రెండుమూడు నెలలలో కాకినాడలోని జిల్లాకలెక్టరు Ashi దొర తిరునల్వేలిజిల్లాకు మార్చబడెను. కాని యప్పటి కప్పుడే తిరునల్వేలిలో విప్లవాగ్నిజ్వాలలు జిల్లాయంతటను విజృంభించినవి. కలెక్టరుదొరను రైల్వేస్టేషనులో రైలుబండిలో నుండగా విప్లవకారులువచ్చి 'రివాల్వరు'తో గాల్చి చంపివేసిరి.

కాని శాస్త్రి నింతటితో ప్రభుత్వమువారు వదలిపెట్టలేదు. ఈతనిపై నొక "వారంటు" బుట్టించి పట్టుకొన ప్రయత్నము చేయగా రాజమహేంద్రవరములోని మిత్రులకాసంగతి తెలిసినది. రహస్యముగా శాస్త్రిని రావించి రాత్రి పండ్రెండుగంటలకు గున్నేశ్వరరావుప్రభృతులు వలసిన డబ్బునిచ్చి శాస్త్రిని బొంబాయి పారిపోవలసినదని చెప్పి యిరువురును గోదావరిని దాటుటకు సాహాయ్యమిచ్చి పంపివేసిరి. ఆ

రాత్రికిరాత్రి గోదావరినిదాటి నిడదవోలు కాలినడకను వెళ్ళి
యక్కడనుండి రైలుమీద బెజవాడకుపోయి యక్కడ స్వరా
జ్యపత్రికాలయమునకు వెడలునంతకి అక్కడ ప్రభుత్వోద్యోగి
పత్రికాధిపతిపై వారంటు సిద్ధముచేసికొని "అరెస్టు" చేయు
టకు చూచుచుండెను. ఆస్థితిలోనున్న పత్రికాధిపతిని కలిసి
కొని ప్రసంగించి శాస్త్రి తనస్థితిగతులను జెప్పుకొని నాటిరేయి
బయలుదేరి బొంబాయి జేరి J. N. Podhar జె. యన్.
పోద్దార్ అనువారియింటికి వెళ్ళెను. ఈ Podhar అనువాడు
జపానులో వంగల వెంకటనారాయణగారికి సహాధ్యాయి.
అందుచే వెంకటనారాయణగారు పోద్దారునకు జాబునిచ్చి
శాస్త్రిని బంపించెను. అచ్చట మహీంలో శాస్త్రి పోద్దారును
కలిసికొనెను. బొంబాయిలోగూడ సరిగ నిట్టులే పరిస్థితులు.
పోద్దారుబాంబులుచేసి నూతిలో బడవేసినట్లు పోలీసువారికి
పంపిన దొంగరిపోర్టుమూలమున దెలియవచ్చినదనియు, పోలీసు
కొలదిగంటలలో వానియింటికి తనిఖీకి వచ్చెదరనియు తెలిసి
కొని పోద్దారు కనిపెట్టుకొనియుండగా శాస్త్రి వానియింటికి
బోయి వానిని గలిసికొనెను. రెండునిమేషములలో నొకరిసం
గతి నొకరు తెలిసికొనిరి. శాస్త్రిని కాల్పత్రికా కార్యాల
యాధికారియైన పరంజపాయిగారి దగ్గఱకు తీసికొనిపోయెను.
పరంజపాయిపై బొంబాయి హైకోర్టులో రాజద్రోహనేరము
క్రింద కేసు తేబడినది. పరంజపాయి స్వయముగ దనపక్షమున
దానే వాదించుకొనుచున్న సమయమది. ఆరోజులలో శాస్త్రి
పరంజపాయి యింటికి వెడలెను. పరంజపాయి తనచరిత్ర

యావత్తు శాస్త్రికి జెప్పెను. శాస్త్రి తనసంగతి పరంజపాఇకి దెలియజేసెను. ఇరువురును మిత్రులైరి. శాస్త్రికి వలయుసాకర్యము లన్నియు రెండునిమిషములలో నాతడు సమకూర్పగలిగెను. బస, భోజనసదుపాయము, వలసిన గ్రంథములు, ధనమునిచ్చి శాస్త్రిని బహుమర్యాదతో నాదరించెను. అట్లు శాస్త్రి యజ్ఞాతవాసమందు రెండునెలలు గడపెను. శాస్త్రిని వెదకివెదకి పోలీసువారు వారంటు రద్దుచేసికొనిరి కాబోలు. శాస్త్రి మఱి మూడుమాసములకు రాజమండ్రికి వచ్చెను. కాని పోలీసువారు వీనిని వెంబడించుచు రహస్యపరిశోధనము చేయుచు వచ్చిరేగాని యేవిధమగు కేసును బెట్టలేదు. అందుచేతనే శాస్త్రి యాంధ్రులలోని కెల్ల ప్రథమవిప్లవకారుడని చెప్పవలసియున్నది. విప్లవకారు డనిపించుకొనుటకు శాస్త్రి యెంతయు గర్వపడుచుండును. ఆకాలములో శాస్త్రి మారు వేషములోనే సంచారము గావించెడువాడు. వీనికి తురక వేషము బాగుగా సరిపోయెడిదియని నేటిమిత్రులు చెప్పుచుందురు.

ఈ రీవిధముగ 1910 సం॥రము ఆఖరువఱకు నాంధ్రదేశమంతయు బ్రచారము గావించి 1911 సం॥రములో వైద్యవిద్య నభ్యసించుటకై కలకత్తా వెడలెను. అక్కడ నాలుగు సంవత్సరములుండి వైద్యమును నేర్చికొనుచు నక్కడి ప్రముఖులైన శ్యామసుందరచక్రవర్తిగారి చెలిమిని సంపాదించిరి. వీరచ్చట 1914 సం॥రము వఱకునుండి వైద్యవిద్యను సంపూర్ణముగ నభ్యసించి వచ్చిరి. వీరితో నాడు కలకత్తాలో జదివిన యాంధ్రులు డాక్టరు బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యముగారు,

వేదాంతం వెంకటకృష్ణయ్యగారు ప్రభృతులు. వీరందఱితోడను శ్రీశాస్త్రిగారు విద్య నభ్యసించిరి. కాని పర్యవసానమేమి? కలకత్తానుండి ఇంటికి వచ్చిన మఱుచటిదినమున నరెస్టుచేయబడి వీరు చెన్నపట్టణము తీసుకొని పోబడిరి. కారణము?

రోడ్డా కంపెనీ.

శాస్త్రి కలకత్తాలో జదువుచున్న 1914 సం॥రమున కలకత్తాలో నొకకంపెనీ యుండెడిది. ఆకంపెనీపేరు రోడ్డా అండ్ కంపెనీ. ఈవర్తకులు తుపాకులను, పిస్తోళ్ళను, మందుగుండుసామానులను విక్రయించుచుండువారు. విప్లవోద్యమమునకు సంబంధించిన యొక పెద్దచోరీనేరమీకంపెనీలో జరిగినది. 4 ఆగస్టు 1914 సం॥రం తేదీ అందఱకు జ్ఞాపకమున్న తారీఖే. ఏలయన నాడే మొదటి ప్రపంచసంగ్రామమునకు బ్రిటిషుప్రభుత్వము యుద్ధప్రకటనము చేసినది. ఈప్రకటనపైన మఱిపదిదినముల కనగా 14 ఆగస్టు 1914 సం॥రం తేదీని రోడ్డా కంపెనీవారికై విదేశమునుండి 202 పాకేజీలలో పిస్తోళ్లను, మందుగుండుసామానును, దిగుమతి కాబడినవి. రోడ్డాకంపెనీ యుద్యోగస్థులలో మిక్కిలి మంచివాడు నమ్మకమైనవాడు నగు గుమాస్తాకు వలసిన కాగితముల నిచ్చి కష్టమ్సుకచేరికి పంపించి వానిని తమకు వచ్చిన 202 కేసులను సరకు నిలువకొట్లలోనికి బంపవలసినదిగా జెప్పిరి. అత డతిశ్రద్ధాభక్తులతో సముద్రపు టొడ్డున నున్నకష్టమ్సు కచ్చేరికివెళ్ళి యక్కడనుండి తనస్వంత కంపెనీకి (అనగా రోడ్డా అండ్ కంపెనీకి) 192 కేసులు దిగుమతిచేసి యానాటి కింతకంటె బంపుటకు వీలులేకపోయినదని

మాత్రము కచ్చేరీలోని ముఖ్యోద్యోగులకు దెల్పి యింటికి వెడలిపోయినాడు. కాని యాత డానాటినుండి యీనాటివఱకు గంపెనీలోనికి వెడలలేదట. అతడు కంపెనీకి వెళ్ళకపోవుటతో కుదిరిన బాగుండియుండును. కాని యట్లు జరుగలేదు. కష్టమ్ము ఆఫీసులో దిగబెట్టి వచ్చితినని చెప్పిన మిగిలిన పది కేసులును గూడ గంపెనీకి యెప్పటికిని చేరలేదు. కంపెనీవారు మూడు రోజులు ముందువెనుక లాలోచించి తుదకు మూడవనాడు పోలీసువారి కీవార్త తెలుపుడు చేసియున్నారు. ఈపది కేసుల లోను పోయిన సరకుల వివరము మూసూరుపిస్తోళ్లు 50 మాత్రము. వానికి నుపయోగపడు మందుగుండు 46000 నలుబది యారువేల కాట్లుమాత్రము. ఈసరకులలో 44 పిస్తోళ్ళు మొదటినాటిరాత్రియే తొమ్మిది విప్లవసంఘములకు జేరిపోయినవనియు మిగిలిన 6 పిస్తోళ్ళు నెక్కడ దాచిరో తెలియలేదనియు ప్రభుత్వము తలంచినది. మొత్తముమీద 1914 దాటినపిదప నీపిస్తోలు 54 బందిపోటు హత్యానేకములలో నుపయోగపడినట్లు పోలీసు లెక్కలలోనికిమాత్రము వచ్చినది. పోలీసువారి చాకచక్యముచేతను, వారిసునిశితబుద్ధిచేతను, వారికార్యోత్సాహముచేతను 31 పిస్తోళ్ళను దిరిగి యప్పు డప్పుడు రాబట్టుకొనగలిగిరి. ప్రభుత్వమువారీసందర్భమున గలకత్తాలో 150 యిండ్ల నోకేసారి సోదా చేసిరి. అందులో శాస్త్రిబస యొకటి. ఈ సందర్భమున రాష్ బిహారిఘోసును కలిసికొని వారిమైత్రి నీతడు సంపాదించెను.

రాష్‌బిహారిబోసు.

ఈరాష్‌బిహారిబోసు డేరాడూనులో Forest research Institute లో హెడ్‌గుమాస్తాగా బనిచేయుచుండెడివాడు. ఇతడు బంగాళాయువకుడు. విప్లవసంఘనాయకుడు. ఈత డనేక విధముల బ్రభుత్వమును గూల్చద్రోయుమార్గముల నరయుచుం డెను. వ్యాసముల వ్రాసి. ప్రకటించియు, వివిధసంఘముల స్థాపించి ప్రబోధించియు, ప్రభుత్వమునకు గంటకముగ నుండెడి వాడు. 1912 సం॥రం డిసెంబరునెలలో ఢిల్లీలో నూరేగు చున్న వైస్రాయి హార్డింజిమీద బాంబువేసినవాడని ఇటీవల తెలియవచ్చినది. అప్పటినుండియు బోలీసువా రీతనిని బట్టు కొన విశ్వప్రయత్నములు గావించిరి. ఈతని ఫోటోను బహిరంగముగ బ్రకటించి యీతనిని బట్టియిచ్చినవారికి విశేషబహుమానము నిత్తుమని ప్రకటించిరి. కాని యీతనిని బట్టుకొనుట కెవ్వరికిని సాధ్యము కాలేదు. ఢిల్లీకుట్రకేసులోను 1914 లాహోరుకుట్రకేసులోను నీతనిని ముద్దాయిగా బ్రకటించిరి. కాని ప్రభుత్వ మీతనివిషయములో విఫలమనోరథులైరి. ఈత నిని బహుక్రూరునిగ, భయంకరునిగ బ్రభుత్వము తలంచి యెట్టి బహుమాన మిచ్చెదమని ప్రకటించిన నతని నెవ్వరు బట్టి యియ్యలేదు. ఈతడు కాశీలో నివాస మేర్పఱుచుకొనెను. అక్కడ నొకవిప్లవసంఘమును. స్థాపించి పనిచేయ నారంభిం చెను. 1914 సం॥రమునగూడ నీతడు కాశీలోనే నివాస మేర్ప ఱుచుకొనెను. బంగాళీతోటలో బసచేసి యుండుటచేతను, నది వంగదేశీయుల ప్రధానస్థానమై యుండుటచేతను, బోలీసువారి

కీతనియాచోకీ దొరకలేదు. ఈతడు రాత్రులందు బయటికి వచ్చి తనకృత్యముల నెఱవేర్చుకొను చుండెడివా డట. ఇతడు సచ్చీంద్రసానిసంఘములో సంబంధము పెట్టుకొని పనిచేయు చుండెడివాడు. పిస్తోళ్లుపేల్చువిధానమును, బాంబు నుపయోగించుపద్ధతిని నీతడు నేర్పుచుండగా 18 నవంబరు 1914 సంవత్సరము నాటి రాత్రిపూట 2 బాంబుమూతలు చేతిలో ప్రేలి యీతనిని సచ్చీంద్రునిగూడ గాయపఱచినవి. అప్పు డీతడు తననివాసమును మఱియొక చోటునకు మార్చినాడు. అతడచ్చటనున్న కాలములోనే గణేశపింగళే యను పూనాగ్రామనివాసివచ్చి కలిసికొనెను. అతడు చెప్పినమాటలనుబట్టి సచ్చీంద్రునిచే పంజాబులోని విప్లవసంఘమువారి కవసరము వచ్చినదాము సాహాయ్య మొనర్తుమనిచెప్పి వా గ్దానం జేసెను. ఆసచ్చీంద్రుడు 1915 సం॥రములో పింగళేతో కలిసి కాశీ వచ్చి రాష్‌విహారిబోసును కలిసికొనెను. పిదప నాత డలహాబాదున కొక నాయకుని యేర్పాటుగావించి పింగళేను సచ్చీంద్రుని వెంట బెట్టుకొని పంజాబున కరిగెను. ఆనెల 21 తేదీని విప్లవమును సర్వతోముఖముగ విజృంభింప జేయుట కాతడు పూనుకొనెను. కాని యీవిషయములో పంజాబులోని పోలీసువారి కీసంఘసభ్యు డొకడు రహస్యమును బయటపెట్టినట్లు తెలిసి విప్లవమును బయలుదేర దీయలేదు. బోలీసువారి కీరహస్యము తెలిసినది. పెక్కండ్రను బట్టుకొనిరి. రాష్‌బిహారిబోసు లాహోరునుండి కాశీకి వచ్చివేసి యక్కడనుండి కలకత్తా వెడలి అక్కడ తోడి కాశీమిత్రులను గలిసికొని హిమాలయ

పర్వతములకు వెడలిపోవుచున్నానని తెల్పి వెడలిపోయెను. కాశీలోని విప్లవసంఘము రాష్‌బిహారిబోసు యాజమాన్యమునకు వచ్చినపిమ్మటనే యొక గొప్పవిప్లవకేంద్రముగ మార్పుబడినది. 1915 సం॥రములో హిందూదేశమును విడిచి టిబెత్తును దాటి చైనాదేశమును ప్రవేశించెను. అక్కడ చైనానాయకుడైన సన్. యత్. సేనునకు శిష్యుడై కొంతకాల ముండెను. ఆకాలమందే నేటి చైనానాయకుడైన చాంగ్ కైషేకుగూడ శిష్యుడై యీబోసునకు సహాధ్యాయుడై యుండెను. అక్కడ గొన్నినెలలుండి జపానునకు వెడలి యచ్చట హిందూదేశవిప్లవ సంఘమును లేవదీసెను. ఇందులకు జపానుప్రభుత్వము సాహాయ్యమును జేసెను. ఈతడీసంవత్సరములోనే చనిపోయినట్లు పత్రికాముఖమున దెలియవచ్చినది.

శాస్త్రి నిర్బంధము

మిగిలిన పిస్తోళ్ళకై నేటివఱకు వెదుకకపోవుట లేదు కాని పిస్తోళ్ళు దొరకలేదు. ఆయాశ కృశించినది. నిరాశ పెరిగినది. ఏయితరరాష్ట్రముల కవి యెగిరిపోయినవో యెవ్వరి కెఱుక? బెంగాలులోనే యున్నవో? బీహారున కేగినవో? యెవ్వరి కెఱుక? అఱవలే యంది పుచ్చుకొనిరో ఆంధ్రులకే హస్తగతము లైనవో యెవ్వ రెఱుంగుదురు? అందులకే శాస్త్రిని ఆనాడే కలకత్తానుండి వచ్చినవానిని అన్నమైన దిననీయకుండ నరెస్టుచేసి మొదట చెన్నపట్టణమునకును, పిదప బోలీసుదౌర్జన్యములకు బొంబాయి ప్రసిద్ధియన్నట్లు తిన్నగ బొంబాయికిని దీసికొనిపోయిరి. అదివఱ కక్కడకే మైదుగుడు

వచ్చియుండిరి. అటువవాడు శాస్త్రి. అక్కడిపోలీసువా రతిథి పూజాధురంధరులు.వీరికిసున్నీల స్వాగతము బూతుల నష్టోత్తర పారాయణము, లాఠీల పూజ, చపేటముల నర్తన, అర్ధచంద్ర ప్రహారముల విందు, తన్నుల తాంబూలము, పిడికిట దక్షిణలు పోలీసు సంతుష్టిగ సావకాశముగ స్థిమితముగ తీరుబడిగ అతిథి పూజలలో నగ్రగణ్యులుగాన వలదన్నను మోమోటపడిన వారికివోలె వర్షించెడివారు కాని—కాని—వీరో—

కొట్టిన దెబ్బలతో, పొడిచిన పోటులతో, కట్టినబొబ్బలతో, కమలిన గాయములతో, కారెడి రక్తముతో, పారెడి యశ్రులతో,—చెదరని గుండెలు, కదలని నాలుక,పరుండ లేని, కూర్చొన లేని, నిలువ లేని, నడువగ లేని, సడలిన యొడళ్ళతో, నడువని కాళులతో, పగలు రేయియై, రేయి పగలై గడపిన దినయుగములతో, నడపిన దీక్షావ్రతములతో, ఆత్మయెసాక్షిగ, దైవమె తోడుగ, సత్యమె దిక్కుగ, కడుబడలి యొడలు తెలియని బడుగుబాపని శాస్త్రిని జూచుచు గటకటపడువా రెవ్వరచ్చట?

శాస్త్రిస్థితి కేమి? తెలిసియో తెలియకో చేసినాడు. అనుభవించినా డని సామాన్యులు కొందఱు. పోలీసువారికి హృదయమే లేదా? ఉన్నదేది? అది దారువా? పాషాణమా? లోహమా? వజ్రమా? అది వీరికి స్పందింపదా? యమకింకరులకైన దయాదాక్షిణ్యము లుండునే. వీరిలో నామానవ హృదయ లక్షణమే మాసిపోయినదా? యని తలంచు దేశభక్తి కలవారు మఱికొందఱు పోలీసువారి కార్యదీక్ష, ధైర్య

సాహసములు. సత్యాన్వేషణబుద్ధి. స్త్రీభక్తి కాంచి సంత రించి రాజకేనాఘసంఘసలు కొందఱు ఇది మాయాలోకము. కాలగర్భమం దెన్ని శోకములు పడవలసియున్నదో యెవ్వరి కెఱుక? మనము కట్టి తోలుబొమ్మలము. సూత్రధారుడు పర మేశ్వరుడు. అతని యాజ్ఞ నుల్లంఘింపలేము. ఏని పాతకమం దీకిట్టి దెబ్బలు తినవలసిన యోగమున్నదేమో, ఇం దెవ్వరి తప్పును లేదు. అను పరమవేదాంతులు కొందఱు నై మాట్లా డుకొన జొచ్చిరి. మొత్తముమీద నెవ్వరికిని మాట్లాడినను నంత జీవిత విషయమునే మాత్రము మాట్లాడుకొన జొచ్చిరి. ఇట్లు ఒకనాడా? ఒక వారమా? ఒమాసమా? కాదు ఆరుమాస ములు, అర్ధవత్సరము. ఒకే బాధయే. ఒకే యమయాతనయే. తేళ్ళ కలుగులో వాసమా? పాములపుట్టలో బిరుదుకా? పులుల గుహలో దల దాచుకొనుటయా? భూతగృహమున బొద్దు పుచ్చుటయా? పోలీసుల యావాసములో నివాసమా? నిత్య యమసందర్శనముతో, ప్రత్యక్షనరకములో బాధపడి, క్రుంగి, కృశించి, శల్యమాత్రావశిష్టుడై యెదలో ధైర్యము, చేతిలో ప్రాణము కలిగి యున్నవాడనుచు బ్రతికిన వీరుడు శాస్త్రి. వీరితో బాటు శిక్షలందిన వారిద్దరు బంగాళాయువకులు, ఒక గుజరాతీయువకుడు, ఒక మహారాష్ట్రుడు, వేఱొక్క యాంధ్రుడు. వీరందరిపై, కుట్రనేరము పెట్టవలెనను ప్రభుత్వమువారి యాలోచనము సాగలేదు.

ఈసమయముననే దేశోద్ధారక నాగేశ్వరరావుపంతులు గారు బొంబాయి కేగినప్పుడు వీరినందరిని కలిసికొని మహాను

వందల రూపాయలును, గ్రామమందలి పెద్దలకు జాబులును వ్రాసి వారిసానుభూతిని సంపాదింపజేసిరి. దానిఫలితముగ వీరు శిక్షింపబడకుండ విడుదల జేయబడిరి.

అక్కడనుండె తిరిగివచ్చినపిదప వైద్యవృత్తిని విజృంభింప జేసెను. అది యేనాలు గైదువత్సరములు సాగినదో ఇంతలో హోంరూలు హడావడి. అంతలో కాంగ్రెసుపునరుద్ధరణ. మఱికొంతలో, అల్లూరి సీతారామరాజుగారి గడబిడ. సీతారామరాజుతో శాస్త్రికి సంబంధ మున్నదని ప్రభుత్వమల్లడి తల్లడ పడినది. అనుమానము తగిలినప్పుడు వీరిని, వీరి గృహమును సోదాచేయుట ప్రారంభించిరి. వీరివెంట పోలీసు వారిని తైనాతీ వేయుట ప్రారంభించిరి. ఈహడావడి 3 సం॥రములుమాత్రము జరిగినది. కాంగ్రెసు పునరుద్ధరింపబడినపుడు శాసనసభాబహిష్కారోద్యమమును, నోవోటుకాంపెను ప్రారంభించినప్పుడు శాస్త్రిని, ఉప్పలగుప్తం పోలింగుపరియాలో ప్రచారమునకు బంపగా వీరొక్కరే ఒక్కవోటుపడకుండ కాళీపెట్టెల తిరుగ గొట్టింప గలిగినారు. 1930 లో జిల్లాలోని నాయకులు కారాగారములకు వెళ్ళగా నప్పటికి మిగిలిన పెద్దలలో నొకరగు బిక్కిన వెంకరత్నముగారు జిల్లానాయకులుగ నియమింపబడినప్పుడు వా రుప్పుసత్యాగ్రహోద్యమస్థానమైన కాకినాడను వీడి స్వగ్రామమైన చోడవరము వెళ్ళి వారియింటిలోనేయుండి ఈ యుద్యమమును నడుపసెంచి వెడలిపోయిరి. కాని శాస్త్రి కాకినాడలోనే యుండిపోయి యాయుద్యమమును స్వతంత్రముగ నడపుట కారంభించినారు. తిరిగి యుద్యమము

దిగ్విజయముగ సాగ నారంభించినది. ప్రభుత్వముదీనిని గుర్తించిరి. కొలదిదినములలో వీనిని నేను చెఱసాలలో కలిసికొంటిని. మే మిరువురమును రాజమండ్రిజైలులోనుంటిమి. కొలదికాలము గడచినపిమ్మట మమ్ముల నేబదితొమ్మండుగురను రాయవెల్లూరు జెయిలునకు మార్చిరి. అదియే మొదటిజట్టని నాకు జ్ఞాపకము. నేను నాశిక్ష సంతను రాయవెల్లూరు జైలునందే గడపితిని. శాస్త్రియక్కడనుండి మద్రాసునకును మద్రాసునుండి అల్లిపురం జైలునకును మార్చబడినాడు.

హిందూదేశ స్వాతంత్ర్యయుద్ధము.

ఈ 1930 సం॥ యుద్యమములోను, అంతకుముందు వంగాళావిభజనయుద్యమములలోగూడ వినాయక దామోదర సావర్కారుగారి "హిందూదేశ స్వాతంత్ర్య యుద్ధము" అను గ్రంథము విరివిగ బ్రచారములోనికి వచ్చినది. ఈగ్రంథము మొదట 1906, 1907 సం॥రములలో మహారాష్ట్రభాషలో వ్రాయబడినది. 1907 సం॥రములో నింగ్లీషుభాషలోనికి దర్జుమా చేయబడినది. 1908 సం॥రములో జర్మనీలో ముద్రింపబడినది. బొంబాయిలో క్రొత్తగా పెట్టబడిన దామోదరుకంపెనీవారికి పాలడబ్బాలవ్యాపారము కలదట. వీరు సరకు జర్మనీనుండికూడ దిగుమతి చేసికొనుచుండువారట. ఒకనాటి సరకులలో పాలడబ్బాలలో 'హిందూదేశ స్వాతంత్ర్యయుద్ధము' అను గ్రంథపుప్రతులు వచ్చినవట. శాస్త్రి బొంబాయి వెళ్ళి యవి కొన్ని తెచ్చినాడట. ఆద్వారమున నాగ్రంథము లాంధ్రదేశమున కందిపోయినవి.

హిందూదేశరాజకీయములు గాంధీగారినాయకత్వము క్రింద నుండినను వివిధరూపములు దాల్చుచు వచ్చినవి. అందుచే సత్యాగ్రహోద్యమము విరమింపబడి శాసనసభాప్రవేశోద్యమము తీవ్రరూపమును దాల్చినప్పటినుండియు శాస్త్రి గాంధీగారి యాధ్రమశాఖలోనుండి తప్పుకొనెను. వినాయక దామోదర సావర్కారు నాయకత్వముక్రిందకు వచ్చిన హిందూమహాసభలో సభ్యునిగజేరి పనిచేయ ప్రారంభించెను. వినాయక దామోదర సావర్కారు వ్రాసిన హిందూపదపాహి యను గ్రంథమును బహుమృదుమధురశైలిలోనికి సంపూర్ణముగ తర్జుమా జేసియుండెను. హిందూమహాసభానిర్ణయముల బాటింపుచు హిందూమతోద్ధరణముగూడ చాల ముఖ్యమైనదను నమ్మకముతోనుండి ఈ హిందూమహాసభకు సంపూర్ణ సానుభూతిని జూపుచుండెను. ఇందులకై యాతడు విశేషగ్రంథ పరిశోధనముగూడ జేసెను. ఒకనాడు తానొక గ్రంథమును దెచ్చి నాచేత బెట్టినాడు. ఆగ్రంథముపేరు Gandhi Muslim Conspiracy. ఆగ్రంథమును చదివినపిదప తనలోకలిగిన మార్పును చెప్పినాడు. కొంతవిషయము గ్రంథమునుండి చదివి వినిపించియున్నాడు. గాంధీగారు హిందూదేశమును మహమ్మదీయులకు వశముచేయుచున్నాడని శాస్త్రి అభిప్రాయపడినాడు. ఆ గ్రంథములోని పేరాల నుదహరించుచున్నాను.

"Maulana Mahammad Ali complained about political leaders taking him to task for sending a wire to the Sultan of Kabul. uring him not to make

peace with the British Government. I too urged that it was not a wise step that he had taken. Brother Mahammad Ali took me aside and taking out a paper from his hand bag gave a draft of a telegram to me to read. What was my astonishment when I saw the draft of the self same telegram in the peculiar hand writing of the father of the non-violent non-co-operation movment."

Mahatmajis reply to the above is published in Harijan of 10—2—1940.

"I do not remember having drafted any telegram on behalf of Maulana Mahamed Ali to the then Amir. The alleged telegram is harmless in itself and does not warrant the deduction drawn from it. The late Swamiji never reffered the matter to me for confirmation.

(*Gandhi Muslim Conspiracy. Page 7.*

"బ్రిటిషుప్రభుత్వముతో సంధి చేసుకొనవలెనని నేను కాబూలులోని సుల్తానుగారికి తంతివార్త నిచ్చితినని రాజకీయ నాయకు లందఱు నామీద కక్ష వహించుచున్నారు. నేను కూడ అది మంచిపని కాదని చెప్పియున్నాను. కాని సోదరుడు మహమ్మదాలి నన్ను ప్రక్కకు తీసుకొనివెళ్లి తనచేతిసంచిలో నున్న వ్రాతప్రతియగు తంతిని తీసి నాచేతికిచ్చి చదవమని చెప్పినాడు. ఆతంతి దౌర్జన్యరాహిత్య సహాయనిరాకరణోద్యమమునకు నిర్మాత యగువాని దస్తూరీలో నుండుటచూచి నే నత్యాశ్చర్యము నందితిని" అని స్వామి శ్రద్ధానందుడు

వ్రాయగా దానికి గాంధీగారు తమ హరిజనపత్రికలో ది 10_2_1940 సం॥ తేదీని "నేను మౌలానా మహమ్మదాలి గారికి ఆఫ్ఘనిస్థానపు అమీరుగారికి పంపుటకై యేతంతియును వ్రాసి యిచ్చినట్లు జ్ఞాపకము లేదు. నేను వ్రాసితినని యూగో పింపబడిన తంతి ప్రమాదకరమైనదిగాని, అందుండి సారాంశ ములు గ్రహింపవలసినదిగాని కాదు. చనిపోయిన స్వామిజీ (శ్రద్ధానందస్వామి) నాకీవిషయమును నిర్ధారణకొఱకు ము న్నెన్నడు తెలియపఱచియుండలేదు" అని గాంధీగారు సమా ధానమిచ్చిరి.

ఇది యిటుండ నిమ్ము.

"It is the Muslims who will impose their will by force singly or with British assistance on an unresisting India. If I can carry the congress with me I would not put the Muslims to the trouble of using force. I would be ruled by them for it would still be Indian rule."

[*Harijan of 23—3—1941*]

"ఎదిరింపని హిందూదేశముపై బ్రిటిషుప్రభుత్వమువారి సహాయ్యముతోగాని మహమ్మదీయులు తమంత తాముగాని శక్తిని వినియోగింతురు. నేను కాంగ్రెస్సును నావెంట తీసికొని పోగలుగుదునేని మహమ్మదీయులకు శక్తి నుపయోగింపవలసిన శ్రమ నీయదలచుకొనలేదు. నేను వారిచేత పరిపాలింపబడు దును. ఎందుులకనగా ఆపరిపాలన యింకను హిందూస్థానపాలనయే"

అని గాంధీగారు హరిజనపత్రికలో 23_3_1940 సం॥రం తేదీని వ్రాసిరి.

"ఇందుచే హిందూదేశములో గాంధీగారు తిరిగి మహా మ్మదీయులకు చేయూతగ నున్నారు. నా కది యెంతమాత్ర మిష్టము లేదు. పైశత్రువైన బ్రిటిషుప్రభుత్వముకంటె నింటి లోని శత్రువగు మహమ్మదీయుల సమస్య పరిష్కరించుకొన దలచి నేను హిందూమహాసభాసభ్యునిగ జేరియున్నాను" అని శాస్త్రి విస్పష్టముగ తనరాజకీయదృక్పథమును మార్చుకొని నట్లు చెప్పినాడు. మరియు తాను "హిందూమహాసామ్రాజ్య" మను గ్రంథమును తెనిగించుటకు ముఖ్యకారణము హైందవో త్కృష్టత నిరూపణము చేయుటేయనియు అదియే తన యాశ యమనియు గూడ వాకొనియున్నాడు.

వీ రి గు ణ ము లు

ఆంధ్రరాష్ట్రములోనికి జొరబడిన నూతనరాజకీయపక్ష స్వీకరణమే వీని యాశయముగా గాన్పించుచున్నది. ఇతడు దేశాభిమాన, మతాభిమానములలో నగ్రగణ్యుడు.

మంచి యావేశపరుడు. ఉపన్యాసకుడు. విప్లవకారుడు.


౮

అయ్యదేవర కాళేశ్వరరావు - సంస్మర్త.

బాల్యము

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు విక్రమనామ సం॥ర పుష్యమాసములో అనగా 1881 జనవరిలో కృష్ణజిల్లాలోని నందిగామతాలూకా నందిగామ గ్రామములోని స్వగృహము నందు జన్మించెను. ఇతడు నియోగశాఖకుజెందిన భారద్వాజస గోత్రజుడు. ఈయన తండ్రిగారు మునగాల జమీందారుగారి వద్ద మేనేజరుగా పనిచేసిరి. తాతగారు నందిగామకు జమీం దారికరణముగా పనిచేసిరి. వీ రుభయులు మంచిసమర్థులని పేర్వడసిరట. తల్లి వరలక్ష్మమ్మగారు చక్కని ఆర్యధర్మముల నలవఱచుకొనిన యువతి. అతిథిసత్కారమున డొక్కా సీత మ్మగారికి తీసిపోలేదని పెద్దలు చెప్పుదురు.

కాళేశ్వరరావు తల్లిదండ్రులకు గారాబు ముద్దుబిడ్డ. ఈపుణ్యదంపతులకు చాలమంది కలిగినను సజీవులై దినదిన ప్రవర్ధమానముగ నెదిగినవాడు కాళేశ్వరరావు ఒక్కడే! ఇతడు బాల్యములోనే నాల్గవతరగతి పరీక్షయం దుత్తీర్ణుడయి తాతగారివద్ద కరణీకపులెక్కలలో నేర్పరి యయ్యెను. ఇంగ్లీషు లెక్కలుకూడ నితడప్పుడు నేర్చుకొనక పోలేదు. నందిగామ యితని కంతవఱకే విద్య నొసగగలిగినది. ఇతనికి 14 వ యేట నందిగామతాలూకాలోని కలవచర్ల కరణం పింగళి వీరభద్రి



అయ్యదేవర కాళేశ్వరరావు

య్యగారి కూతురగు మన్నెంబ యను పదిసంవత్సరముల కన్య నిచ్చి వివాహము గావించిరి. ఈమె తనయత్తగారి యడుగు జాడలలో నడచుచు ఉత్తమ యిల్లాలని పేర్వడసినది. అయ్య దేవరవారింటి కీమె దీపమై శోభను తెచ్చినది. భారతభాగ వతాదిగ్రంథముల జదువుకొనుచు భర్తకు చేదోడు వాదోడుగ నుండి యతని సద్విశేషముల సర్వాంగీణమై యలరారుచు వచ్చిన దట. కాని సంతానము కలుగలేదు.

విద్య

కాశీశ్వరరావు వివాహమును చేసుకొనినపిదప నింగ్లీషువిద్య నభ్యసించుటకై బందరునకు వెడలెను. 1894 సం॥ర మున జూన్ నెలలో బందరు నోబిల్‌కాలేజిలో మూడవ ఫారములో జేరెను. కాని పరీక్షరోజులలోనే కాని పుస్తకము తెరచుటనన్నదో యితడెఱుగడు. ఆటపాటలయందు నభిని వేశము మెండై యున్నది. అయినను విద్య నలవఱచు కొనకపోలేదు. మంచి తెలివి గలవాడని యుపాధ్యాయు లితనిని గుర్తించిరి. అట్లే ప్రతిసంవత్సరము పైతరగతికి పోవుచు వచ్చెను.

అన్నితరగతులలోను ప్రథమునిగ నుత్తీర్ణుడై పెక్కు బహుమతులు పొందియున్నాడు. 1901 సం॥రమున బి. యే. యందుత్తీర్ణు డయ్యెను. గణితశాస్త్రములో మంచి ప్రవీణుడు. యఫ్. యే. పరీక్షలో నుత్తీర్ణుడై లెక్కలలో బి. యే. చెన్న పట్నములో చదివి ప్యాసైనపిదప నింజనీయరింగు కళాశా లలో చేరవలెనని తలచెను. కాని వీరితండ్రిగారి కోరికనుసార

నీయక బందరులోనే చదువమని నిర్బంధించెను. బందరులో చరిత్ర, అర్థికశాస్త్రము, రాజకీయశాస్త్రముల శాఖమాత్రమే కలదు. దానినే కాశీశ్వరరావు చదివి యుత్తీర్ణుడయ్యెను. రాజకీయశాస్త్రము (Political Science) పొలిటికల్ సైన్సులో మంచి యభినివేశమును సంపాదించెను. గొప్ప బుద్ధిసూక్ష్మత కలవాడని వారియుపాధ్యాయులు మెచ్చుకొను చుండెడివారు. బి. యే. పరీక్షయం దుత్తీర్ణుడు కాగానే కళాశాలయొక్క సత్ప్రవర్తనపతక మితని కివ్వబడెను. 1902, 1903, సం॥రములలో నోబుల్ కళాశాలలో చరిత్రకును, గణితమునకును ఆచార్యస్థాన మలంకరించెను. ఆకాలమున విద్యార్థులలో మంచిపలుకుబడి సంపాదించెను. 1904, 1905లో మద్రాసులో 'లా' చదివెను ఇతడు కళాశాలలో చదువుచున్న సమయమున Students debating Society) విద్యార్థుల చర్చాసంఘములో పాల్గొనుచుండెడువాడు. కళాశాలకు సంబంధించిన నాటకములలో ముఖ్యపాత్రముల ధరించుచుండెడివాడు. వీరియభినయాదులు బాగుగ నుండుట జూచి బందరులో నూతనముగా స్థాపింపబడిన హిందూనాటకసమాజమువా రితనిని నటకునిగ జేర్చుకొన ప్రయత్నించిరి. ఇతనికిని జేరవలెనను నుత్సాహముండెడిదిగాని యితని కాచార్యపురుషులైన రఘుపతి వేంకటరత్నంనాయుడు గారు వలదని వారించుటచే నాటకసమాజములో జేరక యున్న కొండెను. పిమ్మట బెజవాడలో లాయరుగా పనిచేయుచున్న కాలములో మూడునాలుగు సంవత్సరములు స్టారు థియేటరు

లో నాటకసమాజమున కథ్యక్షుడుగనుండెను. కాని యేవిధముగ పాత్రలను ధరించలేదు.

సంఘసంస్కరణము

రఘుపతి వేంకటరత్నం నాయుడుగారి శిష్యులై సంఘసంస్కర్తలైనవారలలో కాళేశ్వరరావు ఒకడు. నాయుడుగారి శిష్యులైనవారు పెక్కండ్రు సంఘసంస్కర్తలుగ మారిరి. నాయుడుగారు బందరులో పనిచేసినప్పుడే గాక కాకినాడ కళాశాలలోకూడ పనిచేసినప్పుడు వీరివిద్యార్థులు సంఘసంస్కరణాభిలాషులై బ్రహ్మసమాజకులైరి. వీరి శిష్యులలో నేకొలదిమంది రాజకీయవిజ్ఞానమును సంపాదించిరో గాని మిగిలిన వారందరు సంఘసంస్కరణమునందు ముఖ్యులుగనుండి పనిచేసి నాయుడు గారిశిష్యులను బిరుదముల నార్జించుకొనిరి. ఈసంఘసంస్కరణము నాయుడుగారిలోని ప్రత్యేకలక్షణము. ఈసంఘసంస్కరణమువలన దేశ మెంత ముందునకు వచ్చినదో చెప్పలేనుగాని పెక్కండ్రు వారిశిష్యులై సంఘసంస్కరణమునకు దారితీసిరన్ని చెప్పవలెను. అట్టిమార్గమున సంచరించినవారలలో కాళేశ్వరరావు ఒకడని చెప్పియున్నాను. ఈయన హైస్కూలులోను కళాశాలలోను చదువుకొనుచున్నకాలము మత, సంఘసంస్కరణలకు ప్రసిద్ధి కెక్కిన కాలము. బందరులో బ్రహ్మసమాజము, ఆర్యసమాజము, దివ్యజ్ఞానసమాజము, హిందూసమాజము, చురుకుగా పనిచేయుచుండెడివి. వారివారి నాయకులు వచ్చి యుపన్యాసముల నిచ్చుచుండెడివారు. క్రైస్తవబోధలు

కూడ జరుగక పోలేదు. ఆనాటిసంఘ సంస్కర్తలలో వేంకట రత్నం నాయుడుగారు శిఖామణి. పైగా వారాచార్యపురుషులు. అందుచే వారిబోధనలు కాళేశ్వరరావుకు బాగుగ రుచించి వారిశిష్యుడై సంఘసంస్కర్త యయ్యెను. ఈయన దేశసేవాపరాయణత్వమునకు నాయుడుగారు కారణభూతులు కారు. 1905, 6, 7 సంవత్సరములలో వచ్చిన తీవ్రరాజకీయాందోళనము వంగదేశవిభజనమునవలన దేశసేవాభిలాష కలిగినది. ఆతుపానులో రాజకీయ మాంధ్రదేశమునకుకూడ కొట్టుకొని వచ్చినది. ఆయాందోళనములో జేరి పనిచేసినవారికి రాజకీయ మబ్బినదిగాని వేంకటరత్నంనాయుడుగారివలన రాజకీయమగు దేశసేవాపరాయణత్వ మలనడినదని తలంచుట ధర్మముగాదు. రాజకీయాందోళనముతోగూడిన దేశసేవాపరాయణత్వమునకు రాజకీయచు లే మానవుని దృక్పథమును మార్చుటకు కారణభూతము లగునుగాని, వేరేదియు గాదు. కాళేశ్వరరావు దేశసేవాపరాయణత్వమునకు కారణములు వేరొకప్రకరణమందు వ్రాయుదును.

రాజారామమోహనరాయలు, వివేకానంద, రామకృష్ణపరమహంస, సీతానాథతత్వభూషణ మొదలగువారి గ్రంథములను చదివి వారి సంఘసంస్కరణాభిప్రాయముల చూరగొనెను. మిషనరీలకళాశాలలమైన నోబుల్ కాలేజీలో బైబిలు పరీక్షవిద్యార్థి చదివితీరవలెను. అట్లే ఈయనకూడ బైబిలు చదివి బహుమతుల పొందుచు వచ్చెరి.

ఈయన స్త్రీసంఘసంస్కరణాభిప్రాయములకు తోడుగ శ్రీ. శ్రీ. కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారి స్నేహము, బాంధవ్యము లభించెను. చెన్నపట్టణములో శ్రీ. శ్రీ. కందుకూరి వీరేశలింగం గారి స్నేహము లభించెను. లక్ష్మణరావుగారి మేనమామ భండారు పరమహంసగారు వితంతూద్వాహము చేసికొని వీరి యింట కొన్నినాళ్ళుండియుండెను. వీర లందరి స్నేహభాగ్యముచే కాశీశ్వరరావు సంస్కర్త యయ్యెను. కందుకూరి వీరేశలింగంగారి ప్రార్థనాసమాజము, కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారి సహాధ్యాయత్వము, పంచముల రాత్రిపాఠశాలలో సహోపాధ్యాయత్వము ఇతనిసంఘసంస్కరణాభిమానమును నినుమడింపజేసెను. ఆకాలములోనే గుంటూరులో వితంతూద్వాహముల జరిపించుచూ సంఘసంస్కరణోద్యమమును నాల్గుపాదముల నడిపించుచున్న ఉన్నవ లక్ష్మీనారాయణగారితో నితడు కలిసి పని చేయుచుండెడివాడు. బెజవాడలోని హరిజనవసతిగృహమున కితడు చాలకాల మధ్యక్షుడుగా నుండెను.

ఈయన జాతిమతకులవిభేదముల పాటింపక భోజనాదికములు గావించుచుండెడివాడు. వీరి యింట మొదటినుండియు హరిజనుడే యింటిసేవకునిగ నుండి సమస్తకార్యములలో పాల్గొనుచుండును. కులభేదములు వీలయినంత త్వరగా కూకటివేళ్ళతో పోవలెననియే కాశీశ్వరరావు సిద్ధాంతము. వివిధమతస్థులమధ్యగూడ సంతర్వివాహముల నంగీకరింపుచు నుపన్యాసాదికముల నిచ్చుచుండెడివాడు. సర్వమానవుల సమానత్వము

సోదరత్వము, ఏకేశ్వరోపాసనము ఈయన కభిమానవిషయములు. ఈమూలసూత్రముల నిటీవల నీయన వ్రాసిన యుపనిషత్సారములలో స్పష్టీకరించిరట. హరిజనపాఠశాల నొక దానిని స్వంతఖర్చులమీద పెక్కువత్సరములు నడపి హరిజనోద్యమములో ప్రముఖస్థానమును వహించెను. 1916 సం॥రమున రామమోహన గ్రంథాలయములోనికి హరిజనులను రానీయకూడదని పూర్వాచారపరాయణులు గావించిన యాందోళనము నెదుర్కొని ధారాళముగ వారిని గ్రంథాలయములోనికి వచ్చునట్లు చేసెను. 1917 సం॥రమున వీరి సహాయ్యమున ప్రథమ ఆదిమాంధ్రమహాసభ భాగ్యరెడ్డివర్మగారి యధ్యక్షత క్రింద బెజవాడలో జరుపబడెను. ఈహరిజనోద్యమములో రాయుడు గంగయ్య, జి. రామచంద్రరావు, వెల్లంకి కృష్ణమూర్తి, వేమూరి రాంజీరావు, చుండ్రు వెంకయ్యగార్లు వీరి కాప్తమిత్రులైరి. వితంతూద్వాహము, రజస్వలావివాహము, విదేశగమనము, హరిజనుల అస్పృశ్యతానివారణము గావించుచున్న కాశీశ్వరరావును వారిమిత్రులను 1907 నుండి 1909 వఱకు నాటిసంఘము వెలివేసినది. కాని నాటియువకబృందము కాశీశ్వరరావుపక్షము వహించుటచే వెలి నిష్ప్రయోజనమైనదట.

ఆకాలములోనే కీర్తిశేషులయిన కొమర్రాజు లక్ష్మణరావుగారి అక్కగారు భండారు అచ్చమాంబగారు విదుషీమణియై యబలాసచ్చరిత్రరత్నమాల యను గ్రంథమును రచించి ప్రకటించెను. ఈగ్రంథ మాకాలములో ప్రజల నధి

దటి నాకర్షించెను. ఆమె భర్తతోకూడా పూనానగరమునుండి బందరువచ్చి కాశీశ్వరరావుయింట నతిథిగా నున్నప్పుడు కాశీశ్వరరావు నితరమిత్రులు కలసి చాలమంది స్త్రీలను పోగుచేసి స్త్రీలసభ జరిపించిరి. ఆమె యుపన్యాసఫలితముగ బృందావన స్త్రీసమాజ మేర్పాటయినది. ఆమె ఆంధ్రదేశములో సంచారముచేసి పెక్కుచోట్ల స్త్రీసమాజముల నెలకొల్పెను. కాశీశ్వరరావు లాయరైన పిదప బెజవాడ మొదలగుచోట్ల స్త్రీసమాజములకు మంచిప్రోత్సాహ మిచ్చెను. ఈరీతిగ కాశీశ్వరరావు సంఘసంస్కరణమును నాచరణలో బెట్టెను.

వీని దేశసేవాపరాయణత్వము.

కాశీశ్వరరావు విద్యార్థిగానున్నప్పుడు రాజకీయములనుగూర్చి చదివెను. రామేశచంద్రదత్తు, దాదాభాయి నౌరోజీ, రెనడె, తిలాంగు మొదలగువారి యార్థికగ్రంథములు చదివెను. గాంధీగారు దక్షిణాఫ్రికాలో భారతీయుల హక్కులకై జరుపుచున్న సత్యాగ్రహముయొక్క దినదినాభివృద్ధి పత్రికలలో శ్రద్ధగాచదివి భావోద్రేకమును పొందుచుండెను.

1905, 6 సంవత్సరములనుండియు బంగాళావిభజనములోనుండి గొప్పజాతీయోద్యమము విజృంభించెను. అచ్చట బంగాళావిద్యార్థులు స్వదేశీవ్రతముపూని స్వదేశవస్త్రములను స్వదేశసరుకుల నింటింటికి గొంపోయి అమ్ముచు నాంగ్లేయవస్తు బహిష్కారమును బోధించుచుండిరి. కాని మద్రాసులో పెద్దలు మేల్కొనలేదు. విద్యార్థులైన కాశీశ్వరరావు, హనుమంతరావు

రావు, గొల్లపూడి సీతారామశాస్త్రి, దొరస్వామిఅయ్యర్, చక్రయ్యశెట్టి మొదలగువారును స్వదేశమిత్రక పత్రికలో సహాయసంపాదకుడుగనున్న శ్రీ. శే. సుబ్రహ్మణ్య భారతిగారును కలసి ఒకగొప్ప విద్యార్థిమహాసభను సముద్రతీరమున గావించి జాతీయోద్యమమును బలపరుచుచు బంగాళావిద్యార్థుల నభినందించుచు నుపన్యాసములనిచ్చిరి. దానికి హిందూ, స్వదేశమిత్రను పత్రికలస్థాపకులును నగు జి. సుబ్రహ్మణ్యఅయ్యరుగా రధ్యక్షత వహించిరి. దీపావళిభిక్షలు వసూలుచేసి స్వదేశపరిశ్రమలు చదువుకొనువారికి విద్యార్థి వేతనముల నిచ్చిరి. అప్పుడు వీరందరిచేతను స్వదేశదీక్ష గైకొనబడెను. అప్పటినుండియే దృఢమైన జాతీయవాది యయ్యెను. అప్పటి నుండియే దేశసేవాపరాయణత్వ మలవడినది.

ఈతని న్యాయవాదిత్వము

1906 సం॥రమున ఈతడు మద్రాసులో బి. యెల్. పరీక్షలో కృతార్థుడైనపిమ్మట గుంటూరులో వకీలుగాను, రాజకీయనాయకులుగాను పనిచేయుచున్న శ్రీకొండా వెంకటప్పయ్యపంతులుగారివద్ద మూడునెలలు పనినేర్చుకొనివచ్చి జూన్ నెలలో బెజవాడలో న్యాయవాదివృత్తి నెలకొల్పెను. అట్లు న్యాయవాదివృత్తిని నెలకొల్పిన కొలదికాలములో ప్రభుత్వములో గొప్పయుద్యోగములోనున్న ఈయనమిత్రు లొకరు రివెన్యూడిపార్టుమెంటులో గౌరవమైన యుద్యోగ మిచ్చెదనని వ్రాసి నంపించెను. కాశీశ్వరరావు దానిని నిరాకరించెను. ఆజిల్లా

లోనేయున్న జమీందారు వీరిని తమకు దివానుగా పనిచేయు మని కోరిరి. కాశీశ్వరరావు దానినికూడ నిరాకరించెను. ఇట్టి యుద్యోగములు వారి మనస్తత్వమునకు సరిపడవనియు, స్వతంత్రవృత్తి నవలంబించెదననియు కాశీశ్వరరావు సమాధాన మిచ్చుచు వచ్చెను.

కాశీశ్వరరావు న్యాయవాదివృత్తిలో నతిత్వరితముగనే యగ్రస్థానమును వహించెను. మంచిసమర్థుడని పేరుగాంచెను. సివిలు, క్రిమినలు, రెవెన్యూ మొదలగు వివిధశాఖలకు సంబంధించిన కేసులలో సమానముగా పనిచేయుచువచ్చెను. అనేకమంది జమీందార్లు, ఇతరజమీందార్లతో పోరాడుచున్న రైతువర్గము, ఈయనకు క్లయింట్లయిరి. మద్రాసు యెస్టేట్సు లాండు ఆక్టునుగూర్చి విశేషానుభవము ఈయనకు కలదు. ఆ విషయములో నీతడెక్కుడు కృషిసల్పెను. ఈవిధముగ 15 సంవత్సరములు న్యాయవాదివృత్తిజేసి ధన మార్జించుకొనెను. 1921 సం॥రమున గాంధీగారి సత్యాగ్రహోద్యమములో ప్రవేశించునప్పటికి ఎలమ యెస్టేటువారి పదివేలరూపాయలు ఫీజు వచ్చే దావాయును ఇరువదియైదువేలు ఫీజులువచ్చే ఇతర దావాలును నీయనవద్దనున్నవని తెలియవచ్చినది. ఇన్నిటికిని స్వస్తిచెప్పి సహాయనిరాకరణవాదిగా మారెను. ఆనాటినుండి ఈయన తనవృత్తిని విసర్జించెను. దానికై జీవితములో తిరిగి వెనుకకు చూడలేదు. ప్లీడరీపట్టాను పొడిగించుకొనలేదు. దేశ స్వతంత్రపోరాటములో త్వరలోనే కారాగారములకు పోవలసి

యుండుననియు, నీపోరాటము లొకటి రెండు సంవత్సరము లలో తేలిపోవక చాలకాలము పట్టుననియు, ఆపోరాటమున కెల్లకాలము సర్వసిద్ధముగ నుండవలసినదేగాని వెనుకంజ వేయ గూడదనియు నీయన యాశయములు. అందుచే నెన్నడు తిరిగి న్యాయవాదివృత్తిలో ప్రవేశింపలేదు. ఎల్లకాలములందునను పోరాటమునకు సర్వసిద్ధముగ నుండెను. నాటినుండి నేటివరకు కును కారాగారములకు పోవు వచ్చుచునే యుండెను. ఈపో రాటము జీవితాంతమువరకుకూడ నుండవచ్చునను నమ్మకము తోనే కాశేశ్వరరావు సత్యాగ్రహోద్యమములో ప్రవేశిం చెను. కొలదిమాసములలోనో కొలదిసంవత్సరములలోనో బ్రిటి షుప్రభుత్వము మనకోర్కెల నతిసులభముగ నిచ్చి స్వరా జ్యము నొసగెదరను తలంపుతో కాశేశ్వరరావు ఎన్నడును లేడు. ఇతడు ధన మార్జించిన కాలములలో నౌదార్యమువల్లను దానధర్మములవల్లను గడించినది ఖర్చుపెట్టుకొనుటచే తదనం తరజీవితమునకై పిత్రియుచునుగూడ వ్యయపరుచుచు వచ్చెనట.

న్యాయవాదిగా 1906 నుండి 1921 సం॥రము వరకుగల కాలములో నాంధ్రదేశమునకు మధ్యస్థమైన బెజవాడలో సంఘసంస్కరణ యాచరణలో పెట్టెను. విజ్ఞానాభివృద్ధి కలుగ జేసెను. కాంగ్రెస్సుసంస్థలలో ప్రధానపాత్ర మయ్యెను. వందే మాతరం వుద్యమంలోను, హోంరూల్ వుద్యమములోను వ్యాసములు, ఉపన్యాసముల మూలమున ఈతడు తీవ్రముగ ప్రచారముచేసెను. ఈతని వ్యాసములు పెక్కులు బందరు లోని కృష్ణాపత్రికలో ప్రకటితములు.

ఈతని వివిధరాజకీయోద్యమములు

ఈతడు 1906 సం॥రమున వంగదేశవిభజనము జరిగినప్పుడు మద్రాసునుండి పనిచేయుచున్నాడని పైని వ్రాసి యున్నాను. ఈతడు 1906 లో మద్రాసునుండి బెజవాడకు వచ్చినపిదప నచ్చట గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారితో కలిసెను. 1908 సం॥రమున హరిసర్వోత్తమరావు తమస్వరాజ్య పత్రికలోవ్రాసి ప్రకటించిన రాజద్రోహకరమైన వ్యాసమును అందుకై హరిసర్వోత్తమరావు మూడుసంవత్సరము కఠినశిక్షననుభవించుటయు, శ్రీజగన్నశాస్త్రి జీవితచరిత్రలో వ్రాసియే యుంటిని. ఆ హరిసర్వోత్తమరావుగారితో కాశీశ్వరరావుకు కలిగిన మైత్రియు, ఆహరిసర్వోత్తమరావుగారి స్వరాజ్యపత్రికకు కాశీశ్వరరావువ్రాసిన వ్యాసములను ప్రభుత్వమువారి దృష్టిని కాశీశ్వరరావువైపునకు మరల్చినవి. కాశీశ్వరరావుపై గట్టి నిఘా వేసిరి. 1908 సం॥రమున బంగాళాదేశమునుండి యొక విప్లవకారుడాంధ్రదేశమంతయు సంచారము గావింపుచు బెజవాడకువెడలి కాశీశ్వరరావు బృందమును కలుసుకొని తాము వంగరాష్ట్రములో గావించుచున్న విప్లవోద్యమములో చేరవలెనని కోరెనట. కాశీశ్వరరావు తామాసంఘములో చేరజాలమనియు, స్వాతికనిరోధమువరకే తాము సిద్ధపడి యున్నామనియు చెప్పెనట. అప్పుడావంగదేశీయుడు కాశీశ్వరరావునిపీడి వెడలిపోయెనుగాని పోలీసువారుమాత్రము కాశీశ్వరరావుని పీడియుండుట కుత్సహింపక నాతని చాలాకాలము "నిఘా"లో నుంచిరి.

ఈయుద్యమానంతరమందువచ్చిన హోంరూలులీగ్గులో కాశీశ్వరరావుకూడ పనిచేసెను. 1917 సం॥రములో అనిబెసెంటుప్రభృతుల విడుదలకొఱకు సిద్ధపఱుపబడిన స్థానిక నిరోధ ప్రమాణపత్రమును గైకొని పనిచేసెను. 1917 సం॥రమునుండియు నెడతెగకుండ అఖిలభారత కాంగ్రెస్సుకమిటీలో సభ్యుడుగనుండెను. 1919లో రౌలటుచట్టపు సత్యాగ్రహప్రమాణమును గైకొనెను. 1919 లోనే మహాత్మాగాంధిగారు బెజవాడలో నొక దిన మాగి ఏరింట నతిథిగనుండి బెజవాడలో రౌలటుచట్టమునుగూర్చి యుపన్యసించి వెళ్ళిరి. 1920 సం॥రమున మరల గాంధీగారును, షౌకతాలీగారును, కలకత్తా ప్రత్యేక కాంగ్రెస్సు సమావేశమునకు బోవుచు త్రోవలో బెజవాడలోనాగి కాశీశ్వరరావుగారింట నతిథిగానుండి తాము సాగింపబోవుచున్న దౌర్జన్య రాహిత్య సహాయ నిరాకరణమును గూర్చి యుపన్యసించి వెళ్ళిరి. ఆసభలోనే జాతీయపక్షమున మదాసు శాసనసభ కభ్యర్థిగా నిలచి పనిచేయుచున్న కాశీశ్వరరావు తమయభ్యర్థిత్వమును వదులుకొనిరని మహాత్ములు ప్రకటించిరి. 1920 సం॥రమున కలకత్తా కాంగ్రెస్సులో కాశీశ్వరరావుబృందము గాంధీగారిపక్షమునే బలపరచి ఓటుజేసెను. అప్పటికి లాలాలజపతిరాయి, సి. ఆర్. దాసు ప్రభృతులేగాక, ఆంధ్రకాంగ్రెస్సు నాయకులు కొందఱుగూడ గాంధీగారు ప్రణాళికకు వ్యతిరేకులుగనే యుండిరి.

ఆంధ్రోద్యమము

ప్రథమమునుండియు కాశేశ్వరరావుగారు మిగిలిన యాంధ్రప్రముఖులతోబాటు నాంధ్రోద్యమములో పాల్గొనుచుండెను. 1914 సం॥లో బెజవాడలో జరిగిన రెండవ యాంధ్రమహాసభకు కాశేశ్వరరావు "జనరల్ శెక్రటరీ" ముఖ్యకార్యదర్శిగానుండి పనిచేసెను. 1917 సం॥లో బెజవాడలో జరిగిన ప్రత్యేకాంధ్రరాష్ట్ర మహాసభ కాహ్వానసంఘాధ్యక్షత వహించెను. 1934 సం॥రమున విశాఖపట్టణమున జరిగిన యాంధ్రరాష్ట్రమహాసభ కీయన యధ్యక్షుడు. రాష్ట్రవిషయములో పెక్కుసంవత్సరములనుండి విశేషపరిశ్రమ జేసినవాడగుటచే నాంధ్రరాష్ట్రావశ్యకతనుగూర్చి చక్కగ నుపన్యసించెను. ఉపన్యసించుటయే గాదు. చెప్పిన సర్వవిషయములు, సోదాహరణపూర్వకముగా లెక్కలతోసహా చూపి రాష్ట్రావశ్యకత నుద్ఘోషించెను. ఈయన యీ యుపన్యాసమును హిందూపత్రిక కొనియాడినదట. 1931 సం॥రమున గాంధీమహాత్ముడు రెండవ రౌండుటేబిలు కాన్ఫరెన్సునకు వెళ్ళునప్పుడు కాశేశ్వరరావు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్సు జనరల్ శెక్రటరీగ నాంధ్రరాష్ట్రావశ్యకతనుగూర్చి యొక నివేదికను మహాత్మునకు సమర్పించెను. మహాత్ముడు స్వరాజ్యసమస్య జయప్రదముగ కొనసాగునేని యాంధ్రరాష్ట్రసమస్యనుగూర్చి తప్పక ప్రస్తావించి మీకు సర్వవిధముల మేలొనగూర్తునని వాగ్దానము చేసెను

విజ్ఞానచంద్రికా గ్రంథమండలి—రచనలు

1907 సం॥రమున జాతీయోద్యమము ప్రజలలో బాగుగా వ్యాపించుటకును, ప్రజలలో నిజమైన వికాసము కలుగుటకును, నవీనవిజ్ఞానమునిచ్చు గ్రంథములు, ఆంధ్రభాషలో ప్రచురించుటకును విజ్ఞానచంద్రికా గ్రంథమండలిని కొమర్రాజు లక్ష్మణరావుగారు, కాశీశ్వరరావు, హరిసర్వోత్తమరావుగారు మునగాలరాజా, రావిచెట్టి రంగారావుగార్లచే స్థాపింపబడినది. కాశీశ్వరరావు హరిసర్వోత్తమరావుగార్లు గ్రంథమండలికి ప్రథమ కార్యదర్శులు. పిమ్మట డాక్టరు ఆచంట లక్ష్మీపతి గారు దీనిలోచేరిరి. ఆగ్రంథమండలి చరిత్రలు, ప్రకృతి శాస్త్రములు, చరిత్రాత్మకనవలలు, మహాపురుషుల జీవితములు మొదలగు పలుబడి గ్రంథములు ప్రచురించి నిలచిపోయినది. ఈమండలికి ప్రాణము లక్ష్మణరావు, లక్ష్మీపతిగార్లనియే చెప్పనొప్పును. కాశీశ్వరరావుకు మొదటిదశలో గ్రంథములువ్రాయుటకు తీరికలేకపోయెను. గాని 1922లో నొక సంవత్సరము, 1930లో నొక సంవత్సరము కారాగారవాసము ప్రాప్తించి నప్పుడు ఫ్రెంచివిప్లవచరిత్రమును, అమెరికాసంయుక్తరాష్ట్రములు తురుష్క ప్రజాస్వామికములు అను గ్రంథములను వ్రాసి విజ్ఞానచంద్రికా గ్రంథమండలి పక్షమున ప్రచురించెను.

1932 సం॥రమున కారాగారవాసశిక్ష ననుభవించుచున్నకాలములో చైనాజాతీయయోద్యమ మను గ్రంథమును రచించెను, అది కాకినాడలోని జాతీయగ్రంథమాల పక్షమున

ప్రచురింపబడెను. హైనాయువజనోద్యమ మను నొక చిన్న గ్రంథమునుకూడ రచించి ప్రచురించెను. చెఱలో నున్నకాల ములలో "ఈజిప్టుచరిత్ర" యను నొక గ్రంథమును, ఉపనిష త్సారములు అనునొక గ్రంథమును రచించెను. ఈరెంటిలోను యీజిప్టుచరిత్ర అచ్చుపడలేదు. ఉపనిషత్సారము లచ్చుపడి విక్రయమునకు సిద్ధముగనున్నది. నయోజనవిద్య ప్రథమపాఠ ములు పుస్తకముకూడ రచించెను. అది విశాఖపట్నం కాం గ్రెస్సుకమిటీచేత ముద్రింపబడినది.

గ్రంథాలయోద్యమము — యితరసంస్థలు

కాశీశ్వరరావు గ్రంథాలయోద్యమములోకూడ పని చేసెను. సూరి నరసింహశాస్త్రిగారు, అయ్యంకి వెంకటరమ ణయ్యగార్ల యుద్యమములో కలసి పనిజేసినవారు. బెజవాడ లోని రామమోహనగ్రంథాలయ స్థాపనము వీ రందరికృషి యొక్క ఫలితమే. అనేకచోట్ల గ్రంథాలయములు స్థాపించి యుపన్యాసముల నొసంగి మహామహుల వర్ధంతుల జయంతుల జరిపించి యుద్యమమును పైకి తీసుకొని వచ్చెను. నందిగామలో నొకకమిటీ ఈయన యధ్యక్షతక్రింద స్థాపింపబడినది. నలువది వేలరూప్యముల వసూలుచేసి ఒక హైస్కూలును ఒకబాలికా పాఠశాలను స్థాపించెను. 1930 సంవత్సరము వరకు దాని కధ్యక్షు డుగానుండి మంచి యుపాధ్యాయుల నియామకములోను, పాఠ్య గ్రంథముల నిర్ణయములోను మంచిశ్రద్ధ తీసుకొని పనిచేసెను. తరువాత సహాయనిరాకరణోద్యమములో పనిచేయుట ప్రారం

భింపగనే ఆపదవికి రాజీనామా నొసంగెను. 1921 మొదలు 1925 వఱకు బెజవాడలో వేనకు వేలు సొమ్ము వసూలుచేసి జాతీయపాఠశాలను నెలకొల్పెను. దాని కితడే అధ్యక్షుడు. వేముల కూర్మయ్య యనుహరిజనుడు కాశీశ్వరరావు యింటి లోనుండి ఆజాతీయపాఠశాలలో జదివి పిదప హిందూయూని వర్సిటిలో ప్రవేశించి యచ్చటిపరీక్షలలో నుత్తీర్ణుడయి బి. ఏ. యల్. యల్. బి. చదివి శాసనసభ్యుడయ్యెను. ఆంధ్రరాష్ట్ర హిందీసంఘములో కాశీశ్వరరావు కొంతకాల ముపాధ్యక్షుడు. ఆంధ్రవిశ్వవిద్యాలయపు సెనేటులో కొన్ని సంవత్సరములు సభ్యుడు. ఆంధ్రరాష్ట్రహరిజనసంఘములో శాశ్వతసభ్యుడు. 1926 నుండి 1929 సం॥వఱకు మద్రాసు లెజిస్లెటివు కౌన్సిలు లో సభ్యుడు. 1930 లో జరిగిన లాహోరుకాంగ్రెస్సు తీర్మా నానుసారము ఆపదవికి రాజీనామా యొసంగెను. 1916 సం॥ రములో కృష్ణానదివఱదల బాధానివారణకొక సంఘమేర్పడి నది. అందు కాశీశ్వరరావు అధ్యక్షుడు. జిల్లాకాంగ్రెస్సు కమిటీకి అధ్యక్షుడుగ స్వరాజ్యపార్టీకి అధ్యక్షుడుగ, ఆంధ్రరా ష్ట్రకాంగ్రెస్సు సంఘమునకు ముఖ్యకార్యదర్శిగ పనిచేసియుం డెను. మరియు బెజవాడలోని మ్యునిసిపల్ సంఘమునకు రెండుసార్లధ్యక్షుపదవిని స్వీకరించెను.

పురపాలకాధ్యక్షపదవి.

1925 ఏప్రియల్ మొదలు 1930 ఏప్రియల్ వఱకు బెజవాడ పురపాలకసంఘమున కధ్యక్షుడుగ పనిచేసి విరమించు

కొనెను. 1931 అక్టోబరులో తిరిగి మ్యునిసిపల్ ఎన్నికలు జరిగినవి. ఈయననే అధ్యక్షులుగ నుంచవలసినదని ప్రజలుకోరిరి. కాని కాశీశ్వరరావు పంతులు కంగీకరింపక నిలువలేదు. ఈయన చైర్మనుగా పనిచేసినంతకాలము మ్యునిసిపల్ వ్యవహారములు బహుజాగరూకతతో నడచినవి.

కాశీశ్వరరావు మ్యునిసిపల్ చైరుమనుగా నున్నప్పుడు పెనుప్లానింగు తయ్యారుచేసి కావలసిన వసతులు కలుగుటకు కృషి సలిపెను. ముందుగా విద్యుచ్ఛక్తి, నీటివసతిలో అభివృద్ధి, పాతిపట్టణములో $7\frac{1}{2}$ లక్షలు పెట్టి మురుగుకాల్వలు నిర్మాణము గావించెను. గాంధీపార్కును అందులో నొకగ్రంథాలయమును నిర్మింపజేసెను. కాలవలపై వంతెనలునేర్పాటు జేయించెను. పెద్దమార్కెట్టు కట్టుటకును రైలువే లెవెల్ క్రాసింగువంటెన నేర్పాటు చేయుటకును ప్లానులు యెస్టిమేట్లు తయారుచేయించి ప్రభుత్వముయొక్క శాంక్షనుపొందెను. కాని ఆయన జైలునకు వెళ్ళుటచే నాయనకాలములో నవి పూర్తిగాక పిమ్మట పూర్తియయ్యెను. బెజవాడలో అయిదుగ్రంథాలయములు నెలకొల్పుటలో తోడ్పాటుగావించి వానికి గ్రాంటుల నిప్పించెను. పాఠశాలల నన్నింటిలో జాతీయకీర్తనలు పాడింపించెను. రాట్నములు పెట్టించెను. నూలు వడికించి యఖిలభారత చరఖాసంఘమునకు బంపగా మహాత్మాగాంధీగారు యంగు యిండియాపత్రికలో ప్రశంసించిరి. హిందీని ప్రవేశపెట్టెను. ఇందుల కప్పటిప్రాత్రో గవర్నమెంటులో పోట్లాట

వఱకు వచ్చినది. నాన్ కో-ఆపరేటర్లకు ఉద్యోగముల నిచ్చెను. ప్రాథమికోపాధ్యాయులసంఘ మేర్పఱచి వారిలో ఖద్దరుసం దభిమానము పెంపొందింపజేసెను. జాతీయతత్త్వమును పూర్తిగా ప్రవేశపెట్టెను. హైస్కూలులలోను ప్రాథమిక పాఠశాలలలోను పెట్టబడు పాఠ్యగ్రంథములన్నింటిని ఈయన చదివి వానిలో జాతీయతత్త్వమును బోధించు గ్రంథములనే ప్రవేశపెట్టెను. ముఖ్యసమయములలో నెల్ల జాతీయపతాకముల నెగుర వేయు చుండెను. 1929 సం॥రమున మహాత్మాగాంధీగారు తమహరిజన నిధికి యాంధ్రదేశములో సంచారముచేసిరి. అందు ముందుగా బెజవాడకు పశ్చిమకృష్ణజిల్లాకువచ్చిరి. అప్పుడు కాళేశ్వరరావు హరిజననిధి రూ.26,000 ఇరవైఆరువేలరూపాయిలు వసూలు చేసి గాంధీగారికిచ్చియున్నాడు. 1929 సం॥ ఫిబ్రవరినెలలో సైమన్ కమీషన్ బెజవాడమీదుగా వెళ్ళుచుండగా ఆకిరిం దటిదినమే మ్యునిసిపాలిటీ కాళేశ్వరరావు అధ్యక్షతక్రిందసమా వేశమై "సైమను వెనుకకు మరలిపొమ్ము" అను తీర్మానమును మ్యునిసిపల్ బిళ్ళ ధరించిన డఫేదారుచే సైమన్ ప్రభువున కందజేయించెను. దానిని తీసికొని చూచి విప్పి చదివి గొప్ప ఆశాభంగమును పొంది జిల్లాకలక్టరున కాకాగిత మిచ్చెను. కాంగ్రెస్సుసేవకులు నల్లజండాల నెగురవైచిరి. వారు తిన్నగ గుంటూరునకు వెళ్ళిరి. అక్కడకూడ సైమన్ బహిష్కారము నకై జరిగిన నల్లజండాల ప్రదర్శనములోను నాటిసాయంకాల మునజరిగినబహిరంగసభలోనుకాళేశ్వరరావుపాల్గొనెను. అవస రము వచ్చినప్పుడెల్ల ప్రభుత్వమును జాగ్రత్తగ నెదుర్కొనుటలో

నీయన పేరెన్నిక గన్నవాడు. బహుసమర్థుడు - విజయవాడ మహిళాసంఘమున కీయనయధ్యక్షత క్రింద మునిసిపల్ సంఘము వారొక భవనమును దొడ్డిని సుమారు ముప్పదివేల రూప్యముల ఖరీదుగలది విరాళముక్రింద నిచ్చియున్నారు. దానిలో స్త్రీలు పదిహేనువేలరూపాయలు చందాలమూలమున వసూలుచేసి ఒక లైబ్రరీని, ఒక మెటర్నిటీవార్డును పెట్టియున్నారు. ఈయన మ్యునిసిపల్ చైర్మన్‌గానుండి గ్రామమునకు చేసిన సేవకు నీయనపేరు చిరస్థాయిగ నుండవలెననుతలంపుతో బెజవాడ యందు కట్టిన క్రొత్త పెద్దమార్కెట్టునకు "కాశీశ్వరరావు మార్కెట్టు" అని పేరుపెట్టి బెజవాడ పురపాలకసంఘము వారీ రీతిగ తమవిద్యుక్తధర్మమును నెరవేర్చు కొనగలిగినారు.

కాంగ్రెస్సు సేవ

1921 లో కాశీశ్వరరావు న్యాయవాదివృత్తిని వదలి పెట్టినప్పటినుండియు యావత్కాలము కాంగ్రెస్సువాదిగా దేశస్వతంత్రపోరాటములో పనిచేసియున్నాడు. 1920 సం॥ర ములో మద్రాసుశాసనసభకు నిలచువారికి ఓట్లు నివ్వవద్ద నియు, ఆశాసనసభలు బహిష్కరించవలసినదనియు గొప్ప ప్రబోధము గావించెను. 1921 మార్చి 31 వ తేదీని 1 వ ఏప్రి యల్ తేదీని ఈయన యాందోళనముపై యఖిలభారత కాంగ్రె స్సువర్కింగుకమిటీ బెజవాడలో జరిగెను. మహాత్మాగాంధీ, దాసు, నెహ్రూ, జవహారులాల్, లజపతిరాయి, రాజేంద్ర ప్రసాద్, వల్లభాయిపటేల్, మహమ్మదలీ, షౌకతాల్లి, అబ్దుల్

కలాంఅజద్, హకీంహజ్మల్ ఖాన్, రాజగోపాలాచారి, పట్టాభి సీతారామయ్య, వెంకటప్పయ్యపంతులు, ప్రకాశం, సరళాదేవి, సరోజినిదేవి, మొదలైన నాయకులందరు వచ్చి యుండిరి. ఒక కోటిరూపాయలు తిలక్ స్వరాజ్యనిధి వసూలు చేయవలయునను తీర్మానమును, ఇరవైలక్షల రాట్నముల నెలకొల్పవలెనను తీర్మానమును ఆసభలో నామోదింపబడినవి. వారందఱికి వలయు నేర్పాట్లు చేయుభారము కాశీశ్వరరావు మీదపడెను. అప్పటి కింకను తగిన కాంగ్రెస్సుసంఘముల నిర్మాణము బాగుగ లేదు. ఆపిమ్మట ఆసంవత్సరమే ఆంధ్ర కాంగ్రెస్సుకమిటీ పక్షమున రాయలసీమసంచారము చేసి వచ్చెను. బెజవాడలో జరిగిన పుష్కరములో వచ్చిన వేనకు వేలుజనులకు ప్రతిదినము గాంధీమైదానములో కాంగ్రెస్సు నాయకుల యుపన్యాసము లేర్పాటుజేసెను. ఈయన మొదట సారి 1922 సంIIరములో చెరలో పెట్టబడెను. 1930 యేప్రియల్ 21 వ తేదీని బందరున కెనుబదిమంది వాలంటీర్లతో పోయి సముద్రమువద్ద ఉప్పుసత్యాగ్రహము చేసినందులకు కాశీశ్వరరావుకు ఒకసంవత్సరము శిక్షవిధించిరి. ఇది రెండవ సారి. 1931 మార్చిలో గాంధీఇర్విన్ ఒడంబడికవలన నీయన విడుదలయ్యెను. మొదటిసారి కడలూరు జెయిలులోను రెండవ సారి రాజమండ్రి, తిరుచునాపల్లి, రాయవెల్లూరు జెయిళ్ళలోను ఉండెను.

పిమ్మట సంధికాలములో రాష్ట్రకాంగ్రెస్సు అధ్యక్షులైన గంపలగూడెం కుమారరాజాగారు రాజీనామానీయగ

అధ్యక్షుడే లేనందున నుపాధ్యక్షునియెన్నిక లేనందువల్లను, ఎక్కువబాధ్యత ముఖ్యకార్యదర్శిగా నున్న కాశేశ్వరరావుమీద పడెను. ఆకాలములో చిత్తూరుజిల్లాలో నధికారులు జాతీయ పతాకము నిషేధించిరి. శాంతముగా కల్లుసారాయి పికెటింగు జరుపుచున్న లాయర్లపై దౌర్జన్యముక్రింద కేసులు పెట్టిరి. కాశేశ్వరరా వాజిల్లాలో కాలుపెట్టిన ఎరెస్టుచేయుదుమని పోలీసువారు బెదరించిరి. పంచాయితీలు పెట్టుకున్నందులకు కుప్పములో కేసులు పెట్టిరి. ఇదియంతయు ప్రభుత్వమునకు దెలుపుచు నాంధ్రవర్కింగుకమిటీని చిత్తూరులో జరిపి కొంత యాందోళనమును జరిపెను. పిదప అధికారులు తమ యుత్తర్వులను రద్దుపఱచుకొనిరి. అపుడు చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాలలో కాశేశ్వరరావు సంచారము చేసెను. కృష్ణా పశ్చిమ గోదావరి తూర్పుగోదావరిజిల్లాలలో శాసనసభయొక్క విచారణసంఘము కూడదని చెప్పినను ప్రభుత్వము భూమిపన్నును, నీటితీరువను హెచ్చించిరి. కాని కాలముమారి ధరలు పడిపోయి రైతులు కూలిపోయినదినములవి. ఈమూడుజిల్లాలలోను రైతుసంఘములు స్థాపించి వేనకువేలు సభ్యుల జేర్పించెను. ఆచార్యరంగా, బాపినీడు, నారాయణరాజుగార్లు పన్నులు హెచ్చింపకూడదని రహితులతోగూడి యాందోళనము తీవ్రముగా జేసిరి. ఈవిషయములో కాశేశ్వరరావుకూడా బాగుగా పనిచేసెను. నెల్లూరుజిల్లాలో వెంకటగిరి జమీందారు వల్లన రైతులకు బాధలు వృద్ధియయ్యెను. వెంకటగిరిలో కాశే

శ్వరరావు చేసినసభను అచటి జమీందారీవర్గములోనివారు వచ్చి చెదరగొట్టిరి. అటు గవర్నమెంటు రయితుల నిటు జమీందారిరయితుల సమస్యలు పరిష్కారార్థము కాళేశ్వరరావు, వల్లభభాయిపటేలుగారిని, జవహర్‌లాల్ నెహ్రూగారిని చూచివచ్చిరి. వల్లభభాయిపటేలుగారు ఆంధ్రరైతుసమస్య గూర్చికూడ ఇండియాకార్యదర్శితో మాట్లాడవలసినదని లండనులో నున్నమహాత్మాగాంధీగారికి కేబిలుగ్రాము నిచ్చిరి. రైతులు పన్నులనిరాకరణము గావించెదరేమోయని గవర్నమెంటు భీతిల్లి రంగా, బాపినీడుగార్లను ఎరెస్టుచేసిరి. నారాయణరాజుగారిపై కేసుపెట్టిరి. ఇంతలో గాంధీగారు సంధికుదరక ఇంగ్లాండునుండి మరలివచ్చెను. అప్పుడు బొంబాయినగరమున నిరుపమానమైన స్వాగత మీయబడెను. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్సువారిచే పంపబడి కాళేశ్వరరావుస్వాగతములో పాల్గొని యాంధ్రరైతుసమస్యలు గాంధీగారికి విశదపఱచి మరలి వచ్చెను. 1932 సం॥ జనవరి 1వ తేదీని గాంధీగారికి ఇంటర్‌వ్యూ నిచ్చుటకు వెల్లింగ్టన్ నిరాకరించుటచే అఖిలభారతకాంగ్రెసు వర్కింగుకమిటీవారు సమావేశమై శాసనోల్లంఘనమును ప్రకటించిరి. కాళేశ్వరరావు బొంబాయినుండి తిరిగివచ్చుచుండగా బెజవాడస్టేషనులో సెక్షను 108 జామీనునేరముక్రింద బైండోవరుచేయుటకు ప్రయత్నింపగా జామీనిచ్చుటకు నిరాకరించుటచే నొకసంవత్సరము కఠినకారాగారమునకు శిక్షింపబడి రాజమండ్రిజైలునకు పంపబడెను. అప్పుడుకూడ ఏ క్లాసు నిచ్చిరి. ఇది మూడవసారి

కొంతకాలము రాయవెల్లూరుజైలులోకూడ గడి పెను. 1933 సం॥రమున మరల జైలునకు నాల్గవపర్యాయము వెళ్ళెను. అప్పుడు జబ్బుచేయుటచే త్వరలో విడిచిపెట్టబడెను. 1940 సం॥ వ్యక్తిసత్యాగ్రహోద్యమము చేయుదునని నోటీసు నివ్వగా నవంబరు 25 వ తేదీరాత్రి డెటిన్యూగా తీసికొనివెళ్లి 1941 నవంబరులో విడుదలచేసిరి. ఇది అయిదవసారి జైలునకు వెడలుట. 1942 సం॥ ఆగస్టుమాసములోని జాతీయవిజృంభణ ములో నారవసారి డెటిన్యూగా బట్టుకొనబడి మొదట రాయ వెల్లూరుజైలునకును అక్కడనుండి అమరావతిజైలునకును తీసి కొనివెళ్ళబడెను. మొన్న నీనడుమ 1944 సంవత్సరములో చాలా జబ్బుచేయుటచే విడుదలచేసిరి. ఈయన కారాగార వాసములో నుండగా హింధీ ఉర్దూభాషలు కొంతవఱకు జది వెను. ఆశియాఖండములోని అన్నిదేశముల స్వతంత్రపోరాట ములచరిత్రలు ఐర్లండు, ఇటలీ, ఇంగ్లాండు, రష్యా, జర్మనీ, ఫ్రాన్సు, అమెరికాచరిత్రలును గతయుద్ధానంతర ప్రపంచ ఆర్థికచరిత్రలను చదివిరి. కారల్‌మార్క్సు, లెనిన్, స్టాలిన్, సోవియటురష్యాచరిత్రల బాగుగా చదివి కమ్యూనిష్టుతత్వ మును పూర్తిగా నవగాహనము చేసుకొని కమ్యూనిజంవలన దేశమున కరిష్టమేగాని లాభము లేదనియు, అట్టికమ్యూనిష్టు వాదమును ప్రజ లామోదింపరాదనియు, గాంధీమహాత్ముని నాయకత్వము భరతవర్షముయొక్క స్వాతంత్ర్యసంపాదనము నకేగాక ఆఫ్రికా అమెరికాలలోని నల్లజాతులకు మోక్షము

నిచ్చుటకు సాధ్యమైనదనియు నీయన నిశ్చితాభిప్రాయమును గలిగియుండెను. బాల్యమునుండియు సంఘసంస్కర్తయగుటచే అన్నిమతగ్రంథములను ముఖ్యముగా ఖొరాన్, బైబిల్, ఉపనిషత్తులు, భగవద్గీత, బ్రహ్మసూత్రములు మొదలగునవి చదివియుండెను. విద్యావంతులకు చెరసాలలు పాఠశాలలు. పెక్కు గ్రంథములు చదువుకొనుటకు, నితరులకు చదివి చెప్పుటకు క్రొత్తగ్రంథములు వ్రాయుటకు కారాగారము సావకాశ మొసగినంత వేరొక్క ఆవాస మొసగనేరదు. తిలక్ మహాశయుడు వ్రాసిన గీతాభాష్య మచ్చటనే; జవహరుపండితుడు వ్రాసిన ముఖ్యగ్రంథము లచ్చటనే; డాక్టరు పట్టాభి యచ్చట నొకమంచిగ్రంథమును పూర్తి జేయుచున్నాడని వినికిడి. ఇంకను పెక్కండ్రుత్కృష్టగ్రంథముల జదివినది, రచించినది కారాగారములయందే!

కారాగారములలో చీట్లాటలతో, పోట్లాటలతో కాలక్షేపము చేయువారిని చేసినవారిని బాగుగ నెరుగుదును. మంచి తీరుబడి చదువుకొనుటకు మంచిగ్రంథములు సత్కాలక్షేపము సేయుటకు మంచిసహవాసము కలిగియున్న కాలములోగూడ పెక్కండ్రు శిక్షాకాలము వృధజేసి యేవిధమగు నభివృద్ధి లోనికిని రాక, పైగా దురలవాటుల నలవఱచుకొని జీవితముల దుఃఖభాజనముల జేసుకొనినవారిని నే నెరుగుదును. అట్టివారు నూటికి కేవది మందియో గలరు. విద్యాగ్రంథము తక్కువైన గాంధీగారి యాజ్ఞానుసారము చెరకు వెళ్లుటే దేశోపకారమని భా

వించి శిక్షాకాలము నెల్లిట్లో దొలగించుకొని వచ్చిన దేశసేవ కులు కలరు. చెరసాలయే పాఠశాలగా భావించి విశేషముగా రాజకీయ, సాంఘిక, నైతిక, శాస్త్రీయ గ్రంథముల పరిశీలన ముగ బఠించి జీవితాశయముల పరమార్థమును బొందగలిగిన మహాశయులు దేశసేవకులలో గలరు. పాత్రనుబట్టి జలము వచ్చునట్లు పాత్రనుబట్టి విజ్ఞానముకూడ నలవడునుగదా! అట్టి దాయాదాసక్తులు జేసికొనిన సుకృతదుష్కృతములబట్టి వుండును. విద్యావంతులకైన వివిధగ్రంథపఠనమునకు కారాగారవాసఫలి తముగ నావకాశము నిప్పించినందులకు గాంధీజీని కొనియాడ దగును.

ఇట్టినావకాశమును పోగొట్టుకొనకుండ కాశీశ్వరరావు వివిధసద్గ్రంథపఠనమును గావించి మంచియాశయముల నభివృద్ధి పఱచుకొనెను. ఈప్రకరణమును ముగించుటకు పై కాంగ్రెసు విష యమును వ్రాయవలసియున్నది. 1906 వ సంవత్సరమునుండి కాశీశ్వరరావు కాంగ్రెస్సులోజేరి పనిచేయుట ప్రారంభించెను. 1920 సం॥రములో జరిగిన కాంగ్రెస్సుతో దేశము మేల్కాంచి నదని చెప్పవచ్చును. పెక్కండ్రు ఆకాలమునుండియే కాంగ్రెసు దీక్షను తీసికొని పనిజేయ ప్రారంభించిరి. అంతకు ముందు కాలములో కాంగ్రెస్సునకు వెడలు ఆంధ్రదేశీయులు కలరు. వారిలో పెక్కండ్రు తీర్థయాత్రలకు బోవురీతిని కాంగ్రెస్సు నకు వెడలుటయేగాని రాజకీయములయందు పాల్గొని పనిజేసిన వారు తక్కువ. ప్రతిసంవత్సరము డిశెంబరునెలలో జరుగు

కాంగ్రెస్సునకై దూరమునకు, వ్యయమునకు, కాయకష్టము నకు సహించుకొని వెడలివచ్చియు కాంగ్రెస్సు చూచినచ్చితి మనసంతోషమును పొందుటతప్ప చేయునదిలేక కాలక్షేపము జేసిన న్యాయవాదులు వర్తకులు పెక్కుపట్టణములందుప్రాప్త మునుండియు గలరు. కాని కాశీశ్వరరావు వినోదార్థముగు కాంగ్రెస్సునకు పోక జాతీయాభిమానమును పురస్కరించుకొని 1906 సం॥రము నుండియు కాంగ్రెస్సువాదిగానుండి దేశములో మంచిప్రబోధమును గావింపుచు పనిచేసిన దేశసేవకులలో నొకడు. 1917 సం॥రం నుండియు అఖిలభారత కాంగ్రెస్సు కమి టీలో నెడతెగకుండ సభ్యుడుగానుండెను. కావున కాంగ్రెస్సు ఆజ్ఞలను శిరసావహింపుచు, గాంధీజీకి సరియగు ననుచరుడై యొడుదుడుకులు లేని చక్కనిరాజమార్గమున కాంగ్రెస్సును కొనిపోగలిగిన దేశసేవకుడు. దౌర్జన్యరాహిత్య సత్యాగ్రహ తత్వము సంపూర్ణముగ నలవఱచుకొని గాంధిజీ గీసినగీటున కడుగుదాటకుండ సంచరించెను.

మద్రాసు కౌన్సిలు

ఈయన మద్రాసు శాసనసభ కభ్యర్థిగ రెండుసార్లు నిలచి రెండుసార్లును విజయమంది శాసనసభాసభ్యునిగ పనిచేసి యుండెను. మొదటిసారి 1926 సం॥రము నవంబరుమాస ములో జరిగిన యెన్నికలు. రెండవసారి 1937 సం॥రము జరిగిన యెన్నికలు. మొదటిసారి 1926 సం॥రము మొదలు 1929ఆఖరి వఱకును, రెండవసారి 1937 మొదలు 1939 వఱకును పదవీ

స్వీకారమునుచేసి ప్రజాసేవ జేసెను. 1926 సం॥ర శాసనసభ యెన్నికలలో కాంగ్రెస్సు అభ్యర్థులే యెక్కువమంది జయ మొందిరి. అందుచే గవర్నరుకాంగ్రెస్సుపక్షమునకు మంత్రిత్వ మిచ్చి పరిపాలనాబాధ్యత కాంగ్రెస్సువారి హస్తగతము చేయ వలెనని తలంచెను. ఆ రీతిగా కాంగ్రెస్సు నాయకులకు వర్తమానించెను. కాంగ్రెస్సు సభ్యులు యస్. శ్రీనివాస అయ్యంగారింట్లో సమావేశమైరి. అచ్చట సత్య మూర్తి, నరసింహరాజు, సల్దానా, ముత్తయ్య మొదలగు వారు మంత్రివర్గము నేర్పరచవలెనని, వాదించిరి. మంత్రివర్గ మేర్పరుపవలదని కాంగ్రెస్సుతీర్మానమున కనుకూలముగా వాదించినవారిలో మొదటివాడు కాళేశ్వరరావు. కాంగ్రెస్సు పార్టీ శాసనసభలో ప్రభుత్వవ్యతిరేకపక్షమున నేర్పడి 1930 సం॥రమున కడవఱకు పనిచేసెను. 1929 సం॥రమున డిశెంబరు 31 వ తేదీని చేయబడిన లాహోరు కాంగ్రెస్సు తీర్మానప్రకా రము 1930 సం॥రమున జనవరి 4 వ తేదీని కాళేశ్వరరావు కరంతుగార్లు తమపదవులకు రాజీనామా నిచ్చిరి. సత్యమూర్తి రాజీనామా నిచ్చునప్పటికి మరి రెండునెలలు పట్టెను. వారి సర్వోత్తమరావుగారు రాజీనామా యొసంగలేదు. కాంగ్రెస్సు తీర్మానము నతిక్రమించినందున కాంగ్రెస్సులో పలుకుబడి వీరికి తగ్గిపోయెను.

శాసనసభలో నున్నకాలములో కృష్ణ పశ్చిమగోదావరి తూర్పుగోదావరిజిల్లాల రీసెటిల్‌మెంటులో రూ 1 కి 0-3-0 చొ॥న భూమిపన్నును నీటితీరువాయిని వృద్ధిచేయవలెనని ప్రభు

త్వము తలంపగా నది చేయకూడదని కాంగ్రెస్సుపార్టీనాయకులు గట్టిగా వాదించి యొక శాసనసభవిచారణసంఘమును నిర్ణయింపజేసిరి. ఆచర్చలో కాశీశ్వరరావు పూర్తిగా పాల్గొనెను. ఆవిచారణసంఘము కృష్ణజిల్లాకు వచ్చినపుడు రైతుల పక్షమున కాశీశ్వరరావుసాక్ష్యమును సమకూర్చి వారియెదుట పెట్టెను. ఆకమిటీకి కార్యదర్శిగా పనిచేసి రైతుల కేమాత్రము పన్నులు హెచ్చింపరాదని రిపోర్టువ్రాసి ఆచార్యరంగా ప్రఖ్యాతిలోనికి వచ్చెను. మద్రాసుయెస్టేటులాండుఆక్టు రైతుల కనుకూలముగా సవరణచేయవలెనని ఆయుర్వేదమును ప్రోత్సహించి హరిజనులకు నూతులు, చెరువులు, మార్కెటులు, సత్రములు మొదలగువానిలో ధారాళప్రవేశ ముండవలెనని ప్రత్యేకాంధ్రరాష్ట్రము నేర్పఱచవలెనని కాశీశ్వరరావు తీర్మానములు తెచ్చి జయమొందెను. మ్యునిసిపాలిటీలలో నామినేషనులు పూర్తిగా తీసివేసి అందఱి సభ్యు లెన్నుకోబడవలెనని మైనార్టీలకు సంయుక్తనియోజకవర్గముల యెన్నికలలో వర్గసంఖ్యాప్రాతినిధ్య మివ్వవలెనని రాజకీయనేరస్తులు స్థానికసంస్థలకు ఎన్నికలలో నిలువకూడ దనునిషేధము తొలగించవలెననియు స్థానికసంస్థల అధికారములను విస్తరింపజేయవలెననియు ఎంతస్వల్పమైన పన్ను నొసగినను ఓటిచ్చు అధికార ముండితీరవలెననియు, మొదలగు క్లాజులతో కాశీశ్వరరా వొకబిల్లు ప్రవేశపెట్టెను. ఆబిల్లులోని ప్రధానాంశము లన్నియు "ఆక్టు" రూపమున మంజూరయ్యెను. ఆంధ్రవిశ్వవిద్యాలయముయొక్క

సవరణబిల్లులలోకూడ కాశీశ్వరరావు తీవ్రముగ పనిచేసెను కాని సి. ఆర్. రెడ్డిగారి పట్టుదలచే విశ్వవిద్యాలయము వాల్తేరునకు పోవుటయు మునుస్వామినాయుడుగారి పట్టుదలచే రాయలసీమను ఆంధ్రవిశ్వవిద్యాలయమునుండి వేరుచేయుటయు జరిగెను. కీ. శే. రాజా రామారాయణింగారు బ్రతికియున్నంత వఱకు బెజవాడనుండి విశ్వవిద్యాలయము పోవుటగాని రాయలసీమ విడిచిపోవుటగాని జరుగలేదు. మద్రాసుప్రభుత్వము నాన్‌కో ఆపరేషన్‌లో పాల్గొన్నరైతులభూముల సాగునకు నీళ్ళియ్యక వానిని పాడుపెట్టియుండిరి. దానివిషయములో కాశీశ్వరరావు విశేషశ్రమ శ్రద్ధ తీసికొని ప్రభుత్వమును లొంగదీసెను. శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారు రచించిన మాలపల్లెమీద ప్రభుత్వమువారు వేసిన నిషేధమును తొలగింపజేసెను. మొదటిపర్యాయము కౌన్సిలులోనికి వెళ్ళినప్పుడు చేసిన పనియిది. శ్లాఘాపాత్రముగ నున్నది. రైతుసమస్య, హరిజనసమస్య ఈయనను బాగుగ నాకర్షించి ఈయనదృష్టిని కేంద్రీకరింప జేసుకొనినవి. ఈసమస్యలను సక్రమమై న్యాయసమ్మతమై, శాసనబద్ధమైన, పోరాటములతో బాగుగ పరిష్కరింపుచు వచ్చెను. ప్రజలకు వలసిన యుత్సాహము, ప్రభుత్వమునకు వలసిన యొత్తిడి నొసంగుచు దేశహితైకకార్యముల జాగ్రత్తగ నొడుదుడుకు లేకుండ నొనగూర్చిన వారిలో కాశీశ్వరరావు ముఖ్యుడు.

ఈయన 1937 సం॥రమున కాంగ్రెస్సు పక్షమున మద్రాసు శాసనసభకు బెజవాడ బందరుపట్టణముల సాధారణ

స్థానమునకు పోటీచేసెను. ఈయనతో పి. వి. నారాయణగారు జస్టిస్సుపక్షమునను, గుమ్మిడిదల వెంకటసుబ్బారావుగారు ఆంధ్రస్వరాజ్యపక్షమునను, జి. రామచంద్రరావుగారు పీపిల్సు పార్టీ పక్షమునను యెన్నికలకునిలచి పోటీచేసిరి. వీరిలో అయ్యదేవర కాళేశ్వరరావుకు (9,950) పి. వి. నారాయణగారికి (389) గుమ్మిడిదల వెంకట సుబ్బారావుగారికి (42) జి. రామచంద్రరావుగారికి (9) మాత్రమే ఓట్లు వచ్చినవి. వీరందరిలో జయమందినది కాళేశ్వరరావు. ఈయెన్నికలలో కాంగ్రెస్సు పక్షము సంపూర్ణజయమందినను వెంటనే శాసనసభలలో ప్రవేశింపలేదు. నాలుగైదునెలలు వ్యవధివచ్చినది. కాంగ్రెసు సంస్థకును గవర్నమెంటునకును మధ్యవచ్చిన తగాదా పరిష్కారమైనదనుక శాసనసభలో ప్రవేశింపలేదు. రాజీయైనపిదప శాసనసభాప్రవేశము కలిగినది. మద్రాసు రాష్ట్రములోగూడ కడమరాష్ట్రములతోబాటు కాంగ్రెస్సు అభ్యర్థులసంఖ్య యెక్కుడుగ నుండుటచే కాంగ్రెస్సు మంత్రివర్గ మేర్పాటు కాబడెను.

మద్రాసురాజధానిలో కాంగ్రెస్సువర్గములో ప్రధాననాయకత్వమునకు సరవలపక్షమున చక్రవర్తుల రాజగోపాలాచారిగారిమీదను ఆంధ్రులపక్షమున టంగుటూరి ప్రకాశము పంతులుగారిపైనను, శాసనసభాసభ్యుల (ఆయాదేశస్థుల) దృష్టులు కేంద్రీకరింపబడినవి. రాజగోపాలచారి పూర్తిగ నగవసోదరుడు, మంచి రాజకీయవేత్త, దూరదృష్టి, సమయస్ఫూర్తి గలవాడు. చాకచక్యము ఆయనసొమ్ము. ఎట్టివాన్నైనను ఉల్లాపల్టీ కొట్టింపగల వాగ్వైఖరిగల నేర్పరి. సన్యాసము తరవాయిగా సమస్తమును వదలుకొని యాశ్రమ జీవితమును

గడుపుచున్న రాజగోపాలచార్యులు దూరదృష్టిగల రాజకీయ వేత్తగావున కాంగ్రెస్సు ఆదేశానుసారమున యెన్నికలకు నిలచి విజయమొందెను. వీరివిజయ మరవసోదరుల నాకర్షించి వది. కొందరు కన్నడులను, కేరళులనుకూడ నాకర్షింపక పోలేదు. అందుచే పల్వురు వీరియాధ్వర్యముక్రిందకు పలుకు బడిలోనికి వచ్చిరి. ఆంధ్రులసంఖ్య అరవసంఖ్యకంటెతక్కువ. అరవలేగాక మరికొందరు కన్నడులు, కేరళులునుగూడ రాజ గోపాలచారిగారితో నుండుటచేతను రాజగోపాలచారిగారికి వల్లభాయిపటేలు మొదలగు కాంగ్రెసునాయకులప్రాపు బలము కలదనుకొనుటచేతను, రాజగోపాలాచారిగారికి ప్రధాననాయ కత్వపదవి మొదటనే పెద్దలు వాగ్దానముచేసి వారిని తిరిగి రాజకీయములలోనికి దింపిరి. గావున వారికి తప్పక ప్రధాన నాయకత్వము వచ్చితీరునను విశ్వాసముచేతను, చక్రవర్తుల రాజగోపాలాచారి ప్రధానామాత్యులైనచో చిన్న కొన్ని మంత్రిపదవులు, తదితరపదవులు రాబట్టుకొనవచ్చునను నభి ప్రాయముతో నాంధ్రులే కొందఱు రాజగోపాలాచారిగారి పక్షమున జేరిపోయిరి. అట్టిపరిస్థితులలో ప్రకాశంగారిని ప్రధాన నాయకత్వమున కాంధ్రులపక్షమున పోటీచేయించి యోడిం పించుటకంటె పోటీచేయించకుండ నుండుచే గౌరవదాయక ముగ నుండుననియు ఆంధ్ర - అరవతగాదాలు రచ్చకెక్క కుండ నుండగలవనియు కాంగ్రెస్సులో విభేదములు కలిగిన వని పరుల కెగతాళిసేయుటకు సావకాశ ముండకూడదనియు

నిశ్చయించుకొని నాటియాంధ్రనాయకులందరు కలసి ప్రకాశం పంతులుగారిని మానిపించి చక్రవర్తుల రాజగోపాలాచారిగారిని ప్రధాననాయకత్వపదవికి నెన్నుకొనిరి. ప్రకాశంపంతులుగారికి నాయకత్వపదవీవ్యామోహము లేదని లోకమునకు సూచించుటకై వారిచేతనే రాజగోపాలాచారిగారి నా యమాత్యపదవి నుపపాదింపజేసిరి.

ఈరాజగోపాలచారిగారి మంత్రివర్గములో కాశీశ్వరరావు ప్రధానశాసనసభాకార్యదర్శి అనగా రాజగోపాలాచారిగారి కార్యదర్శిగా నెన్నుకొనబడెను. మరియు పార్టీకి చీఫ్ విహ్పుగాకూడ నెన్నుకొనబడెను.

కాశీశ్వరరావు శాసనసభలో ప్రవేశించి పనిచేయుట ప్రారంభించినపిదప ఆంధ్రరాష్ట్రతీర్మానమున కామోదించి యా తీర్మానమును రాజగోపాలాచారిగారికి చూపిరి. ఆతీర్మానము పార్టీమీటింగులో చర్చకు వచ్చెను. రాజగోపాలాచారిగారి సలహాపైన నది యామోదింపబడెను. మద్యపాననిషేధచట్టము, సేల్సుటాక్సుచట్టము, హరిజన దేవాలయప్రవేశచట్టము, వ్యవసాయకుల ఋణవిమోచనచట్టము మొదలగునవి నాటికాంగ్రెస్సుమంత్రివర్గమువారిచే నామోదింపబడి చట్టములైనవి. మద్యపాననిషేధము నాలుగుజిల్లాలలో ప్రవేశపెట్టబడెను. అది జయప్రదముగా సాగుచుండెను. మిగిలినజిల్లాలలోకూడ ప్రవేశపెట్టి నాలుగుకోట్ల రూప్యములు పోగొట్టుకొనదలచిరి. అద్రవ్యనితరపన్నులవలన భర్తీకాకపోయినచో పాఠశాలలు మూసి

వేయవలసియున్నది. కావున క్రొత్తపన్నులు వేసి తీరవలసిన యవసరము వచ్చినది. 1935 సం॥రపు గవర్నమెంటు ఆఫ్ ఇండియాయాక్టును పరిశీలించి రాష్ట్రశాసనసభలు విధించగల పన్నులేమో తెలిసికొని సవిమర్శగ సేల్సుటాక్సును విధించుటకు నిశ్చయించి చట్టమును చేసి ప్యాసుచేసినారు. అట్టిపన్నులు అమెరికాలోని స్టేట్సులోను యూరపుఖండములోని దేశములలోను వేయబడుచున్నవి.

ఇక్కడ నొక్కవిషయము చెప్పవలసియున్నది. సేల్సుటాక్సు వేయుటకు గలకారణము త్రాగుడు మాన్పించుటకు— ఆబ్కారీ తీయించివేయుటకుగదా! ఆపని పూర్తిగా నెరవేరినచో దేశమునందు లక్షలకొలది కుటుంబములత్యానందముతో వర్ధిల్లుచు నుండవలసినదే. కాని సేల్సుటాక్సు విధించుటమైనది. త్రాగుడు నిషేధించలేకపోయిరి. కాంగ్రెస్సుప్రభుత్వ మమలులోనున్నచో త్రాగుడు నుర్మూలించియుండి యుండురు. ఆపని పూర్తికాకమునుపే కాంగ్రెస్సు శాసనసభలలో నుండి తప్పుకొనుటయు, సేల్సుటాక్సు పూర్తిగ నమలులోనికి వచ్చుటయు, త్రాగుడు యథాప్రకారముగా దేశమందంతట నిలిచిపోవుటయు జరిగినది. అందుచే ప్రజలకు త్రాగుడును మాన్పించి లాభములు చూపలేకపోవుట యటులుండగా అదనముగా సేల్సుటాక్సు తగులుటచే ప్రజలందఱకీపన్నుబాధ మిగిలిపోయి కాంగ్రెస్సుసంస్థ దేశమునకు మహోపకారము చేసినదని యథార్థము తెలుసుకొనలేని సామాన్యప్రజ చెప్పుకొనుట ప్రారంభ

భించిరి. దురదృష్టవశాత్తు సేల్సుటాక్సు ప్రస్తుతమున్న అప్రైవ్ జిల్లు గవర్నమెంటు సద్వినియోగము చేయక పోవుటయేగాక యితరజిల్లాలలో మధ్యపాననిషేధమును ప్రవేశపెట్టుటకు మారుగ నిదివఱకు ప్రవేశపెట్టబడిన జిల్లాలలోని మధ్యపాన నిషేధమును రద్దుపఱచిరి. ఇందువల్ల 1939 సం॥రములో సుమారు నాలుగుకోట్లరూప్యములు తగ్గుదువలని ఆదాయముకాగా నేడు పన్నెండుకోట్లు ఆదాయము తగ్గుదువల్ల వచ్చుచున్నది. మరల కాంగ్రెస్సుప్రభుత్వ మమలులోనికి వచ్చినగాని యీయన్యాయము తొలగిపోదు. ప్రకాశంపంతులు గారి జమీందారీవిచారణసంఘమునకు తమసంపూర్ణామోద మును తెలియపఱచుచు వచ్చిరి. 1939 సం॥మున యుద్ధప్రారం భకాలములో శాసనసభా బహిష్కారములు జరిగినప్పుడు మద్రాసుప్రభుత్వముకూడ బహిష్కరించి వెలుపలకు వచ్చి వేసెను. కాని 1942 సం॥రమువఱకు కాశీశ్వరరావు రాజ గోపాలాచారిగారితో నేకీభవించియే యుండెనుకాని రాజ గోపాలాచారిగారు మహాత్మునితో విడివడినప్పటినుండియు కాశీశ్వరరావు రాజగోపాలాచారితో విడివడెను. మహాత్మా గాంధీగారు 1942 మేయిలో మీరాబెనుగారిచే కాశీశ్వర రావుకు కబురంపగా కాశీశ్వరరావు కాంగ్రెస్సుతోబాటు గాంధీగారి యాజ్ఞలనే యనుసరింతునని చెప్పి ఆరీతినే రాజ గోపాలాచారిగారికి తమనిశ్చితమును వెంటనే వ్రాతమూలక ముగా తెలియబఱచెను. పిమ్మట 1942 ఆగష్టు 9 వ తేదీ

రాత్రి పేటినుండిగా తీసికొని పోవజేసినచరిత్ర లోగడ వ్రాసియే యున్నాను. 1944 సం॥రమున విడుదలయి వచ్చినపిదప గాంధీ గారిని దర్శించి ఆంధ్రదేశరాజకీయములు మాట్లాడివచ్చెను. ప్రస్తుతము విద్యార్థికమిటీని ప్రచారశాఖాకమిటీని నిర్వహించు చున్నారు. 1945 సం॥ మార్చి 9 వ తేదీని ఆంధ్రరాయ బారివర్గముతో వార్ధాకువెళ్ళి గాంధీగారిని దర్శించి వచ్చెను. జయిలునుండి వచ్చినపిదప 1944 లో బెజవాడలో జరిగిన అఖిలభారత ఆయుర్వేదకాంగ్రెస్సునకు కాశీశ్వరరావు ఆహ్వాన సంఘాధ్యక్షుడుగానుండి పనిచేసెను. 1945 లో బందరులో జరిగిన ఆంధ్రరాష్ట్రవిద్యార్థికాంగ్రెస్సు విజ్ఞానమహాసభకు కాశీశ్వరరావు అధ్యక్షుడు. నెల్లూరులోజరిగిన జిల్లావిద్యార్థి కాంగ్రెస్సుసభకు ప్రారంభకుడు. కృష్ణాజిల్లా ఎరుకలనాదిసభకు అధ్యక్షుడు. ఈయన మంచివక్త — వ్యాసకర్త — గ్రంథకర్త.

వీరి గుణములు

కాశీశ్వరరావు గొప్పసంఘసంస్కర్త. హరిజనోద్ధర ణాభిమాని. పినల్ కోడ్లు 511 సెక్షనులు బాగుగ చదివినవాడు. మంచికరణము — మంచి న్యాయవాది — గాంధీగారిని పూర్తిగ నవగాహనము చేసికొనినాడు. అనవసరమైన యావే శము తెప్పించుకొనడు. ఒడుదుడుకులలో బడడు. దౌర్జన్య రాహిత్యమునందే పరమవిశ్వాసముకలవాడు-విజ్ఞాని-సంస్కర్త.

శ్రీ భారతమాతకు జై.

ప్రథమభాగము సంపూర్ణము.

శ్రీరామాప్రెస్, రాజమండ్రి. కాపీలు 1000. 6—6—1946.

ఈ నా గ్రంథరచనకు వలయువిషయముల యీదిగువ నుదహరించిన పత్రికల, గ్రంథముల సహాయ్యమును సనుకూర్చితిని.

పత్రికలు.

1. ఆంధ్రపత్రిక
2. ఆంధ్రవారపత్రికలు
3. ఉగాదిసంచిక
4. భారతి
5. ప్రజామిత్ర
6. ప్రజాపత్రిక
7. కృష్ణాపత్రిక
8. కొన్నిప్రత్యేకసంచికలు
9. సుధర్మ
10. జనవాణి
11. మాతృసేవ
12. జయభేరి
13. మహారటా.

గ్రంథములు.

1. Sedition Committee 1918 Report
2. Directory of the Madras Legislatures
3. Men in the limelight
4. Constructive Programme
5. ఆంధ్రమహాపురుషులు
6. భారతీయనాగరకత
7. నిర్మాణకార్యక్రమము
8. ప్రపంచవీరులు
9. Gandhi Muslim
10. చిలకమర్తివారి స్వీయచరిత్ర
11. History of the National Congress
12. పంజాబువధలు
13. పెషావరుఎన్క్వాయిరీరిపోర్టు

కన్యప్రదాంగ

గొప్ప అపరాధపరిశోధక నవల

గ్రంథకర్త:

పిల్లలమఱ్ఱి గోపాలకృష్ణయ్యగారు



పబ్లిషర్సు:

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో

రాజమండ్రి

[వెల 1—0—0

శ్రీ మహాభారతము: వచనము

మంత్రి లక్ష్మీనారాయణశాస్త్రి ప్రణీతము

18 పర్వములు - 16 సంపుటములు

ఆదిపర్వము		4	0	0
సభాపర్వము		1	0	0
అరణ్యపర్వము	1 వ భాగము	3	0	0
డిటో	2 వ భాగము	3	0	0
విరాటపర్వము		2	8	0
ఉద్యోగపర్వము		3	0	0
భీష్మపర్వము		2	0	0
ద్రోణపర్వము		3	0	0
కర్ణపర్వము		2	0	0
శల్యపర్వము		1	8	0
సౌప్తికపర్వము		0	12	0
స్త్రీపర్వము		0	8	0
శాంతిపర్వము		4	8	0
అనుశాసనికపర్వము*		3	0	0
అశ్వమేధపర్వము		1	8	0
ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణ పర్వములు		1	4	0

వలయువారు :—

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్సు

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో, రాజమంద్రి.